




న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 69 వెల : 4 శనివారం 22 ఫిబ్రవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


## ఎవరి పాలన ఏందో
# తేలుద్దాం

- కెసిఆర్, మోడీ, నా పాలనపై చర్చచేద్దాం
- కెసిఆర్, కిషన్ రెడ్డిలకు సిఎం రేవంత్ బహిరంగ సవాల్
- మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు ఖరారు
- నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



**నారాయణపేట,ఫిబ్రవరి21:** పదేళ్ల బీఆర్ఎస్ పాలన ..11 ఏళ్లు మోదీ పాలన.. ఏడాది కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సిఎం రేంవత్ అన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి చర్చకు రావాలని అన్నారు.చర్చలో తాను ఓడితే ముక్కు నేలకు రాస్తానని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలకు ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.ప్రజాపాలన బాగలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యగాలు ఇచ్చాం. .21 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశామని చెప్పారు. పరిశ్రమలు ,ప్రాజెక్టులు రాకుండా బీఆర్ఎస్,బీజేపీ అడ్డుకుంటుందని మండిపడ్డారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మక్తల్, నారాయణపేట్ ,కొడంగల్ ప్రాజెక్టులను మొదలు పెట్టానన్నారు. కేసీఆర్ గట్టిగా కొడతానంటున్నావ్.. గట్టిగా కొట్టడానికి అది ఫుల్లా.. ఆఫా.. కొట్టాలనుకుంటే ముందుగా మీ బిడ్డను ,కొడుకును, అల్లుడిని కొట్టు.. మమ్మల్ని కొడితే మా కార్యకర్తలు ఊరుకుంటారా? ఇచ్చిన హామీలను ఐదేళ్లలో పూర్తి చేసే బాధ్యత నాదే అని రేవంత్ అన్నారు. గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'పదేళ్ల పాటు ఏగ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే.. ఏ నాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు. గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదు.

## రైతులకు అందుబాటులో
# ఎరువులు

### యూరియా సరఫరాకు కేంద్రానికి తుమ్మల లేఖ
### అధికారులతో పరిస్థితులపై సమీక్ష



**హైదరాబాద్,ఫిబ్రవరి21:** రైతులకు ఎరువుల కొరత రాకుండా అందుబాటులో ఉంచాలని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఏయే ఎరువుల ఎంతెత అవసరమో స్టాక్ పెట్టుకోవాలన్నారు. అరాష్ట్రంలో ఎరువుల సరఫరా లభ్యతపై రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయశాఖ సంచాలకులు మాట్లాడుతు, గత 5 సంవత్సరాల్లో అత్యధికంగా 2022-23 యాసంగిలో 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వాడకం ఉన్నదని, దానిని ప్రామాణికంగా తీసుకొని, అంతకంటే ఎక్కువగా యూరియా అందుబాటులో ఉంచేటట్టు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 1 నుండి ఇప్పటిదాకా కేంద్రం నుండి 8.54 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా ప్రణాళికలు ఇవ్వగా, కేవలము 6.73 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా కాబడినదని, ఇదే విషయాన్ని సీజన్ ఆరంభములో కూడా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లగా, మన రాష్ట్ర అవసరాలను పరిగణలోకి తీసుకొని ఎప్పటికప్పుడు సరఫరా చేసే బాధ్యత తమదని కేంద్రం నుండి భరోసా వచ్చినప్పటికి కేవలం ఫిబ్రవరి మాసములోనే 45 వేల మెట్రిక్ టన్నుల యూరియా తక్కువగా రావడం జరిగిందని తెలిపారు.

## ఇప్పటికే వాటాకు మించి నీటిని వినియోగించిన ఎపి

- ఇకముందు వాడకుండా నిలువరించండి
- కృష్ణా బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం లేఖ




**హైదరాబాద్,ఫిబ్రవరి21:**ఇప్పటికే వాటాకు మించి నీటిని ఉపయోగించుకున్న ఆంధ్రప్రదేశ్.. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయం నుంచి నీరు తీసుకోకుండా నిలువరించాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డును తెలంగాణ ప్రభుత్వం మరోమారు కోరింది. శుక్రవారం తలపెట్టిన బోర్డు ప్రత్యేక సమావేశం వాయిదా పడిన తరుణంలో తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, నాగార్జున సాగర్ చీఫ్ ఇంజినీర్ అజయ్ కుమార్.. జలసౌధలో కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్‌ను కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రాహుల్ బొజ్జా.. బోర్డుకు లిఖితపూర్వకంగా లేఖ అందించారు. ఏపీ ఇప్పటికే వాటాకు మించి నీటిని వాడుకొందన్న తెలంగాణ అధికారులు.. ఇక నుంచి ఉమ్మడి జలాశయాల నుంచి ఏపీ నీటిని తీసుకోరాదని తెలిపారు.

## రుణమాఫీపై అందమైన
# కట్టుకథలు

- ఆరు గ్యారెంటీలపై ఇంకా నిలదీస్తారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,ఫిబ్రవరి21:** అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు నిలదీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇప్పటికీ చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయని హరీశ్ రావు తెలిపారు. గాంధీ భవన్ వద్ద ధర్నాకు దిగిన రైతు విషయంలో హరీశ్‌రావు స్పందించారు. అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మిమ్మల్ని నిలదీసేందుకు తుంగతుర్తి నుంచి గాంధీ భవన్ దాకా వచ్చిన రైతు తోట యాదగిరి గారికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు.

మీరిచ్చిన ఆరు గ్యారెం టీలు ఎన్నికల గారడీనేనని, 420 హామీల అమలు వట్టి బూటకమేనని తెలంగాణ ప్రజలు తక్కువ సమయంలోనే తెలుసుకున్నరు.

మిమ్మల్ని నిలదీసేందుకు ఒక్కొక్కరిగా గాంధీ భవన్‌కు చేరకముందే పాపపరిహారం చేసుకోండి. రైతులు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, ఉద్యోగులకు.. అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోండి అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సూచించారు.

## మహిళలను కోటీశ్వరులను
# చేయడమే లక్ష్యం

### నియోజకవర్గానికో పెట్రోల్ బంక్ కేటాయిస్తా
### ఏటా రెండు చీరలు పంపిణీ చేస్తాం
### నారాయణపేట జిల్లా పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**నారాయణపేట,ఫిబ్రవరి21:** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ఆలోచనగా చెప్పారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. నారాయణపేటలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలోని పెట్రోల్ బంక్‌ను రేవంత్ ప్రారంభించారు. మహిళలో ముఖాముఖీ మాట్లాడిన రేవంత్.. కోటి మంది మహిళలను మహిళా సంఘాల్లో చేర్చుతామని చెప్పారు. ఇందిరా మహిళా శక్తిలో 67 లక్షల మంది ఉన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం. 1000 మెగా వాట్ల సోలార్ పవర్ ను మహిళా సంఘాలకు అప్పగించాం. మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం. శిల్పారామం పక్కనే పెద్ద వ్యాపార కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత ఎదగాలి. గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోలె. 1000 కోట్లతో మహిళా సమాఖ్య సభ్యులకు చీరలు ఇస్తాం. మహిళలు ఆత్మ గౌరవంతో బతకాలనే ఏడాదిలో రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. గత ప్రభుత్వం మామూలు చీరలు ఇచ్చేది..మేం నాణ్యమైన చీరలు ఇస్తాం అని రేవంత్ అన్నారు. రాష్ట్ర,కేంద్రం ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉండాలి. ఎన్నికలప్పుడే రాజకీయాలు..మిగతా టైంలో అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలన్నారు. నియోజకవర్గానికి ఒక్కమహిళా సమాఖ్యకు పెట్రోల్ బంక్ ఇస్తాం అన్నారు. కోటి మంది మహిళలతో ఓఆర్ఆర్ దగ్గర భారీ ప్రదర్శన చేద్దాం రండి అని రేవంత్ పిలుపునిచ్చారు. మహిళా సమాఖ్య సభ్యులకు ఏడాదికి రెండు చీరలు అందజేస్తామని ప్రకటించారు. నారాయణపేట జిల్లా పర్యటనలో భాగంగా అప్పక్‌పల్లెలో మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌ను సీఎం ప్రారంభించారు.

## భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను
# కొట్టివేయాలి

### హైకోర్టును ఆశ్రయించిన కేసీఆర్, హరీశ్‌రావు



**హైదరాబాద్,ఫిబ్రవరి21:** మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో భారాస అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. రాజలింగ మూర్తి ఫిర్యాదు మేరకు భూపాలపల్లి కోర్టు విచారణకు స్వీకరించి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయించారు.

## నీళ్లదోపిడీపై కేంద్రాన్ని, చంద్రబాబును
# నిలదీయండి

### కృష్ణాజలాల వివాదంపై బిఆర్ఎస్ నేతల విమర్శలు

**హైదరాబాద్,ఫిబ్రవరి 21:** నీటి దోపిడీ బీఆర్ఎస్ నేతలపై విమర్శలు చేయడం మానేసి కేంద్రం, చంద్రబాబును ప్రశ్నించాలని కాంగ్రెస్‌పై బిఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పించారు. తెలంగాణకు ఏమైనా ద్రోహం జరిగిందంటే దానికి కాంగ్రెస్ పార్టీ, బీజేపీ,చంద్రబాబు నాయుడు, ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డి బాధ్యులని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అవినీతి గురించి ప్రజలే మాట్లాడుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ దాచిపెట్టుకున్న కృష్ణా నీళ్లను ఏపీ ఎత్తుకెళ్తున్నా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. ఏపీ నీటి దోపిడీతో తెలంగాణలో సాగు, తాగు నీళ్లకు కటకట ఏర్పడే పరిస్థితి ఉందని చెప్పారు. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. నీళ్లలో నిప్పులు పుట్టించి ఉద్యమం నడిపిన పార్టీ తమదన్నారు. తెలంగాణపై అన్ని విషయాల్లో పరిశోధించిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. నీటి వాటాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస సోయి లేదని విమర్శించారు. తెలంగాణ భవన్ లో మాజీ ఎమ్మెల్యేలు గ్యాదరి కిశోర్, బొల్ల మల్లయ్య యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కృష్ణా నీళ్ల దోపిడీ జరుగుతున్నదని, అడ్డుకోవాలని హరీశ్ రావు సలహా ఇచ్చారన్నారు. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల్లో వాటాకు మించి ఏపీ నీళ్లు తీసుకెళ్తున్నదని చెప్పారు. సాగర్ ఎడమ కాలువ కింద సాగు, తాగు నీటికి ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మన హక్కుగా ఉన్న 123 టీఎంసీల గురించి మాట్లాడాలన్నారు.

## ఆ రెండు కేసులూ
# కొట్టేయండి

- హైకోర్టులో కెటిఆర్ రెండు వేర్వేరు పిటిషన్లు



**హైదరాబాద్,ఫిబ్రవరి21:** భారాస కార్యని ర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖ లు చేశారు. బంజా రాహిల్స్, ముషీరాబాద్ పీఎ స్‌లలో నమో దైన కేసులు కొట్టేయాలని కోరారు. సీఎం రేవంత్‌ను అవమానించారం టూ కాంగ్రెస్ కార్యకర్త ఫిర్యాదుతో బంజా రాహిల్స్ లో కేసు నమోదైంది. బిల్డర్లు, కాంట్రాక్టర్ల వద్ద సీఎం రూ.2500 కోట్లు తీసుకున్నట్లు కేటీఆర్ ఆరోపణలు చేశారంటూ కాంగ్రెస్ కార్యకర్త బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచా రంలో బాణసంచా కాల్చినందుకు ముషీ రాబాద్ పీఎస్‌లో కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌పై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు.

## కృష్ణా యాజమాన్య బోర్డు
# భేటీ వాయిదా

### ఎపి హాజరకాక పోవడంతో నిర్ణయం



**హైదరాబాద్,ఫిబ్రవరి 21:** కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం వాయిదా పడింది. సమావేశానికి తాము హాజరు కాలేమని, వాయిదా వేయాలని ఏపీ అధికారులు కోరారు. దీంతో సమావేశాన్ని సోమవారానికి బోర్డు వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సమాచారం అందించామని అధికారులు వెల్లడించారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలిస్తున్నదని, వెంటనే అడ్డుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు.

## మరాఠీ సాహిత్య
# సమ్మేళనంలో ఆసక్తికర ఘటన

### పవార్‌కు చేయి అందించి..మంచినీళ్లు ఇచ్చిన మోడీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి21:** దేశ రాజధాని దిల్లీలో జరుగుతున్న 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన జరిగింది. విజ్ఞాన్ భవన్ వేదికగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ నడుమ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. శరద్ పవార్ కుర్చీలో కూర్చోవడానికి మోదీ సాయం చేయడంతో పాటు, తన చేతితో స్వయంగా గ్లాసులో నీళ్లు నింపి పవార్‌కు అందించారు. దీంతో అక్కడున్న వారంతా చప్పట్లతో హర్షం వ్యక్తంచేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కార్పొరేట్ స్కూళ్ల వీడ్కోలు పార్టీ పేర్లతో
# వెయ్యి నుండి 1500 వరకు దోపిడి



**21ఫిబ్రవరి న్యూస్ 9 పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రైవేట్ పాఠశాలలు వీడ్కోలు పార్టీ పేరుతో విద్యార్థుల వద్ద నుండి 1000 నుండి 1500 రూపాయల చొప్పున వసూలు చేయడం జరుగుతా ఉంది. ఇదేంటీ అని విద్యార్థుల తలిదండ్రులు యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు. ఈ పాఠశాల లో ఫీజులు లేకాదు. వీడుకోలు పార్టీ మరియు టూరిజం పేరుతొ ఫీజు కూడా అదే రేంజిలో వసూలు చేయడం విడ్డూరంగా ఉంది. అసలు ఇక్కడ విద్యార్థి సంఘాలు ఉన్నాయా?లేవా? మరి విద్యాశాఖ అధికారులకు తెలిసే ఇదంతా జరుగుతుందా అని వాపోతున్నారు. ఏది ఏమైనా ఈ నెల మాత్రం వీడ్కోలు దోపిడీతో మరియు టూరిజం పేర్లతో ముగియనుందా? అని తలలు పట్టుకుంటున్నారు. అసలు జీవో నెంబర్ ప్రకారము ఏ పాఠశాలలు నడుస్తున్నాయి. అర్థం కాని పరిస్థితిలో ఉంది ఇక్కడి వ్యవస్థల తీరు. అర్హత లేని వారి తోటి విద్య బోధనలు నిర్వహించడం జరుగుతోంది. విద్యాశాఖ అధికారులు విద్యా సంవత్సరం ముగింపు కావస్తున్నా గాని ఇంతవరకు కూడా ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేయలేదంటే ఇక్కడ పరిస్థితి ఎలా ఉందో మీరే అర్థం చేసుకోగలరు. విద్యార్థిని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు ఇలా టూరిజం పేరుమీద ఇలా వీడ్కోల పార్టీల పేరుతొ డబ్బులు కట్టలేక తల్లిదండ్రులు ఇబ్బందులకు గురవుతున్నారు

### అపార్ట్మెంట్ లిఫ్టులో ఇరుక్కున్న ఆరేళ్ల బాలుడు



**మాసబ్ ట్యాంక్,** శాంతినగర్ లోని అపార్ట్మెంట్లో ఘటన అగ్నిమాపక సిబ్బంది సమాచారం ఇచ్చిన అపార్ట్మెంట్ వాసులు బాలుడిని కాపాడిన అగిమాపక సిబ్బంది ప్రాథమిక చికిత్స కోసం బాలుడినినీలోఫర్ఆసుపత్రికితరలించిన పోలీసులు

# తిరుపతి విమానాశ్రయంలో అతిపెద్ద రన్వే



**తిరుపతి**
ఏపీలో తిరుపతి విమానాశ్రయంలో అంతర్జాతీయ విమానాలు ల్యాండ్ అయ్యేందుకు వీలుగా రాష్ట్రంలోనే అతిపెద్ద రన్వే అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం ఈ విమానాశ్రయం లో అందుబాటులో ఉన్న 2,285 మీటర్ల రన్వేను రూ. 156.16 కోట్లు వెచ్చించి 3,810 మీటర్లకు విస్తరించారు. ఎయిర్పోర్టు డైరెక్టర్ మానే శ్రీనివాస్ మాట్లాడుతూ.. తిరుపతి విమానాశ్రయంలో రన్ వేను విస్తరించడంతో విశాఖపట్నం, విజయవాడ విమానాశ్రయాల కన్నా పెద్ద రన్వే ఏర్పడిందన్నారు

## సి ఐ డి కి నరసరావుపేట సాయి సాధన చిట్స్ మోసం కేసు
### కేసుని సీఐడీకి అప్పగిస్తునట్లు తెలిపిన జిల్లా ఎస్పి శ్రీనివాసరావు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:** సిఐడి బృంద సభ్యులుగా బాపట్ల ఎస్పి తుషార్ దూడి,రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు, మాచర్ల రూరల్ సిఐ హఫీజ్ బాషాలు,సుమారు 500 మంది ఖాతాదారులను మోసం చేసి గుంటూరు కోర్టులో లొంగిపోయిన సాయి సాధన యజమాని పాలడుగు పుల్లారావు.ప్రస్తుతం గుంటూరు జైలులో ఉన్న పాలడుగు పుల్లారావు న్యాయం చేయాలని నేడు విజయవాడలో హోంమంత్రి అనితని కలవనున్న బాధితులు.

# పట్టభద్రులారా ఆలోచించి
# ఓటు వేయండి : చప్పిడి రాము



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
కృష్ణ- గుంటూరు పట్టభద్రులారా ఆలోచించి ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలో కూటమి అభ్యర్థి మాజీ మంత్రి, ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని చప్పిడి రాము అన్నారు. కారంపూడి మండలం లోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల మాజీ అధ్యక్షులు చప్పిడి రాము మీడియాతో మాట్లాడుతూ ఆలోచించి తమ అమూల్యమైన ఓటును వేసి.. రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని అయన అన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతు తెలిపి.. అత్యధిక మెజార్టీతో గెలిపించి చట్టసభల్లోకి పంపిస్తే... రాష్ట్ర సమస్యలు పరిష్కారం కై తమ గొంతు వినిపిస్తారని తెలిపారు. చదువుకున్న విద్యార్థుల కోసం.. అనేక కంపెనీలు తీసుకొచ్చేందుకు ఇప్పటికే సలహాలు చేస్తున్నారు. కాబట్టి చదువుకున్న వారి భవిష్యత్తు మారాలంటే.. అలపాటి రాజేంద్రప్రసాద్ రావాలని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ఆలోచించి తమ అమూల్యమైన ఓటును కూటమి అభ్యర్థి ఆయన ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని చప్పిడి రాము పిలుపునిచ్చారు.ఇప్పటికే ఉద్యోగులందరికీ.. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఎన్నడు లేని విధంగా ఒకటో తారీఖున జీతాలు వేయడం .. ఎంతో చెప్పుకోదగ్గ విషయం అన్నారు. గత వైసిపి హయాంలో ఉద్యోగులందరికీ నెలలో 10వ తారీకు నుండి 15 తారీకు లోపు జీతాలు పడ్డ రోజులు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు.

# ముస్లిం భాషలో ముఫ్ త్తి కోర్సులను పూర్తిచేసిన
# షేక్ మొహమ్మద్ యాసీన్, షేక్ అబ్దుల్ రషీద్



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
కారంపూడి గ్రామానికి చెందిన షేక్ మొహమ్మద్ యాసిన్, పెద్ద కొదమ గుండ్ల గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ రషీద్ అను యువకులు ముఫ్ త్తి , కోర్సులను పూర్తిచేసిన సందర్భముగా వారికి మర్కస్ మసీదు నందు అంజుమాన్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానము చేయటము జరిగినది. ఈ సందర్భంగా అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్. బుడేసా మాట్లాడుతూ అతి చిన్న వయసులో చాలా పెద్ద కోర్సును పూర్తిచేసి యువతకు ఆదర్శంగా నిలిచినందుకు శుభాకాంక్షలు తెలిపారు. అంజుమాన్ కమిటీ ఉపాధ్యక్షులు షేక్. మోదిన్ సా మాట్లాడుతూ మండలంలోని యువకులు వీరిని ఆదర్శంగా తీసుకొని దైవ మార్గంలో నడవాలని కోరారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా తల్లిదండ్రులు దైవమార్గములో వెళ్లే విధముగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీకు సంబంధించిన షేక్ నూరు, తండా జాని భాష, సయ్యద్ సుభాని, షేక్ యాసిన్, షేక్ బాషు, షేక్ సాదిక్, ఎంపీ లాలు, షావుకారి జానీ, బీరువాల జానీ, ఆటో జానీ, మోటర్ మెకానిక్ జానీ, ఆర్టిఏ జానీ, షేక్ అహ్మద్, షేక్ మోదిన, షేక్ అల్లా నబి, సయ్యద్ వలి , తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**క్లబ్ సభ్యులకు 5లక్షల ప్రమాద భీమ కల్పిస్తాం: పటేల్ నరసింహ, కిరణ్ కుమార్**



**కాప్రా, ఫిబ్రవరి 21(న్యూస్ 9):**జర్నలిస్టుల సంక్షేమం కోసం కాప్రా ప్రెస్ క్లబ్ (489/2020) కృషి చేస్తుందని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ, కిరణ్ కుమార్ లు అన్నారు. సీనియర్ జర్నలిస్టులు బెలిదే అశోక్,గుమ్మడి హరిప్రసాద్ ల అధ్యక్షతన శుక్రవారం కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన కమిటీని ఎన్నుకొని సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పడిన కాప్రా ప్రెస్ క్లబ్ ను కొందరు తమ వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాలకి వినియోగించుకుంటున్నారని పలువురు జర్నలిస్టులు విమర్శించారు. ఈ సమావేశంలో కాప్రా ప్రెస్ సభ్యులై ఉండి పనిచేస్తున్న జర్నలిస్టులకు ఐదు లక్షల రూపాయలు వ్యక్తిగత భీమా తీసుకురావాలని నిర్ణయించారు. అదే విధంగా కాప్రా ప్రెస్ క్లబ్ కు 5 లక్షల రూపాయల వరకు కార్పస్ ఫండ్ ను ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించారు. కాప్రా ప్రెస్ క్లబ్ పరిధిలోని జర్నలిస్టుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకొని సాధక బాధకాల పై చర్చించుకోవాలని పలువురు జర్నలిస్టులు నూతన కమిటీకి సూచించారు. కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షులు గా పటేల్ నరసింహ యాదవ్, ఉపాధ్యక్షులు గా జి.రోజారాణి, వెంకటాపురం రవి, దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి గా దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, సహాయ కార్యదర్శులు గా డి.శ్రీనివాసరావు, జి.కె.ఆంజనేయులు, కోశాధికారిగా యాటరాజు, కార్యవర్గ సభ్యులుగా గంగికృష్ణ, వి.రామచంద్ర మూర్తి, ఎన్.నరేష్ నాయి, సలహాదారులుగా బెలీదే అశోక్, ఎంపల్లి పద్మారెడ్డి,గుమ్మడి హరిప్రసాద్,ముత్యం ముఖేష్ గౌడ్, జి.శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా సర్వసభ్య సమావేశం ఎన్నుకున్నారు. త్వరలోనే కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన కమిటీని ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం చేపట్టాలని అందుకు అతిధులుగా ఎంపీ, ఎమ్మెల్యే, పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాప్రా సర్కిల్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులను ఆహ్వానించాలని నిర్ణయించారు.

# ఏపీలో మిర్చి రైతులకు ఊరట..సీఎం
# చంద్రబాబు రిక్వెస్ట్‌తో కేంద్రం కీలక నిర్ణయం



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఏపీ నుంచి దేశంలో మిర్చి ఉత్పత్తిలో సగం వస్తుంది. ఈ ఏడాది రైతులు 5 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. 12 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాల్సి ఉంటే.. ఇప్పటికే 4 లక్షల టన్నులు మార్కెట్‌కి వచ్చింది. అందుకే రేట్లు దారుణంగా పడిపోతున్నాయి. దీనికి తోడు ఇతర దేశాల్లో డిమాండ్ తగ్గడంతో మన రైతులు నష్టపోయే పరిస్థితి వచ్చింది. రైతును అన్ని విధాలా ఆదుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. శనివారం వ్యాపారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులతో మాట్లాడి ధరల పతనానికి కారణాలు తెలుసుకుంటాను' అని చంద్రబాబు తెలిపారు. మొత్తానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మిర్చి రైతుల అంశంపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్‌ను కలిసి వివరించడంతో ఇవాళ సమావేశం ఏర్పాటు చేశారు. మరి కేంద్రం ఎల్లాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## వాట్సాప్ లో ఇంటర్ పరీక్షల హాల్ టికెట్లు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఏపీలో వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ప్రారంభం ఇంటర్ పరీక్షల హాల్ టికెట్లు వాట్సాప్ లో కూడా పొందవచ్చని ఇంటర్ బోర్డు కార్యదర్శి వెల్లడించారు.95523 00009 నంబర్ ద్వారా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. గతంలో ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షల హాల్ టికెట్లను కూడా ఇదే విధానంలో అందజేశారు. ఏపీలో ఇంటర్ మొదటి రెండు సంవత్సరాలు దాదాపు పది లక్షల మంది చదువుతున్నారు. మీరు ఇప్పుడు ఇంటర్ హాల్ టికెట్లను వాట్సాప్ లో డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఫోన్లో మన మిత్ర ద్వారా సేవలను ఎంచుకొని ఆధార్ నెంబర్ పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేసి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు.

## శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్.



**పటాన్‌చెరు**
పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా నిర్వహించబడింది. ఈ మహోత్సవంలో బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్ గారు హాజరై అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో ఆలయాలు కీలక పాత్ర పోషిస్తాయని, పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పృథ్వీరాజ్ గారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొందుర్గు మండలంలో ముగిసిన
# రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్

**ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి గెలిచిన జెట్లకు బహుమతుల అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు కొందుర్గుమండల నాయకులు**
**విన్నర్ టీం: పండుగ సాయన్న టీమ్**
**రన్నర్ టీం: జ్యోతి క్లబ్ టీమ్**



**(షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 21**
హైందవ ధర్మ పరి రక్షణ కోసం ఎన్నో యుద్ధాలు చేసిన మహా వీరుడు శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలకేంద్రంలో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో 11వ రాష్ట్ర స్థాయి ఓపెన్ మరియు రూరల్ కబడ్డీ టోర్నమెంట్ లో ఓపెన్ విభాగంలో 30 టీంలు పాల్గొన్నాయి. విన్నర్ టీం గా పండుగ సాయన్న టీమ్, రన్నర్ గా జ్యోతి క్లబ్ టీం లు నిలిచాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరై గెలుపొందిన జట్లకు స్థానిక మండల నాయకులతో కలిసి బహుమతులు అందజేశారు. హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించిన మరాఠా యోధుడు శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి ఉత్సవాలను పుంస్కరించుకుని ఆ మహానియున్ని స్మరి ంచు కుంటు కొందుర్గు మండలకేంద్రంలో పెద్ద ఎత్తున కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించిన ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులను మరియు స్థానిక మండల నాయకులను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సాహం అందించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులకు సూచించారు. గెలిచిన ఓడిన క్రీడల పట్ల నిరుత్సాహపడవద్దని అన్నారు. రూరల్ విభాగంలో మొత్తం 30 జట్లు పాల్గొనగా, విన్నర్ గా మరికల్. రన్నర్ గా బాటసింగారం, మూడవ బహుమతి ఆగిర్యాల, నాల్గవ బహుమతి ఉడిత్యాల టీమ్ లు నిలిచాయి. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎం,పి,పి రాజేష్ పటేల్, జడ్పిటిసి తనయుడు ఎదిరా రామకృష్ణ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు ఉమ్మెంత్యాల నర్సిములు, మాదేవ్ పూర్ రాజా రమేశ్వర్ రెడ్డి, రాంచంద్రయ్య, గంగన్నగూడ శేఖర్, తంగలపల్లి బాల్ రాజు, ఆగిరాల భీమయ్య, ఎంపిటిసి గోపాల్, ఉపసర్పంచ్ యాదయ్య గౌడ్, శివాజీ యూత్ అధ్యక్షులు , మొద్దు యాదగిరి, బోయ శంకర్, ఈసారి సత్యం, చోడపురం శ్రీనివాస్, గండేటి విజయ్, బి ప్రవీణ్, అన్నారం రవిందర్ గౌడ్, కొణింటి సందీప్, ప్రశాంత్, చందు, ముట్ పూర్ వేణు, ఉమెంతలా క్రిష్ణ, శివా, శ్రీరం గాపూర్, రాజు, శేఖర్, నగేష్, యాదయ్య, దయ్యాల శేఖర్, తేజ, క్రీడాకారులు, శివాజీ యూత్ సభ్యులు. గ్రామస్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు మెరుగైన పంట దిగుబడి సాధించాలంటే

**వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలను పాటించాలి-**
**నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**త్రిపురారం 21 ఫిబ్రవరి, ( న్యూస్ 9)**
నల్లగొండ జిల్లా త్రిపురారం మండలంలోని కంపాసాగర్ కేంద్ర కృషి విజ్ఞాన వ్యవసాయ పరిశోధన కేంద్రంలో శుక్రవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు మెరుగైన పంట దిగుబడి సాధించేందుకు శాస్త్రవేత్తల సూచనలను తప్పనిసరిగా క్రమం తప్పకుండా పాటించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా రైతులకు పలు అంశాలను సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలు,మండల వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులతో పాటుగా తదితరుల శిక్షణా సమావేశంలో పాల్గొన్నారు.

## సస్పెన్షన్‌లో ఉన్న సీఐ బత్తుల శ్రీనివాసరావును విధుల్లోంచి పూర్తిగా తొలగిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
రొంపిచర్ల మండలం సంతగుడిపాడులో రామారావు అనే వ్యక్తి చేసిన ఫిర్యాదులో నిజాలు నిర్ధారణ కావడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఆర్థిక లావాదేవీల విషయంలో రూ. 35 లక్షలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకుండా మోసం చేశారని రామారావు ఫిర్యాదుతో 2021లో గుంటూరు నగరంపాలెం ఠాణాలో శ్రీనివాసరావుపై జీరో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇదే కేసులో ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నారు. ఇతనిపై నగరంపాలెంలో మూడు, అరండల్‌పేట్‌లో ఒకటి, విశాఖపట్నం, తెనాలిలో పలు చీటింగ్ కేసులున్నాయి. గురజాల మాజీ ఎమ్మెల్యే మల్లికార్జునరావు కోడలు బస్సులో వెళ్తుండగా ఆమె బంగారం చోరీ అయింది. ఆ కేసు దర్యాప్తులో కూడా చేతివాటం చూపినట్లు అప్పట్లో వార్తలొచ్చాయి. కొన్నాళ్లు రాజుపాలెంలో ఐస్‌క్రీం వ్యాపారం చేసి ఒకరిని మోసగించారు.విశాఖపట్నంలో విశ్రాంత ఆర్మీ అధికారికి రూ. 35 లక్షలు మేర మోసం చేశారు. ఈయన స్వస్థలం ప్రకాశం జిల్లా పోతవరం గ్రామం. గుంటూరు విద్యానగర్‌లో స్థిరపడ్డారు. తొలుత నకరికల్లు, పెదకూరపాడు, ఈపూరు, పిడుగురాళ్ల, నరసరావుపేటలో ఎస్సైగా విధులు నిర్వర్తించారు. తర్వాత పదోన్నతిపై నరసరావుపేట, గుంటూరులో సీఐగా చేశారు.

# కోర్టు విధులు బహిష్కరించిన బార్ అసోసియేషన్ సభ్యులు



**విస్సన్నపేట:న్యూస్,-9(ప్రతినిధి కమలాకర్)**
ఎన్.టి.ఆర్ జిల్లా 21-02-2025 వ తేదీన తిరువూరు నియోజక వర్గ బార్ అసోసియేషన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి అయిన వాకధాని.లక్ష్మీనారాయణ,షేక్. గౌసుద్దీన్ అధ్యక్షతన కోర్టు విధులు బహిష్కరించడం అయినది.ఈకార్యక్రమంలో మున గాల.అప్పారావు,బిఎల్ గణేష్ సింగ్,ఎం రామ్మోహనరాజు, చింతల.వెంకటరెడ్డి,అత్తులూరి. శ్రీనివా సరావు,రాజవరపు. శ్రీనివాసరావు, రెడ్డి, గోగినేని.కృష్ణారెడ్డి.సిహెచ్.రాజేంద్ర బాబు, మేకల.రవి కనపర్తి.రాంబాబు, భూక్యా .రామారావు,కారుమంచి. సునీల్, బి.అవినాష్,ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు పాల్గొని అడ్వకేట్స్ సవరణ బిల్లు-2025 న్యాయవాద వృత్తి యొక్క స్వీయ నియంత్రణకు అవసరమైన దాని స్వయం ప్రతిపత్తి మరియు స్వాతంత్ర భావనని కూల్చి వేయుటకు ప్రయత్నిస్తున్నందున న్యాయవాదులందరూ నిరసన తెలియ జేయటం జరిగిందని బార్ అసోసియేషన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి అయిన వాక ధాని.లక్ష్మీనారా యణ,షేక్. గౌసుద్దీన్ తెలిపారు.

# చిన్నారిని ఆశీర్వదించిన
# వల్లభనేని గిరిబాబు(ఎన్నారై)

**మర్రిబోయిన చిన్నోడు యొక్క కూతురి కూతురు మొదటి పుట్టిన రోజు వేడుకలను హాజరై ఆశీర్వదించిన వల్లభనేని గిరిబాబు(ఎన్నారై)**



**విస్సన్నపేట:న్యూస్-9 (ప్రతినిధి కమలాకర్)**
ఈ విసన్నపేట పట్టణములో టిడిపి అధ్యక్షుడు మర్రిబోయిన చిన్నోడు మనవరాలి పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని ఆ చిన్నారికి దీవెను అందించిన ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లభనేని గిరిబాబు(ఎన్నారై) వారితో పాటుటిడిపి నాయకులు రాయల సుబ్బారావు,గోపి మ్యాంగోస్ అధినేత తదితరులు పాల్గొని చిన్నారికి నిండు మనసుతో ఆశ్చర్య వచనాలు ఇవ్వడం జరిగింది.

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily
న్యూస్-9
తెలుగు దినపత్రిక
శనివారం 22 ఫిబ్రవరి 2025


## ఎన్నికలకు ముందు ఫ్రీ గా ఎల్ఆర్ఎస్ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ మాట తప్పింది, ప్రజలను మోసం చేసింది

### పినపాక ప్రభాకర్, రాష్ట్ర కన్వీనర్, కార్మిక సంక్షేమ సంఘం

(షాద్ నగర్ న్యూస్ 9)ఫిబ్రవరి 21
ఎన్నికలకు ముందు ఫ్రీ గా ఎల్ఆర్ఎస్ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే మాటతప్పి, తెలంగాణ ప్రజలను మోసం చేశారని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్ పై రేవంత్ రెడ్డి అప్పుడో మాట ఇప్పుడో మాట మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వస్తే ఉచితంగా ఎల్ ఆర్ఎస్ చేస్తామని ప్రకటించి, ఇప్పుడు ప్రజ లను మోసం చేసి మార్చి 31వ తేదీలోపు కడితే 25 శాతం రాయి తీ ఇస్తాననడం మాట తప్పటమే అన్నారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఆనాటి ప్రభుత్వాన్ని ఎల్ ఆర్ఎస్ అనేక రకాలుగా విమర్శించిన నేటి మంత్రులు కేసులుకోడా వేశారని,మరి నేడు ఇచ్చిన మాట తప్పి అధికారంలోకి రాగానే ఒక మాట మాట్లా డుతున్నారని విమర్శించారు. రోజు కూలీ చేసే ప్రజలు, మధ్యతరగతి వాళ్ళు రూపాయి రూపా యి కూడబెట్టి కొన్న స్థలాలపై ప్రభు త్వాలు ఆదాయాలు సమకూర్చుకోవడం సిగ్గు చేటు అని, ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాల వలన సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురి రేక విధానాలు మానుకోవాలని, లేని పక్షంలో ప్రజల చేతి లో తగిన గుణపాఠం తప్ప దని అన్నారు. కనుకవెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చినహామీ మేరకు ఉచి తంగా ఎల్ఆర్ఎస్ చేయాలని డిమాండ్ చేశారు.

## మిర్చి రైతులకు ఎన్డీఏ ప్రభుత్వం భరోసా... బిజెపి
## పలనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్



న్యూస్ 9పల్నాడు జిల్లా ప్రతినిధి:-
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మిర్చి రైతుల సమస్యను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లగా మిర్చి రైతులకు అండగా నిలబడేందుకు కేంద్రం హామీ ఇవ్వడం జరిగినది అని బిజెపి పలనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్ తెలిపారు.మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులు పండించిన పంటలో 75% కొనుగోలుకు కేంద్రం అంగీకారం తెలిపినది.క్రితంలో ఇది 25% మాత్రమే ఉండేది.ఉత్పత్తి వ్యయానికి మార్కెట్ ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని భరించేందుకు కేంద్రం అంగీకరించినది.మిర్చి వ్యాపారులు,రైతులుతో తరచూ సమావేశాలు నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తెలపటం జరిగినది.మిర్చి క్వింటా ఉత్పత్తి వ్యయంగా సుమారుగా ?11600 రూపాయలగా నిర్ధారించటం జరిగినది.క్వింటాకు అంతకుమించిన రేటు రైతులకు ఇవ్వాలని కేంద్రానికి సూచించటం జరిగినది. మిర్చికి సరళీకృత అంతర్జాతీయ మార్కెట్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి సూచించడం జరిగినది.

## మిర్యాలగూడలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిలను నిర్మించేదేప్పుడు. ప్రమాదాలను అరికట్టే దేప్పుడు

### గతంలో భూమి పూజ చేసి నిలిచిపోయిన పనులు.... శంకుస్థాపనలకే పరిమితమైన అభివృద్ధి పనులు,స్థానికుల నుండి తీవ్రమైన పలు విమర్శలు ..



మిర్యాలగూడ 21 ఫిబ్రవరి,( న్యూస్ 9 )
నల్లగొండ జిల్లా మిర్యాలగూడ లోని శరణ్య గ్రీన్ హోమ్ కి చెందిన పెట్నకోటి అలియాస్ భారతయ్య 83 సంవత్సరాల గల వృద్ధుడు తన వ్యక్తిగత పని నిమిత్తం మిర్యాలగూడ పట్టణానికి వెళ్లే క్రమంలో అద్దంకి - నార్కట్ పల్లి జాతీయ రహదారి పై నందిపహాడ్ బైపాస్ జంక్షన్ వద్ద రహదారిని దాటుతుండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు వైపు నుండి హైదరాబాద్ వైపుకు వెళ్లుచతున్న మహారాష్ట్రానికి చెందిన ఎం.హెచ్ 04 కె ఎఫ్ 8358 నెంబర్ కి సంబంధించిన డీసీఎం లారి డ్రైవర్ తన వాహనాన్ని అతి వేగంగా మరియు అజాగ్రత్తగా నడిపి స్కూటి నీ టక్కర్ ఇవ్వగా...బరతయ్య అనే వృద్ధుడు అక్కడే రోడ్డు పై పడి తలకు తీవ్ర రక్త గాయాలు కావడంతో అక్కడికక్కడే చనిపోయాడని ఒకానొక సందర్భంలో పత్రికా ప్రతినిధులకు మిర్యాలగూడ పట్టణ రెండో పోలీస్ స్టేషన్ సిబ్బంది తెలియజేయడం జరిగింది.అదే సమయంలో అట్టి కంటైనర్ డ్రైవర్ అదే స్పీడ్ లో అక్కడే ఉన్న ఒక ఆటోతో పాటుగా టీ స్టాల్ పక్కనే ఆగి ఉన్న మరో డీసీఎం లారీని గుద్దడంతో....అట్టి ఆటోలో ఉన్న డ్రైవర్ ధనుంజయకు స్వల్ప గాయాలైనవని అలాగే ప్రమాదానికి గురైన రెండు డీసీఎం వాహనాలు ధ్వంసమైనాయని తెలియజేయడం జరిగింది మృతుడి య్నొక్క కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కంటైనర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ పట్టణ రెండవ పోలీస్ స్టేషన్ యొక్క ఎస్.ఐ రాంబాబు వివరాలను తెలియజేయడం జరిగింది.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఖాయం

### నాగమల్లేశ్వరరావు (సోనీనెట్ సెంటర్)



విస్సన్నపేట: న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)
విస్సన్నపేట మండలంలోని సోనీ ఇంటర్నెట్ అధినేత నాగమల్లేశ్వరరావు ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తూ వివిధ మాధ్యమాల ద్వారాను ప్రత్యక్షంగాను ఓటర్లను కలిసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించడానికి గల ఆవశ్యకత వివరిస్తూ ప్రతినిత్యం ఒక నిమిషాన్ని కూడా వృధ చేయకుండా అనునిత్యం మండలంలోని పట్టభద్రుల యొక్క వివరాలు తెలుసుకొని ప్రత్యక్షంగా కలిసి వారితో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి బలపరిచిన ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా అనుభవగ్నుడైన ఆలపాటి ను గెలిపించుకోవడం వలన సుధీర్ఘ అనుభవం వలన పట్టభద్రులైన నిరుద్యోగుల సమస్యలను తీర్చడములో పురోగతి ఉంటుందని,గతంలో ఎమ్మెల్యే గాను మంత్రిగాను పనిచేసిన అనుభవం వలన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు సానుకూలంగా పనిచేస్తాంని,శాసన మండలిలో సభ్యులను చేయటం ద్వారా వారికి కూటమి నాయకులతో అవినాభావ సంబంధాల వల్ల ఎమ్మెల్యేలతోనూ మంత్రులతను సన్నిహితంగా వ్యవహరించే వారి శైలి పట్టబద్ధులైన నిరుద్యోగులకు నూటికి నూరు శాతం మంచి జరిగే అవకాశం ఉంటుందని,దీనికి తోడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో చక్కని సాన్నిహిత్యం ఉండటం కూడా మేలు జరిగే అంశంగా చెప్పవచ్చునను,అందుకే ప్రథమ ప్రాధాన్యత ఓటు ఒకటో నెంబర్ పై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎన్నికల నమూనా పత్రాలను పంచుతూ ప్రతి ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి వివరించటం జరుగుతుంది.

## బైకులు, కార్లు ఉన్న వారికి బిగ్ షాక్?



20 ఏళ్లకు పైబడిన వాహనాల రిజిస్ట్రేషన్ రెన్యువల్ ఛార్జీలను భారీగా పెంచాలని కేంద్రం భావిస్తోంది. వాహన కాలుష్యం తగ్గించే చర్యల్లో భాగంగా 20 ఏళ్లు పైబడిన టూ వీలర్ కోసం ?2వేలు, త్రీ వీలర్ కోసం ?5వేలు, కార్లు ?10 వేలు, మీడియం ప్యాసింజర్/గూడ్స్ వాహనాలకు ?25వేలు, హెవీ వెహికల్స్కు ?36వేలు వసూలు చేయనుంది. అలాగే 15 ఏళ్లు పైబడిన మీడియం ప్యాసింజర్ వాహనాలకు ?12 వేలు, హెవీ వాటికి ?18,000 వసూలుకు ప్రతిపాదించింది.

# సోషలిజం వైపు ప్రపంచం చూస్తుంది

### మానవాళి విముక్తికి మార్గం సోషలిజం.



ఘట్కేసర్ 21 ఫిబ్రవరి (న్యూస్ 9) ప్రతినిధి. ఇండియా ఇరుగుపొరుగు దేశాల్లో ఎర్రజెండా అప్రతిహతంగా(ఆటంకం లేకుండా) ముందుకు సాగుతుందని, ప్రపంచం సోషలిజం వైపు పయనిస్తుంది.మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ పట్టణంలో సిఐటియు ఆఫీసులో శుక్రవారం రోజు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే నిర్వహించారు. అనంతరం సిపిఎం సీనియర్ నాయకుడు చింతల యాదయ్య మరియు మండల కార్యదర్శి ఎన్. సబిత మాట్లాడుతూ... ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా రెడ్ బుక్ డే ను వామపక్షాలు 1848 ఫిబ్రవరి 21న మొదటిసారి కమ్యూనిస్టు ప్రణాళిక విడుదలైన సందర్భాన్ని పురస్కరించుకొని 2020 నుండి రెడ్ బుక్ డే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. 2023 నుండి సిపిఐ(యం) శ్రేణులు కూడా ఇందులో ప్రత్యక్షంగా పాల్గొంటూ అధ్యయనం చేస్తున్నాయన్నారు. సోవియట్ యూనియన్ కూలిపోయాక కమ్యూనిజం పాతాళానికి త్రొక్కబడిందని, అది తిరిగి లేవలేదని అమెరికా గర్వంగా ప్రకటించిందని పడి లేచిన కెరటంలా లాటిన్ అమెరికా దేశాల్లో ఎర్రజెండా రెపరెపలాడుతుందన్నారు. ఎర్రజెండాకు ఎదురుదెబ్బలు ఎన్ని తగిలినా ఎగరడం ఆగేది లేదన్నారు. 176 సంవత్సరాల క్రితం కమ్యూనిస్టు ప్రణాళిక ద్వారా మార్క్స్ మరియు ఎంగెల్స్ లు అదే చెప్పారు. మనదేశంలో దేవుళ్లను, గుడులను, భక్తిని కూడా వ్యాపారంగా మార్చి వాడుకుంటున్న పరిస్థితి నేడు నెలకొందని అన్నారు. ప్రపంచం ఈ క్రమంలో తిరిగి సోషలిజం వైపు ఆలోచిస్తుందన్నారు. దాంతో నేడు పాలకులకు భయం అనేది పట్టుకుందని, ప్రపంచాన్ని కమ్యూనిజమనే భూతం ఆవహించిందని కమ్యూనిస్టు ప్రణాళికలో పెట్టుబడిదారులను ఉద్దేశించి మార్క్స్ మరియు ఎంగెల్స్ చెప్పారని వారు అన్నారు. 2014 లో యువతకు మోడీ చేసిన వాగ్దానాలు పూర్తిగా భగ్నం అయ్యాయన్నారు. అధికారాన్ని కార్పొరేట్ లాభాలను ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి మతోన్మాదిని ప్రేరేపిస్తున్నారని దీన్ని ప్రశ్నించిన భక్తులు పురోహితులపై సైతం దాడులకు దిగుతున్నారని వారన్నారు. వారికి హిందూ మతం మీద కన్నా హిందుత్వం పేరుతో మతోన్మాద రాజకీయాలు చేయడం పైనే ఆసక్తి ఎక్కువగా ఉందని, చిలుకూరు బాలాజీ ఆలయం పూజారిపై రామరాజ్యం పేరుతో జరిపిన భౌతిక దాడి ఈ కోవకు చెందినదని, శాస్త్రమే సాంకేతిక పరిజ్ఞానం మానవ అభ్యున్నతికి బాటలు వేస్తున్నదని, సామాజిక రంగంలో శాస్త్రమే కమ్యూనిజం. దాని లక్ష్యం సోషలిజం, దాన్ని సాధించే దిశలో ఆయుధమే మార్క్సిస్టు సాహిత్యం, దాన్ని యువతరంలోకి తీసుకుపోయి వారికి దిక్సూచిలా మారడానికే ఫిబ్రవరి 21న రెడ్ బుక్ డే నిర్వహిస్తున్నామని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు కే. చంద్రమోహన్, కడమంచి యాదగిరి, వరికుప్పల రాములు, శివారెడ్డి, వరికుప్పల వెంకటేష్ మరియు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విస్సన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలకు లక్ష రూపాయల విరాళం

### వల్లభనేని వెంకటేశ్వరరావు ఎన్నారై గిరిబాబు




విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)
విస్సన్నపేట మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు తిరువూరు నియోజకవర్గ కలగర లక్ష్మీపురం గ్రామ ప్రముఖులు తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లభనేని గిరిబాబు(ఎన్నారై) వారి తండ్రి గారైన వల్లభనేని వెంకటేశ్వరరావు లక్ష రూపాయల విరాళాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై జి రామకృష్ణకు సంబంధిత చెక్కును స్వయంగా అందించటం జరిగింది, వీరు నిరంతరంగా సమాజం యొక్క హితము కోరి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న విషయం విధితమే మానవతా విలువలకు పెట్టింది పేరు గా ఆపద మొక్కులవాడుగా మండల పరిధిలో ఎక్కడ ఆపద ఉన్నా నేనున్నాను అని భరోసా ఇస్తూ ఆపదలని తీర్చే మానవ రూపంలో వచ్చిన ఎన్ఆర్ఐ గిరిబాబు చుట్టుప్రక్కల నియోజకవర్గంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు గిరిబాబు పేరు చెబితే తెలియని వారు ఉండరు అనటంలో అతిశయోక్తి లేదు వారి తల్లి దండ్రులు ప్రోత్సాహంతో వివిధ కార్యక్రమాలకు స్వయంగా వెళ్లి విరాళాలు అందించటం ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మాట్లాడటం వల్లభనేని గిరిబాబు ఔన్నత్యాన్ని చాటుతుంది సమాజ సేవే లక్ష్యంగా ప్రజా సేవ చేస్తున్న తండ్రి కొడుకులకు కుటుంబ సభ్యులకు ప్రజలు హర్షం తో పాటు బ్రహ్మ రథం పడుతున్నారు అనటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.


# హ్యాపీ హ్యాపీ కవలలు నేడు కవలల దినోత్సవం





కొత్తపేట : ఒకే కాన్పులో ఇద్దరూ లేదా ఆపైన పుట్టిన పిల్లలను కవల పిల్లలు అంటారు కవల పిల్లలను చూడగానే చాలా ఆనందంగా అనిపిస్తుంది ఒకే రూపంతో ఇద్దరూ అపురూపంగా కనిపిస్తుంటారు ఇక వీరి మాట రూపు ఆవ భావాలు మనోభావాలు కూడా ఒకే విధంగా ఉంటాయి ఒకే కాన్పులో ఇద్దరూ లేదా అంతకంటే ఎక్కువ మంది జన్మిస్తే వారిని కవలలు అంటారు చాలా మంది ఇద్దరికి జన్మనిస్తారు కానీ అరుదుగా ఇద్దరో ముగ్గురో మాత్రం ముగ్గురు లేదా నలుగురికి జన్మనిచ్చిన సంఘటనలు ఉన్నాయి ఫిబ్రవరి 22 ను జాతీయ కవలల దినోత్సవంగా జరుపుకుంటారు దానిని పురస్కరించుకునికొత్తపేటకు చెందిన గుబ్బల మూర్తి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మూర్తి ఝాన్సీ దంపతులకు వర్షిని వర్ధిని కవలలుగా జన్మించారు కవలల దినోత్సవాన్ని వారు ప్రత్యేకంగా భావించి ఆనందంగా జరుపుకుంటున్నామన్నారువర్షిని వర్ధిని ఒకే రూపంలో ఉండటమే కాదు ఒకే రకమైన హావభావాలను కలిగి ఉంటున్నారాన్నారు ఇద్దరికీ ఒకేసారి ఆకలి అనారోగ్యం వస్తుంటాయని తల్లిదండ్రులు తెలిపారు ఒకరికి జ్వరం వచ్చినచో మరొకరికి కూడా ఆ వెంటనే జ్వరం వస్తుందన్నారు చదువులలోనూ రాణించి వారి ప్రతిభ కనబరుస్తూ వస్తున్నారు పదవ తరగతి పరీక్షలలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ప్రస్తుతం షిరిడి సాయి విద్యాలయం ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నారు అనుకున్న లక్ష్యాలను సాధించి భవిష్యత్తులో మంచి ప్రయోజకులు కాగలరని ఆశిస్తూ కవలలందరికీహ్యాపీ ట్విన్స్ డే శుభాకాంక్షలు



## ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం నడుం కట్టిన తెలుగు తమ్ముళ్ళు

### విస్సన్నపేటలో ముమ్మరంగా సాగుతున్న ఎన్నికల ప్రచారం





విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంవిస్సన్నపేట మండలంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ యొక్కగెలుపే ధ్యేయంగా ప్రభుత్వ,ప్రయివేటు కళాశాలలో విస్తృత ప్రచారం చేస్తున్న తెలుగు యువత ఉమ్మడి కృష్ణా,గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూటమి పార్టీల అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలిపించాలని ఆకాంక్షిస్తూ విస్సన్నపేట మండలంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి నమూనా పత్రాలను ఓటర్లకు చూపిస్తూ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి 1 వ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసినదిగా ప్రచారం నిర్వహించిన తెలుగు యువత పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్,హాస్పిటల్ అభివృద్ధి కమిటి డైరెక్టర్ తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి మురుగుల ప్రసాద్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గరిమెళ్ళ లోకేశ్వరరావు, 180 వ బూత్ కన్వినర్ వెంపటి యోగి వేమన,184 బూత్ కన్వీనర్ గునిశెట్టి నరేంద్ర, గునిశెట్టి మణి,ఐటీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మేశాపాం నవీన్ మరియు కూటమి నాయకులు ఎండను సైతం లెక్క చేయకుండా అలిపెరగని ప్రచారంలో నిమగ్నమై ఊహకు అందని భారీ మెజార్టీ దిశగా కష్టపడి పని చేస్తున్నారు.



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# దేవుడే దిగివచ్చినా మార్పు సాధ్యం కాదు!

# డిప్యూటీ సీఎం షాకింగ్!



**బెంగళూరు :**బెంగళూరు పేరు చెబితే ప్రధానంగా గుర్తుకువచ్చే వాటిలో ట్రాఫిక్ సమస్య ఒకటనే సంగతి తెలిసిందే. అది పేపర్లలో చదివి, ఛాన ల్స్ లో చూసేవారికంటే.. స్వానుభవం చెంది నవారికి పరిపూర్ణమైన స్పష్టతతో అర్థమ వుతుంటుందని అంటారు. ఆ స్థాయిలో సమస్య ఉన్న వేళ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు ఇవి ఆసక్తిగా మారాయి.అవును... బెంగళూరు నగర రహదారుల సమస్యపై చర్యలు చేపట్టడానికి ఉపక్రమించినట్లు చెబుతున్న వేళ.. కర్ణాటక డిప్యూటీ సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా.. ప్రధాన రహదారులతో పాటు ఫుట్ పాత్ లు, వాటి పొడవునా మొక్కల పెంపకానికి ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు. రోడ్లకు మంచి రూపునివ్వడానికి అవసరమైన పథకాలను సిద్ధం చేయాలని అన్నారు.బెంగళూరు పాలికే ఆఫీసులో "నమ్మ రస్తా" అనే అంశంపై సెమినార్, వస్తు – ఫోటో ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పందించిన ఆయన... రెండు మూడేళ్లలో బెంగళూరును మార్చేస్తామంటే సాధ్యం కాదని.. దేవుడే దిగివచ్చినా అంత భారీ మార్పు అసాధ్యమని.. పక్కా ప్రణాళికతో క్రమబద్ధంగా మార్పులు సాధించాలని సూచించారు.ఇదే సమయంలో... సురక్షితంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు, బస్ షెల్టర్లు, జంక్షన్ లను సుందరంగా తీర్చిదిద్దాలని.. ప్రతీ రోడ్డు, ఫుట్ పాత్ మార్గాలు ఏకరూపంలో ఉండాలన్నది సర్కార్ ఆలోచన అని వివరించారు. ఇదే సమయంలో.. బయట కనబడే కేబుల్ తీగలను కత్తిరించేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. భయం గొలుపుతూ కనిపించే వైర్లు ఇకపై కనిపించకూడదని తెలిపారు.ఇదే సమయంలో ప్రధానంగా రోడ్లకు ప్రత్యామ్నాయంగా అండర్ గ్రౌండ్ మార్గాల నిర్మాణం అనేది బెంగళూరు నగరంలో పెద్ద సవాళ్లతో కూడుకున్నదని.. సిటీలో సుమారు 17 వందల కిలోమీటర్ల రోడ్లు "వైట్ టాపింగ్" చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే... రెండు మూడేళ్లలో బెంగళూరును మార్చేస్తామంటే దేవుడే దిగివచ్చినా అసాధ్యమని అన్నారు.

# జగన్ 2.0లో ఆయనకు మంత్రి పదవి ఖాయమట

**విజయవాడ :**వైసీపీ అధినేత జగన్.. తమ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని.. జగన్ 2.0 వస్తుందని ప్రకటన చేసిన దరి మిలా.. వైసీపీలో కొంత ఉత్సాహం పుంజుకుంది. పార్టీ అధికారంలోకి వస్తే.. తమకు ఖాయంగా పదవులు దక్కుతాయని కొందరు నాయకులు లెక్కలు వేసుకుంటున్నారు. ఇలాంటి వారిలో విజయవాడ కు చెందిన యువ నాయకుడు దేవినేని అవినాష్ చౌదరి ముందున్నారు. ఈయన అనుచరులు అయితే.. సోషల్ మీడియాలో కాబోయే మంత్రి అని వ్యాఖ్యలు చేస్తున్నారు.వాస్తవానికి కమ్మ సామాజిక వర్గంలో వైసీపీకి చెందిన నాయకులను చూస్తే.. దేవినేని అవినాష్ జగన్‌కు బాగా దగ్గరగానే ఉన్నారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు కూడా.. దేవినేనికి ప్రాధాన్యం దక్కింది. యువ నాయకుడిగానే కాకుండా.. సామాజిక వర్గం పరంగా కూడా.. అవినాష్‌ను జగన్ చేరువ చేసుకు న్నారు.



2019 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత.. వైసీపీ తీర్థం పుచ్చుకున్న అవినా ష్‌కు.. పార్టీలోనూ పదవి అప్పగించారు. అంతేకాదు.. తను ఎక్కడికి వెళ్లినా.. ఆయనకు ఆహ్వానం పంపించారు.తాజాగా విజయవాడ జైల్లో ఉన్న వంశీని పరామర్శిం చినప్పుడు కూడా అవినాష్‌ను పక్కనే పెట్టుకున్న జగన్.. రేపో మాపో.. అవినాష్‌పై కుట్రలు జరిగే అవకాశం ఉందన్నారు. అయినా.. మేమేమీ భయపడడం లేదన్నారు. దీనిని బట్టి కమ్మ సామాజిక వర్గంలో కొడాలి నాని, వంశీలతో పాటు యువ నాయకుడిగా.. దేవినేని అవినాష్‌కు జగన్ ఇస్తున్న ప్రాధాన్యం తెలిసింది. వచ్చే ఎన్నికల్లో వైసీపీ విజయం దక్కించుకుంటే.. ఖచ్చితంగా అవినాష్‌ను మంత్రిని చేస్తారని ఆయన అనుచరులు వ్యాఖ్యానిస్తుండడం గమనార్హం.తండ్రిచాటు లేదు!సాధారణంగా.. వారసత్వ రాజకీయాలతో వచ్చిన వారు.. ఇప్పటికీ తండ్రిపేరు , కుటుంబం పేరు చెప్పుకొం టున్నారు. కానీ, అవినాష్ కూడా తన తండ్రి దేవినేని నెహ్రూ వారసుడిగానే రాజకీయాల్లోకి వచ్చిన.. గత పదేళ్లుగా తనంటూ..ఏమిటో నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కృష్ణలంక వాసులకు 30 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మించారు. గుణదలకొండ ప్రాంత వాసులకు పట్టాలు ఇప్పించారు. పటమటలో ట్రాఫిక్ నియంత్రణ, ఆటోనగర్ కార్మికులకు ప్రత్యేక భవనం, రహదారుల నిర్మాణం వంటివి చేయించారు. ఇలా.. అవినాష్ వ్యక్తిగతంగా కూడా పేరు తెచ్చుకుంటున్న దరిమిలా.. ఆయనకు మంత్రి వర్గంలో చోటు దక్కుతుందని అంటున్నారు దేవినేని అనుచరులు.

# బొల్లాకు సెగ.. పార్టీ నేతల తిరుగుబాటు

**పల్నాడు జిల్లా :**పల్నాడు జిల్లా వినుకొండ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు.. బొల్లా బ్రహ్మనాయుడుకు పార్టీ కార్యకర్తలు, నాయకుల నుంచి భారీ సెగ తగులుతోంది. వాస్తవానికి గత ఎన్నికలకు ముందు కూడా.. బొల్లాకు వ్యతిరే కంగా ఓ వర్గం నాయకులు రాజకీయాలు చేశారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన తమను తృణీకరిస్తున్నా రని.. కనీసం తాము పార్టీ నాయకులం, కార్యకర్తలం అన్న జ్ఞానం లేకుండా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ క్రమంలో ఎన్నికల్లో ఆయనను తప్పించాలని పట్టుబట్టారు.అయినా.. జగన్ మాత్రం బొల్లాకు పట్టం కట్టారు. ఆయనకే టికెట్ ఇచ్చారు. చివరకు రెడ్డి సామాజిక వర్గం మొత్తం చీలిపోయి.. వినుకొండలో టీడీపీకి మద్దతు పలికింది. ఈ విషయంపై ఎన్నికల తర్వాత.. వైసీపీ అధినేత క్లాస్ తీసుకునే వరకు వచ్చింది. అప్పట్లోనూ.. నాయకులు బొల్లాను మార్చాల్సిందేనని చెప్పారు. అయినా.. జగన్ మాత్రం తాను తీసుకున్న నిర్ణయమే ఫైనల్ అని తేల్చి చెప్పారు. ఇదిలావుంటే.. ఇప్పుడు మరోసారి బొల్లా వ్యవహారం తెరమీదికి వచ్చింది.వినుకొండ వైసీపీ ఇంచార్జ్‌గా కొనసాగుతున్న బొల్లాను ఆ బాధ్యతల నుంచి తప్పించాలని అన్ని



మండలా లకు చెందిన 50 మందికి పైగా నాయకులు తాడేపల్లికి క్యూ కట్టారు. 50 మంది కూడా పదుల సంఖ్యలో వినతి పత్రాలు సమర్పించారు. బొల్లా తమకు అవసరం లేదని.. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చుండూ రు వెంకటేశ్వర్లుకు ఈ బాధ్యతలు అప్పగించాలని.. ఆయన ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేస్తామని వారు చెప్పుకొచ్చారు. అంతేకాదు.. బొల్లాను తొలగించే వరకు.. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేది లేదన్నారు.దీనిపై అవాక్కయిన పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి.. ఆలోచించి నిర్ణయం తీసుకుంటామ న్నారు. ఇదిలావుంటే.. బొల్లాపై వ్యతిరేకత కొత్తకాదు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే.. సొంత పార్టీ నాయ కులపై కత్తిక ట్టినట్టు వ్యవహరించారు. తనను వ్యతిరేకించిన నాయకులను అదుపులో పెట్టుకునేందుకు పోలీసు కేసులు కూడా పెట్టించారు. తనను ప్రశ్నించిన సొంత నేతలపైనా ఆయన దాడులు చేయి ంచార న్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే బొల్లాకు తీవ్ర వ్యతిరేకత గమనార్హం.

# శంషాబాద్ నుంచి మదీనాకు కొత్త ఇండిగో విమాన సేవలు షురూ..



**హైదరాబాద్ :**హైదరాబాద్ నుంచి మదీనాకు వెళ్లాలనుకునే వారికి గుడ్ న్యూస్. హైదరాబాద్ లోని శంషాబాద్ విమానాశ్రయం నుంచి మదీనాకు ఇండిగో కొత్త విమాన సేవలు ప్రార ంభం అయ్యా యి. తొలి విమానం పర్యటకుల ఆనందోత్సాహం, కేరింతల మధ్య జీఎంఆర్ హైదరాబాద్ సీనియర్ అధికారుల బయలు దేరింది.

# ఆలపాటి 'త్యాగం' ఫలించేనా..!

**గుంటూరు :**ఉమ్మడి గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రికూడా అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్.. గత ఎన్నికలకు ముందు తెనాలి నుంచి పోటీ చేయాలని భావించారు. దీనికి సంబంధిం చి అన్నీ సమాయత్తం చేసుకున్నారు. నియోజకవర్గంలో కాలికి బలపం కట్టుకుని మరీ తిరిగారు. అయితే.. అనూహ్యంగా కూటమి మిత్రపక్షంగా ఉన్న జనసేనకు తెనాలి కేటాయించారు. దీంతో ఆలపాటి త్యాగం చేయకతప్పలేదు. తొలుత కొన్ని రోజులు అలిగినా.. తర్వాత.. పెద్దాయన చంద్రబాబు జోక్యంతో సర్దుకున్నారు.
కట్ చేస్తే.. ఇప్పుడు ఆయన ఎమ్మెల్సీగా బరిలో ఉన్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణాజిల్లాల పట్టభద్రుడిగా ఆయన పోటీ చేస్తున్నారు. వచ్చే 27వ తారీకున ఎన్నికల పోలింగ్ కూడా ఉంది. ఈ నేపథ్యంలో ఆయన ఇప్పుడు కూడా ఈ రెండు జిల్లాల్లోనూ తిరుగుతున్నారు. కానీ... ఆయన త్యాగం ఫలించేనా? అనేది ఇప్పుడు ప్రశ్న. ఎందుకంటే.. కీలకమైన



ఇద్దరు నాయకులు.. రాజాకు ఏమాత్రం సహకరించడంలేదని నియోజకవర్గంలో వినిపిస్తున్న మాట.తెనాలి నుంచి విజయం దక్కించుకున్న జనసేన నాయకుడు నాదెండ్ల మనోహర్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌లు ఇద్దరూ బలమైన నాయకులు. పైగా.. నాదెండ్ల మంత్రిగా కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో వీరిద్దరూ బలంగా ప్రచారం చేస్తే.. ఆలపాటి గెలుపు నల్లేరుపై నడకే అవుతుంది. కానీ, ఆ ఆదిశగా ఇద్దరూ ప్రయత్నాలు చేయడం లేదు. దీనిలో ఎవరి కారణాలు వారికి ఉన్నాయని తెలుస్తోంది. ఆలపాటి గెలిచి.. మండలికి వెళ్తే.. నియోజకవర్గంపై ఆయన పెత్తనం పెరుగుతుందన్న భావన నాదెండ్లలో కనిపిస్తోంది.ప్రస్తుతం మంత్రిగా ఉన్న నాదెండ్ల తెనాలిలో చక్రం తిప్పుతున్నారు. దీంతో రేపు ఆలపాటి విజయం దక్కించుకుంటే.. తన ప్రభావం తగ్గుతుందని నాదెండ్ల లెక్కలు వేసుకుంటున్నారు. ఇక, గతంలో ఉన్న వివాదాల కారణంగా ధూళిపాళ్ల మౌనంగా ఉంటున్నారు. వ్యాపార విషయంలో ఆలపాటికి.. నరేంద్ర కుమార్‌కు మధ్య భేదాభిప్రాయాలు ఉన్నాయి. ఇవి రాజకీయాలతోనూ ముడిపడ్డాయి. దీంతో ఆలపాటి పోటీ చేస్తున్నా.. నరేంద్ర కుమార్ పన్నెత్తు ప్రచారం కూడా చేయడం లేదు. దీంతో ఆలపాటి చేసిన త్యాగం ఏమేరకు ఫలిస్తుందన్నది ప్రశ్నగా మారింది.

# దుర్గగుడిలో మాయగాడు.. టెక్నాలజీతో దోచేస్తున్నాడు



**విజయవాడ:**విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ ఆలయంలో పనిచేస్తున్న ఓ చిరుద్యోగి దెబ్బకు ఆలయ అధికారులు, సిబ్బంది హడలిపోతున్నారు. సైబర్ టెక్నాలజీలో మంచి పట్టున్న అతడు మొత్తం ఆలయ సమాచారాన్ని హ్యాక్ చేయడమే కాకుండా ఆలయానికి వస్తున్న విరాళాలును కూడా తన సొంత అకౌంట్ కు మళ్లించుకుంటున్నట్లు ఆంధ్రజ్యోతి పత్రిక కథనం ప్రచురించడం రాష్ట్రంలో సంచలనంగా మారింది. టెక్నాలజీలో ఆరితేరిన ఆ ఉద్యోగి తీరుతో విసిగిపోయిన అధికారులు గతంలో సస్పెండ్ చేసినా, రాజకీయ పరపతితో మళ్లీ విధుల్లో చేరి ఈ సారి మరింత రాటుదేలి ఆలయ సర్వర్లను హ్యాక్ చేస్తున్నట్లు చెబుతున్నారు. హ్యాకింగులో మెలకువల కోసం విదేశాలు వెళ్లవచ్చిన అతడి బెడద నుంచి తప్పించుకోడానికి ఆలయ అధికారులు నానా అగచాట్లు పడుతున్నారని టాక్ వినిపిస్తోంది.ఆలయానికి సంబంధించిన అన్ని విభాగాల ఆన్ లైన్ ఫైళ్లను ఆ ఉద్యోగి తన సిస్టమ్ కు అనుసంధానం చేసుకున్నాడని చెబుతున్నారు. ఏఈవో, సూపరింటెండెంట్ వంటి ఉన్నతాధికారుల నుంచి ఈవోకు వెళ్లాల్సిన కీలక ఫైళ్లను అతడు హ్యాక్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దేవస్థానానికి విరాళాలు ఇచ్చే దాతల ఫోన్ నంబర్లు, ఇతర వివరాలు సేకరించి ఆలయ ప్రతినిధిగా వారితో మాట్లాడుతూ డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా విరాళాల సొమ్ములను కూడా టెక్నాలజీ సాయంతో తన సొంత అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేసుకుంటున్నాడనే అనుమనాలు కూడా ఆలయ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.వెబ్ సైట్లను హ్యాక్ చేయడం అతడికి వెన్నతో పెట్టిన విద్యగా చెబుతున్నారు. హ్యాకింగులో మెలకువలు నేర్చుకోడానికి తరచూ సింగపూర్, మలేషియా వెళ్లి వస్తుంటాడని అదే సమయంలో విదేశీ హ్యాకర్లు కూడా అతడి వద్దకు వచ్చి వెళ్తుంటారని చెప్పుకుంటున్నారు. గతంలో టెండర్ల సమాచారం లీక్ చేసేందుకు కాంట్రాక్టర్లతో బేరసారాలకు దిగాడనే సమాచారంతో అతడిపై ఓ సారి సస్పెండ్ చేసినట్లు చెబుతున్నారు. అయినా అతడి తీరులో మార్పు రాలేదని అంటున్నారు. ఇక ఆలయ ఈవో డిజిటల్ సిగ్నేచర్ ను కూడా హ్యాక్ చేసి పలు అవకతవకలకు పాల్పడ్డాడని అతడిపై ఫిర్యాదులు చేస్తున్నారు. ఆలయ ఈ ఫైల్స్, ఈ నోటిఫికేషన్స్ వంటివి హ్యాక్ చేసి డేటా చౌర్యానికి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి టెక్నాలజీలో పట్టు సాధించిన ఆ చిరుద్యోగి ఆలయంలో అవకతవకలు చర్చనీయాంశమైంది.

# ఏపీలో ముగ్గురు మృతి

## జీబీఎస్ పై కీలక అప్ డేట్!

**అమరావతి :**ఇటీవల మహారాష్ట్రలోని పూణేలో మొదటి కేసు నమోదైన అనంతరం.. చాపకింద నీరులా వ్యాపించడం మొదలుపెట్టింది గులియన్ బ్యారీ సిండ్రోమ్ (జీబీఎస్). ఆ రాష్ట్రంలో ఇప్పటికే కేసుల సంఖ్య వందల్లోకి చేరుకొందని చెబుతున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ లో కలకలం సృష్టిస్తోంది. ఇందులో భాగంగా... పెరుగుతున్న మరణాలు, కేసుల సంఖ్య ఆందోళన కలిగిస్తోంది.అవును... ఆంధ్రప్రదేశ్ లో జీబీఎస్ టెన్షన్ పెడుతోందని అంటున్నారు. ఈ క్రమంలో ఈ సిండ్రోమ్ కారణంగా ముగ్గురు మృతి చెందినట్లు చెబుతోన్నారు. ఇలా మరణాలు, కేసుల సంఖ్య పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మొన్న మహారాష్ట్ర, నిన్న తెలంగాణలో విజృంభించిన ఈ వ్యాధి ఇప్పుడు ఏపీలోనూ మొదలుపెట్టి, చాపకింద నీరులా వ్యాపిస్తోందనే చర్చ మొదలైంది.ఈ క్రమంలో ప్రస్తుతం గుంటూరు గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ (జీజీహెచ్) లో



నలుగురు చికిత్స పొందుతుండగా.. ఈ జీజీహెచ్ లో ఇప్పటివరకూ ఇద్దరు మృతి చెందారు! అంతక ముందు ప్రకాశం జిల్లాకు చెందిన కమలమ్మ (40) గుంటూరు జీజీహెచ్ లోనే చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు. ఇలా జీబీఎస్ వల్ల ఏపీలో ఇప్పటివరకూ మూడు మరణాలు సంభవించాయి.ఈ నేపథ్యంలో... ప్రజలు ఆందోళన చెందవద్దని అధికారులు, వైద్యులు చెబుతున్నారు. ఈ విషయాలపై ఇటీవల స్పందించిన రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్... జీబీఎస్ బాధితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. వీటికి సంబంధించిన ఇంజెక్షన్లు తీసుకోకుండానే 80 శాతం మంది రికవరీ అయ్యారని వెల్లడించిన సంగతి తెలిసిందే.కర్నూలులో తొలి జీబీఎస్ కేసు!:కర్నూలు జిల్లాలో మొదటి జీబీఎస్ కేసు నమోదైంది. జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ కు చెందిన గోకారమ్మ (46) అనారోగ్యంతో బాధపడుతుండటంతో కుటుంబసభ్యులు ఆమెను కర్నూలు జనరల్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఈ సమయంలో పరీక్షలు చేసిన వైద్యులు.. ఆమెకు గిలియన్ బారీ సిండ్రోమ్ (జీబీఎస్) గా తేలిందని వెల్లడించారు. ప్రస్తుతం ఆమెను చికిత్స అందిస్తున్నారు.

# చంద్రబాబును అందుకే తెలంగాణలో నుంచి తరిమేశాం!



**హైదరాబాద్ :**చంద్రబాబు ఎందుకు తెలంగాణను వీడారు..? వీడేలా చేశారు? అంటే అందులో పాత్ర బీఆర్ఎస్ ది ఎంతో ఉంది. నాడు ఓటుకు నోటు కేసులో చంద్రబాబుపై కేసు పెట్టించి కేసీఆర్ ఆడిన రాజకీయ క్రీడతోనే చంద్రబాబు అమరావతికి వెళ్లాల్సి వచ్చిందన్నది విశ్లేషకుల మాట... అయితే ఇప్పుడు ఆ పాత పగలను గుర్తు చేస్తూ బీఆర్ఎస్ మరోసారి రాష్ట్ర ప్రజలను ఆకట్టుకునే పనిలో పడింది. తాజాగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చేసిన కామెంట్స్ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయా ంశమ య్యాయి.తెలంగాణ రాజకీయాల్లో మరోసారి బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో తమ పాలనలో టీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్లు అధికారంలో ఉండగా, చంద్రబాబును తెలంగాణలో అడుగు పెట్టనివ్వలేదని, ఒకసారి వచ్చినప్పుడు 'తన్ని తరిమేశాం' అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు– తెలంగాణపై కుట్రలుతెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన హక్కులపై, ముఖ్యంగా కృష్ణా జలాల అంశంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో పాటు టీడీపీ కూడా కుట్ర చేస్తున్నట్లు ఆరోపించారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం చంద్రబాబుకు, ప్రధాని మోదీకి తలొగ్గి, రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.– టీడీపీపై తీవ్ర విమర్శలుతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి అడ్డు తగిలిన పార్టీ తెలుగుదేశమేనని, చంద్రబాబు నాయుడు అప్పట్లో రాష్ట్ర విభజనను అడ్డుకునేందుకు ప్రయత్నించారని జగదీశ్వర్ రెడ్డి గుర్తుచేశారు. విభజన అనంతరం కూడా తెలంగాణకు అన్యాయం జరుగుతూనే ఉందని, ఇందులో చంద్రబాబు పాత్ర ఉందని ఆయన ఆరోపించారు.– బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ భద్రతతెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రత్యేకంగా సాగునీటి ప్రాజెక్టుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని, రాష్ట్ర ప్రయోజనాలను ఎవరూ దెబ్బతీయలేరని జగదీశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. తమ హయాంలో రాష్ట్ర ప్రజలు నిండిపోయిందని విమర్శించారు.

# నేతల విద్యుత్ పాపాలు !

మసిపూసి మారేడుకాయ చందంగా ఇప్పుడు విద్యుత్ వ్యవస్థ తయారయ్యింది. పట్టణం, గ్రామాల్లో విద్యుత్ కోతలతో రైతులు, సామాన్య ప్రజానీకం నిత్యం కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంది. అప్పుడే సమస్యలు తీరుతాయి. గత కెసిఆర్ ప్రభుత్వం నిరంతర విద్యుత్ పేరుతో ఊదరొగట్టింది. అప్పులు చేసి విద్యుత రంగాన్ని కుప్పచేసిన వారు ఇప్పుడు మొసలు కన్నీరు కారుస్తు న్నారు నిజానికి విద్యుత్ బిల్లులు,విద్యుత్ కోతలు ముందునుంచీ తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో వివిధ విద్యుత్ సమస్యలు వేధిస్తున్నాయి. గతంలో ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోలేదు.లోపాలు బయటకు రాకుండా... లోపాల వార్తలను ప్రచురించ కుండా కట్టడి చేయించింది. ఇప్పుడేమో గతంలో అధికారంలో ఉన్న పార్టీ గగ్గోలు పెడుతున్నది. విద్యుత్ అందక ఆందోళనలు చేసిన రైతులు అప్పుడూ ఉన్నారు.. ఇప్పుడు కూడా ఉన్నారు. ఇప్పుడు అవే వార్తలను బలంగా ప్రచారం చేస్తున్న తీరు గత పాలకుల దుర్నీతిని తెలియ చేస్తోంది. తెలంగాణలో బెటర్‌మెంట్ ఛార్జీలతో షాక్‌లు ఇచ్చారు. విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచేశారు. ఇక ఎపిలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించడంతో పాటు..విద్యుత్ కోతలు ఆందోళనకు గురి చేస్తున్నాయి.. ఛార్జీల పెంపు ఇప్పటికే తడిసి మోపెడు చేశారు. తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పినా నష్టాలను తట్టుకోలేని విధంగా తయారు చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి. వినియోగదారులకు దిమ్మతిరిగేల బిల్లులు వస్తున్నాయి. ఒక్కసారిగా వేల రూపాయల విద్యుత్ బిల్లులు చూసి వినియోగదారులు షాక్‌కు గురవుతున్నారు. కోలుకోలేని విధంగా విద్యుత్ చార్జీలు అప్పుడే పెంచేసారు.. విద్యుత్ వినియోగంలో పెరిగిన లోడ్‌కు సంబంధించి డెవలప్‌మెంట్ చార్జీల రూపంలో సెక్యూరిటీ డిపాజిట్‌లు వసూలు చేయడం వంటివన్నీ చేసేశారు. దీనిని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సవరించాల్సి ఉంది. కిలోవాట్ లోడ్ జీఎస్‌టీతో కలుపుకుని సుమారు రూ.1500 డెవలప్‌మెంట్ చార్జీలు వడ్డించినట్లు నాటి విద్యుత్‌శాఖ అధికారులు చెప్పారు. బాయిలకాడ మీటర్లు పెట్టమని చెబుతూ వచ్చిన కెసిఆర్..ఇలా గృహ వినియోగ దారులపై ఎడాపెడా ఛార్జీలు వేసి ముక్కు పిండి వసూలు చేయించారు. ఘనత వహించిన పాలకుల కాలంలో వందల్లో వచ్చే బిల్లులు వేల రూపాయల్లో వచ్చాయి. వివిధ ఛార్జీల పేరుతో అదనపు బాదుడు సామాన్య, మధ్య తరగతి ప్రజలను షాక్‌కు గురిచేసాయి. వీటిని సవరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎపిలో కూడా జగన్ హయాంలో విద్యుత్ చార్జీల భారం మోపారు. వాటిని కూడా అధికారంలోకి వచ్చిన టిడిపి సవరించడం లేదు. ఇళ్లలో ప్రతినెల రూ.200 నుంచి రూ.500లోపు విద్యుత్ బిల్లులు వస్తుండేవి. డెవలప్‌మెంట్ చార్జీలు ఒక్కసారి మాత్రమే వస్తాయని అవి తప్పనిసరిగా కట్టాల్సి ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ భారం ఇప్పటికీ పడుతూనే ఉంది. ఇక ఎపిలో పరిస్థితి మరోలా ఉంది. పల్లెల్లో ఎప్పుడంటే అప్పుడు విద్యుత్ కట్ అవుతోంది. 9గంటల వ్యవసాయ విద్యుత్ అమలు కావడం లేదని రైతులు వాపోతున్నారు. విద్యుత్ కోసం రాత్రిళ్లు రైతులు పొలాల వద్ద పడిగాపులు పడుతున్నారు. లోడ్ పెరగడమే కారణం అంటున్న అధికారులు జిల్లాల్లో అనధికార విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ... ఎప్పుడు పోతుందో తెలియక ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా సమాచారం ఇచ్చేవారు లేకపోవడంతో విద్యుత్ మోటార్ల వద్ద రైతులకు కాలం గడుపుతున్నారు. వేసవి ప్రారంభం కాకుండానే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల కాలం కావడంతో పట్టించుకునే వారు కరువయ్యారు. చిన్న పరిశ్రమలకూ విద్యుత్ కష్టాలు తప్పడం లేదు. పూర్తిస్థాయిలో వరిసాగుకు నీరు అందటం లేదు. రాత్రిపూట ఫీడర్లు, సబ్‌స్టేషన్ల వారీగా కరెంటు ఇవ్వడంతో రైతులు వంతుల వారీగా రాత్రిపూటే పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇకపోతే గ్రామీణ ప్రాంతాల్లో అనధికార విద్యుత్ కోతలను అమలు చేశారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిన సందర్భాల్లో గృహ విద్యుత్ వినియోగదారులకు సాయంత్రం, రాత్రి సమయాల్లో గంటనుంచి రెండుగంటల పాటు అనధికార కోతలు విధిస్తున్నారు. విద్యుత్ లోడ్ పెరిగిన సమయంలో అందుకు అనుగుణంగా డివిజన్ల వారీగా కోతలు విధిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ కోతలు మరింత పెరిగే అవకాశముందని అధికార వర్గాల సమాచారం. వ్యవసాయ సర్వీసులకూ గంటనుంచి రెండు గంటలపాటు అనధికార కోతలు అమలు చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు పగటిపూట 9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న ప్రభుత్వ ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండటం లేదని చెబుతున్నప్పటికీ చిన్నతరహా పరిశ్రమలకు కోతల బెడద తప్పటం లేదు. దీనితో రైతులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. రబీలో మొక్కజొన్న, జొన్న పంటలూ అధికంగా సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో 5గంటలకే కుదిస్తే ఎలాగని రైతులు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో 5 గంటల నుంచి 8 గంటలపాటు విద్యుత్ కోత విధిస్తున్నారు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. వ్యవసాయపంపు సెట్లకు ఉదయం 9గంటల విద్యుత్ సరఫరా చేయాల్సివుంది. అది సక్రమంగా అమలు కాకపోవడంతో మొక్కజొన్న, తెల్లజొన్న, అపరాల సాగుకు వ్యయ ప్రయాసలకోర్చి నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. పట్టణ ప్రాతాల్లో రోజుమార్చి రోజు ఏదో ఒక ప్రాంతంలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేస్తున్నారు. దీనితో ఐదు గంటలపాటు సరఫరా నిలిపివేస్తున్నారు. వేసవి ప్రారంభం ముందే కోతలు మొదలయ్యాయని ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.







## శ్రీకాళహస్తిలో శివరాత్రి ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి21):** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొలువు దీరిన వాయులింగేశ్వరుడు మహా శివరాత్రి ఉత్సవాలు త్వరలో ప్రారంభంకానున్నాయి. ఇందుకు అనుగుణంగా ఆలయ అధికారులు జోరుగా ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీకాళహస్తిలో శివరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని చలువపందిళ్లు, మంచినీటి సరఫరాకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనికితోడు స్వామి దర్శనానికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. ఇదిలావుంటే భక్తుల పాలిట భూకైలాసంగా విరాజిల్లే శ్రీకాళహస్తీశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేసున్నారు. ఆలయం లోపల, ఆవరణలో కళాకారులు తీర్చిదిద్దిన రంగవల్లులు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ప్రధాన ఆలయం, గోపురాలకు చేసిన విద్యుద్దీపాలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. జ్ఞానప్రసూనాంబిక అతిథిగృహ సమీపంలోని దుకాణ సముదాయ గోడకు వేసిన చిత్రాలు అబ్బురమనిపిస్తున్నాయి. విభిన్నరకాల నృత్య భంగిమ లున్న ఈ చిత్రాలు అందరినీ కట్టిపడేస్తున్నాయి. ఇక్కడే శ్రీకాళ హస్తి క్షేత్ర విశిష్టతను ప్రతిబింబించే చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయంలోని పలు ప్రదేశాలను కూలీలు నీటితో శుభ్రం చేస్తున్నారు. రాతిస్తంభాలపై పడిన ధూళిని ప్రత్యేక యం త్రాలతో తొలగిస్తున్నారు. ఉత్సవాలకు వివిధప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా ఆలయ ప్రాంగణంలోఅధికారులుచలువపందిళ్లు ఏర్పాటు చేయనున్నారు.



# కుంభమేళా జలాలు శుద్ధియేనా?



**ప్రయాగ్‌రాజ్ :** ప్రయాగ్‌రాజ్‌లోని గంగా, యమునా, సరస్వతీ త్రివేణి సంగమం వద్ద కోలీఫామ్ బ్యాక్టీరియా అత్యధిక స్థాయిలో వ్యాపించడంతో ఈ నీళ్లు స్నానానికి కానీ, ఆచమనానికి కానీ పనికి రావని నివేదిక వెలువడడం ఇప్పుడు వివిధ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈ నివేదికను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు సమర్పించింది. నీటి నాణ్యతపై ఈ నివేదిక విశ్లేషిస్తూ ఒక 100 మిల్లీలీటర్ల నీటిలో 2500 వరకు కోలీఫామ్ బ్యాక్టీరియాలు ఉన్నా ఆ నీరు స్నానానికి యోగ్యమేనని, అంతకు మించి బ్యాక్టీరియా స్థాయిలుంటే వ్యాధులు వస్తాయని నివేదిక పేర్కొంది. గంగానదిలో ఎక్కడ ఏ పాయింట్లలో కోలీఫామ్ బ్యాక్టీరియాలు అధిక స్థాయిలో ఉన్నాయో వివరించింది.మొత్తం మీద గంగానదీ జలాల్లో కొన్ని చోట్ల 100 మిల్లీలీటర్ల నీటిలో 7900 నుంచి 11000 వరకు కోలీఫామ్ బ్యాక్టీరియాలు ఉన్నట్టు పరిశోధనలో బయల్పడడం ఆందోళన కలిగించే విషయం. ఈ శాస్త్రీయ పరిశోధన నివేదిక ఆధారంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తక్షణ నివారణ చర్యలు తీసుకోడానికి బదులు, ఈ నివేదికనే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అపహాస్యం చేయడం విడ్డూరం. యుపీ కాలుష్య నియంత్రణ మండలి, సిపిసిబి అక్కడి జలాల స్వచ్ఛతను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని ఆయన సమర్థించుకున్నారు. లీటరు నీటిలో మూడు మిల్లీగ్రాముల కంటే తక్కువ బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్ (బిఒడి) ఉంటే అది స్నానానికి యోగ్యమని ప్రమాణాలు చెబుతున్నాయి. సంగమ స్థలంలో అది 3.94 నుంచి 5.29 వరకు వేర్వేరు స్థాయిలో బిఒడి ఉన్నట్టు సిపిసిబి వెల్లడించింది.జనవరి 12, 13 తేదీల్లో బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్ (బిఒడి) ఎక్కువగా ఉన్నప్పటికీ, తర్వాత మంచి నీటిని పైనుంచి విడుదల చేయడం వల్ల తగ్గిందని సిపిసిబి పేర్కొంది. అయితే ఫిబ్రవరి 4న నమోదు చేసినప్పుడు కోలీఫామ్ బ్యాక్టీరియా వ్యాప్తి ఎక్కువగా ఉందని వెలువడిన నివేదిక సంగతి ఏమైనట్టు? భక్తుల విశ్వాసం దెబ్బతినకుండా ఉండేందుకు శాస్త్రీయ పరిశోధన కన్నా సనాతన ధర్మానికే యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రాధాన్యం ఇవ్వడం అజ్ఞానాంధకారమే తప్ప ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి భద్రత కల్పించబోదు. మనుషుల, జంతువుల మలం నుంచి పుట్టుకొచ్చే బ్యాక్టీరియా, వైరస్, తదితర హానికరమైన క్రిములు వల్ల కలరా, టైఫాయిడ్ వంటి భయంకర వ్యాధులు వ్యాపిస్తాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తున్నప్పుడు, దానిని విస్మరించి సంగంవద్ద నీళ్లు స్నానానికి, ఆచమనం చేయడానికి అనుకూలంగా ఉన్నాయని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అడ్డగోలుగా వాదిస్తున్నారు.పైగా సనాతన ధర్మం, గంగామాత, భారత్ గురించి తప్పుడు ప్రచారం చేస్తే ఇప్పటివరకు కుంభమేళాలో స్నానమాచరించిన 56 కోట్ల మంది భక్తుల విశ్వాసంతో ఆడుకున్నట్టే అని శాపనార్థాలు పెట్టడం ఫక్తు ఛాందసవాదమే.ఈ ఛాందసవాదం ముందు శాస్త్రీయ పరిశోధన పరిహాస్యాస్పదమవుతోంది. 2020 నాటికి గంగానదిని శుద్ధి చేస్తామని గత ప్రభుత్వాలు ప్రగల్భాలు పలికినా కనీసం నాలుగోవంతు కూడా ప్రక్షాళన కాలేదన్నది వాస్తవం. 2012 వరకు గంగానది ప్రక్షాళన పేరుతో రూ. 11,000 కోట్లు ఖర్చుయినట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. గంగ, యమున, తదితర నదుల శుద్ధికి రూ. 17 వేల కోట్లు ఖర్చుయినా, అనుకున్న లక్షం నెరవేరలేదని ప్రభుత్వమే 2020 కి ముందు పార్లమెంట్‌లో అంగీకరించడం గమనించదగ్గ విషయం.గంగానదిలో ప్రమాదకంమైన న్యూఢిల్లీ మెటల్లో చీటా లాక్టమేడ్ (ఎన్‌డిఎం1) అనే బ్యాక్టీరి యా జన్యువు పొంచి ఉన్నట్టు గతంలోనే పరిశోధనలో వెల్లడైంది. తక్కువ కాలంలోనే గర్భాశయంలోకి ప్రవేశించే ఈ బ్యాక్టీరియా వల్ల 2009లో చాలా మంది శిశువులు ఆస్పత్రిలో మృతి చెందారని ఉత్తరప్రదేశ్‌లోని బిజునోర్‌కు చెందిన పిల్లల డాక్టర్ విపిన్ వశిష్ట ప్రస్తావించడం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోకతప్పదు. ఈ బ్యాక్టీరియా ఔషధాలను ప్రతిఘటించే మొండి బ్యాక్టీరియా అని భారత్, బ్రిటన్ శాస్త్రవేత్తలు ధ్రువీకరించారు. ఇంతకీ ఈ బ్యాక్టీరి యాకు పుట్టిల్లు యమునా నది కావడం విశేషం. ఇది మలంలోని కోలీఫారమ్ బ్యాక్టీరియాతో కూడా కలుస్తుందని పరిశోధనలు వెలువడ్డాయి. హరిద్వార్ వద్ద ఎగువ గంగా నదీలో కూడా బ్యాక్టీరి యా వ్యాప్తి ఎక్కువగా ఉంటోందని ఆ నీటి నమూనాలు రుజువు చేస్తున్నాయి.దేశంలో ఎన్ని నదులు కలుషితమవుతున్నాయి అని ప్రశ్నించుకుంటే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) 603 నదులను సమీక్షించగా, ఆర్గానిక్ బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బిఒడి) ఆధారంగా 279 నదుల మీద 311 కాలుష్య స్థాయిలు కనిపిస్తున్నాయని వెల్లడైంది.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అతడి దగ్గర 26 కార్లు.. క్రాస్ చెక్ చేస్తే షాకింగ్ నిజాలు

**హైదరాబాద్ :**ఇలా పెట్టుబడి పెట్టండి.. అలా డబ్బులు సంపాదించండి. ఇటీవల కాలంలో సంపద సృష్టి మీద మోజు అంతకంతకూ ఎక్కువ అవుతోంది. అందుకే.. ఎవరైనా ఇలా పెట్టుబడి పెడితే అలా డబ్బులు వచ్చేస్తాయని కథ చెప్పినంతనే.. ట్యాన్ కావటమే కాదు లక్షల రూపాయిలు పెట్టుబడి రూపంలో పెట్టేస్తున్నారు. అడ్డంగా బుక్ అవుతున్నారు. ఎన్ని స్కాంలు.. మరెన్ని మాయలు తెర మీదకు వచ్చినా మారని పరిస్థితి. దీనికి తగ్గట్లే.. బాధితుల సంఖ్య రోజు రోజుకి పెరుగుతోంది. తాజాగా మరో కేటుగాడి ఉదంతాన్ని హైదరాబాద్ పోలీసులు బట్టబయలు చేశారు.ఏపీలోని కోనసీమ జిల్లాకు చెందిన విశ్వ ఫణీంద్ర జీవనోపాధి కోసం హైదరాబాద్ కు వచ్చాడు. తన అడ్డాను గాజులరామారంలో పెట్టాడు. వీవీఆర్ కార్ ట్రావెల్స్ పేరుతో ఒక ట్రావెల్ ఏజెన్సీని షురూ చేశాడు. కార్లను అద్దె పేరుతో తీసుకొని.. ప్రతి నెలా ఆకర్షణీయమైన మొత్తాన్ని ఇస్తానంటూ మాటలు చెప్పేవాడు. దీంతో.. అతడి మాటలకు ఆకర్షితులైన పలువురు అతనితో కారు అద్దె డీల్ కుదుర్చుకునేవాడు.చెప్పిన మాట మీద కట్టుబడి ఉన్నట్లుగా బిల్డప్ ఇస్తూ.. మూడు.. నాలుగు నెలలు అద్దె మొత్తాన్ని ఠంఛన్ గా చెల్లించేవాడు. ఆ తర్వాత ఏవో మాటలు చెప్పేవాడు తప్పించి.. డబ్బులు ఇచ్చేవాడు కాదు. ఈ క్రమంలో ట్రావెల్ ఆఫీసు మూసేసి.. జంప్ అయ్యాడు. దీంతో.. అతడితో డీల్ చేసుకున్న పలువురు లబోదిబో అంటూ పోలీసుల్ని ఆశ్రయించారు. దీంతో కేసు నమోదు చేసిన వారు.. ఎట్టకేలకు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల విచారణలో షాకింగ్ నిజాలు వెలుగు చూశాయి. అనేక మందితో అద్దె పేరుతో డీల్ చేసుకున్న అతడు.. ఆ కార్లను ఏపీకి తీసుకెళ్లి తక్కువ ధరలకు అమ్మేసేవాడు. ఇలా మొత్తం 26 కార్లను సేకరించి.. అమ్మినట్లుగా గుర్తించారు. వాటిని రికవరీ చేసిన పోలీసులు నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్ల విలువ దగ్గర దగ్గర రూ.2.5కోట్ల వరకు



ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. అందుకే.. ఎవరైనా డబ్బులు భారీగా వస్తాయని మాటలు చెప్పినంతనే వారి మాటలకు పడిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా ఒక్క మాటను పదే పదే గుర్తు తెచ్చుకోవటం చాలా అవసరం. ఇంతకూ ఆ మాటేమంటారా? అదేనండి.. డబ్బులు ఊరికే రావు!

# వంశీ కేసులో ట్విస్టు సమయం కోరిన పోలీసులు



**గన్నవరం :**గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ బెయిల్ పిటిషన్ పై కోర్టులో విచారణ మరోమారు వాయిదా పడింది. ఈ విషయమై కౌంటర్ దాఖలు చేసేందుకు తమకు మూడు రోజులు సమయం కావాలని పోలీసులు కోరడంతో కోర్టు విచారణను వాయిదా వేసింది. అయితే పోలీసుల తీరుపై వంశీ తరఫు న్యాయవాదులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే పోలీసులు కౌంటర్ దాఖలు చేయడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే వంశీ బెయిల్ పిటిషన్ కౌంటర్ వేసేందుకు పోలీసులు రెండు సార్లు సమయం ఇచ్చిందని, ఇంకా మూడు రోజులు సమయం కోరడం భావ్యం కాదని వంశీ న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే వంశీ బెయిల్ పిటిషన్ పై సస్పెన్స్ కొనసాగుతోంది. సత్యవర్ధన్ కిడ్నాప్ వ్యవహారంలో వంశీ నేరుగా పాల్గొనలేదని, ఆయనను కుట్రపూరితంగా ఇరికించారని వంశీ న్యాయవాదులు ఆరోపించారు. అనారోగ్య కారణాలను పరిగణలోకి తీసుకుని బెయిల్ మంజూరు చేయాలని కోర్టును విన్నవించారు. వంశీ న్యాయవాదులు వేసిన పిటిషన్ పై కౌంటర్ వేయాలని మూడు రోజుల క్రితం న్యాయస్థానం ఆదేశించింది. అయితే ఇప్పటివరకు పోలీసులు కౌంటర్ దాఖలు చేయకపోవడమే కాకుండా, మరోసారి గడువు కోరడంతో విచారణను సోమవారానికి వాయిదా వేసింది.వంశీపై నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ ను కోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. మరోవైపు కిడ్నాప్ కేసులో అరెస్టు చేసిన వంశీని పది రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరుతున్నారు. ఇదే కేసులో బెయిల్ కోసం వంశీ తరఫు న్యాయవాదులు ప్రయత్నిస్తున్నారు. అదేసమయంలో అనారోగ్యంతో బాధపడుతున్న వంశీకి ప్రత్యేక వసతులు కల్పించాలని అభ్యర్థిస్తూ మరో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఏ విషయంలోనూ వంశీకి ఊరట దక్కడం లేదని అంటున్నారు.

# ఎమ్మెల్యే రాజాసింగుకు షాక్.. సోషల్ మీడియా అకౌంట్లు క్లోజ్




**హైదరబాద్ :**బీజేపీ నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగుకు టెక్ దిగ్గజం మెటా షాక్ ఇచ్చింది. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా రాజాసింగ్ వీడియోలు, కంటెంట్ ఉంటున్నాయనే అభ్యంతరాలతో ఆయన ఫేస్ బుక్, ఇన్ స్టా అకౌంట్లను తొలగించింది. ఇండియా హేట్ ల్యాబ్ అనే సంస్థ ఇచ్చిన నివేదక ప్రకారం రాజాసింగ్ అకౌంట్లపై వేటు వేస్తున్నట్లు చెప్పింది. మెటా చర్యలను రాజాసింగ్ ఖండించారు. హిందువులే టార్గెట్ గా సెలక్టడ్ సెన్సార్ షిప్ నడుస్తోందని ఆరోపించారు.హైదరబాద్ నగరంలోని గోషామహల్ ఎమ్మెల్యేగా మూడు సార్లు గెలిచిన బీజేపీ నేత రాజాసింగ్ వివాదాస్పద నాయకుడిగా ముద్రపడ్డారు. ఆయన ప్రసంగాలు ఓ మతానికి అనుకూలంగా మరో మతానికి వ్యతిరేకంగా ఉంటాయని చాలా కాలం నుంచి ఫిర్యాదులు ఉన్నాయి. గతంలో కూడా ఆయన విద్వేష ప్రకటనలతో బీజేపీ సస్పెండ్ చేసింది. ఎన్నికల ముందు తిరిగి పార్టీలో చేర్చుకున్నా, ఆయన ధోరణిలో మార్పు రాలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.ఇక తాజాగా రంజాన్ పురస్కరించుకుని ముస్లిం ఉద్యోగులకు పనివేళల్లో వెసులుబాటు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన రాజాసింగ్ ప్రభుత్వంపై విరుచుపడ్డారు. హిందువులు పండగలకు ఆంక్షలు విధించి, ముస్లింల పండుగలకు పని గంటల్లో వెసులుబాటు కల్పిస్తారా? అంటూ ప్రశ్నించారు. దీనిపై ఓ వీడియో విడుదల చేయ దంతో అది వైరల్ అయింది.అంతేకాకుండా తీవ్ర వివాదాస్పదమైంది. ఈ వీడియో ఓ వర్గాన్ని రెచ్చగొట్టేవిధంగా ఉందంటూ ఇండియా హేట్ ల్యాబ్ అనే సంస్థ మెటాకు నివేదిక ఇచ్చింది. దీంతో రాజాసింగ్ అకౌంట్లను తొలగిస్తూ మెటా నిర్ణయం తీసుకుంది. రాజాసింగ్ ఫేస్ బుక్ అకౌంట్ ను 10 లక్షల మంది, ఇన్ స్టా అకౌంట్ ను 1.50 లక్షల మంది ఫాలో అవుతున్నారు.

# భర్త గ్యాంగ్ స్టర్.. తల్లి సెక్స్ రాకెట్.. తండ్రి డ్రగ్స్ రవాణా.. ఎవరీ లేడీ డాన్?

**ఢిల్లీ :**ఫ్యామిలీలో ఎవరైనా ఒకరు తేడాగా ఉంటారు.. ఇప్పుడు చెప్పుకోబోయే ఎంటర్ ఫ్యామిలీ ఫ్యామిలీ తేడా! తల్లి సెక్స్ రాకెట్ నడిపిన కేసులో జైలుకెళ్లింది.. తండ్రి డ్రగ్స్ అక్రమ రవాణా చేసే నెట్ వర్క్ తో ప్రమేయం ఉన్న వ్యక్తి.. ఈమె భర్త గ్యాంగ్ స్టర్ తీహార్ జైల్లో ఉన్నాడు. ఈ నేపథ్యంలో లగ్జరీ లైఫ్ అనుభవిస్తూ చేయాల్సిందంతా చేస్తోన్న ఓ లేడీ డాన్ ను తాజాగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు!

అవును... గ్యాంగ్ స్టర్ అయిన భర్త తీహార్ జైల్లో ఉండటంతో.. అతడి నేర సామ్రాజ్యానికి అంతా తానై చూసుకుంటోంది.. పార్టీలు, లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తూ.. ఏమాత్రం ఆధారాలు దొరక్కుండా డ్రగ్స్ దందా నిర్వహిస్తూ ఢిల్లీలో రచ్చ రచ్చ చేస్తోంది. ఈమెను తాజాగా పోలీసులు పక్కా ఆధారాలతో అరెస్ట్ చేశారు. జాతీయ మీడియాలో వస్తోన్న ఆ వివరాలు ఇప్పుడు చూద్దామ్..!వివరాల్లోకి వెళ్తే... ఈశాన్య ఢిల్లీలో పక్కపక్క ఇళ్లల్లో ఉండేవారు ఢిల్లీ గ్యాంగ్ స్టర్ హాషీమ్ బాబా.. జోయా ఖాన్. ఈ క్రమంలో.. 2017లో వీరిద్దరూ



ప్రేమవివాహం చేసుకున్నారు. ఫలితంగా.. షహీమ్ కు జోయా ఖాన్ మూడో భార్య కాగా.. జోయాకు హాషీమ్ రెండో భర్త! ఈ క్రమంలో ఓ కేసులో హాషీమ్ ను పోలీసులు అరెస్ట్ చేసి, తీహార్ జైలుకు పంపించారు. అప్పటినుంచి దందా మొత్తం తన చేతుల్లోకి తీసుకుంది జోయా ఖాన్!ఈ క్రమంలో... భర్త కార్యకలాపాలకు ఏమాత్రం ఢోకా లేకుండా దందాను చురుగ్గా నడపడం ప్రారంభించింది. ఈశాన్య ఢిల్లీలోని వేర్వేరు ప్రాంతాల నుంచి తన భర్తకు అత్యంత నమ్మకస్తులై.. గ్యాంగ్ ను నడిపే నలుగురైదుగురు అనుచరులతో ఆమె దందాలు కంటీన్యూ చేస్తోంది. తనకు ఎక్కడా వ్యతిరేకంగా ఆధారాలు లేకుండా జాగ్రత్త పడేది. తీహార్ జైల్లో ఉన్న తన భర్తను కలిసేందుకు తరచూ వెళ్లేది.ఇక.. హై ప్రొఫైల్ పార్టీలు, ఖరీదైన దుస్తులు, కార్లు, లగ్జరీ బ్రాండ్ లు ఆమె లైఫ్ స్టైల్ లో భాగం కాగా.. సోషల్ మీడియాలోనూ ఆమెకు ఎక్కువ ఫాలోయింగే ఉంది. ఈ సమయంలో... ఆమెపై నిఘా ఉంచిన పోలీసులు.. యూపీలోని ముజఫర్ నగర్ నుంచి ఢిల్లీకి హెరాయిన్ ను తీసుకొస్తుంటే.. పక్కా ప్లానింగ్ తో స్పెషల్ బ్రాంచ్ అరెస్ట్ చేసింది.ఈ సమయంలో జోయా ఖాన్ వద్ద సుమారు 270 గ్రాముల హెరాయిన్ ను పట్టుకున్నట్లు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో దీని విలువ సుమారు కోటి రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. మరోపక్క తీహార్ జైల్లో ఉన్న అంటున్నారు.

# తెలంగాణ కాంగ్రెస్‌లో బిగ్ వికెట్ డౌన్



**ఆసిఫాబాద్‌జిల్లా :**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ శాసన సభ్యుడు కోనేరు కోనప్ప పార్టీకి గుడ్‌బై చెప్పారు. పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయానికి పంపిం చారు. క్రియాశీలక రాజకీయాలకు కొద్ది కాలం పాటు దూరంగా ఉండాలనే కారణంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఇప్పటికప్పుడు ఏ పార్టీలో చేరట్లేదనీ పేర్కొన్నారు.ఆయన సొంత నియోజకవర్గం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ కాగజ్‌నగర్. నియోజకవర్గ స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాల వల్లే కోనేరు కోనప్ప రాజీనామాకు దారి తీశాయని చెబుతున్నారు. సొంతగూటికి చేరిన తరువాత ఆయనను పక్కనపెట్టారని చెబుతున్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పాటు కొనసాగారు కోనేరు కోనప్ప. 2004లో సిర్పూర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 2014 నాటి ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆ తరువాత బీఆర్ఎస్‌లో చేరి, ఆ పార్టీ తరఫున పోటీ చేసి భారీ మెజారిటీతో గెలిచారు.

నియోజకవర్గంలో తనపై పోటీ చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను పార్టీలో చేర్చుకోవడం పట్ల కేసీఆర్‌తో విభేదించారు. గత ఏడాది మార్చిలో ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొన్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థాన్ని పుచ్చుకున్నారు. సొంతగూటికి చేరుకున్నారు.ఇటీవలే తన నియోజకవర్గానికి కేటాయించిన ఫ్లైఓవర్ రద్దు కావడం కోనప్పను తీవ్ర అసంతృప్తికి గురి చేసిందని అంటున్నారు. కాంగ్రెస్‌ను దొంగల గుంపుగా విమర్శించారాయన. ఈ విషయంపై రేవంత్ రెడ్డితో మాట్లాడినప్పటికీ ఎలాంటి హామీ లభించలేదని, ఫలితంగా వారం రోజుల కిందటే పార్టీని వీడాలని నిర్ణయించుకున్నారనే ప్రచారం జరుగుతోంది. దీనికి అనుగుణంగా ఇప్పుడాయన రాజీనామా చేశారు.

# చాక్లెట్ కొనిస్తామని ఎనిమిదేళ్ల చిన్నారిని గ్యాంగ్ రేప్..



**సంగారెడ్డి:**మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు మాత్రం బ్రేక్ పడడం లేదు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు వయసుతో సంబంధం లేకుండా మృగాళ్ల కామానికి బలి అవుతున్నారు. ప్రభు త్వాలు, పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్నా కూడా మహిళలకు, చిన్నారులకు నానాటికీ రక్షణ కరవు అవుతూనే ఉంటుంది. ఈ తరహా ఘటనే తెలంగాణలోని సంగారెడ్డిలో చోటు చేసుకుంది.సంగారెడ్డి మండలం ఫసల్ వాదీ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఈ దారుణ ఘటన జరిగింది. ఎనిమిదేళ్ల బాలికపై ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారికి చాక్లెట్ కొనిస్తామని చెప్పి అఘాయిత్యానికి ఒడిగట్టారు దుర్మార్గులు. తీవ్ర రక్తస్రావంతో చిన్నారి కేకలు వేయడంతో స్థానికులు వచ్చేసరికి దుండగులు పారిపోయినట్టు చెబుతున్నారు. చిన్నారిని సంగారెడ్డి జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు.అయితే దుండగులు సీసీ కెమెరాలో చిన్నారిని తీసుకువెళ్లే విజువల్స్ రికార్డు అయ్యాయి. ఇద్దరిని పట్టుకుని స్థానికులు చితకబాది పోలీసులకు అప్పగించారు. యువకులు మద్యం మత్తులో ఉన్నట్టు కాలనీ వాసులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే నిందితులని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆస్పత్రి ఎదుట కాలనీ వాసుల ఆందోళన చేపట్టారు. పోలీసులు జోక్యం చేసుకొని ఆందోళన విరమింపజేశారు

# హైదరాబాద్ తాజ్ బంజారా లాక్..




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఉన్న టాప్ ఫైవ్ స్టార్ హెూటళ్లల్లో ఇదీ ఒకటి. సెలెబ్రిటీలకు కేరాఫ్ అడ్రస్‌గా చెబుతుం టారు దీన్ని. టాలీవుడ్ సెలెబ్రిటీలకు టాప్ ఛాయిస్ ఇదే. బంజారాహిల్స్‌లో ఉండే ఈ లగ్జూరియస్ ఫైవ్ స్టార్ హెూటల్‌కు తాళం పడింది.ఆ హెూటల్ యాజమాన్యానికి బిగ్ షాక్ ఇచ్చారు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు. హెూటల్ మొత్తాన్నీ సీజ్ చేసిపడేశారు. పన్ను చెల్లింపుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నందున ఈ నిర్ణయం తీసుకున్నారు. రెండు సంవత్సరాలుగా తాజ్ బంజారా హెూటల్ యాజమాన్యం పన్నులు చెల్లించకపోవడమే దీనికి కారణం.ఈ రెండు సంవత్సరాల కాలంలో ఈ హెూటల్ యాజమాన్యం చెల్లించాల్సిన పన్నుల బకాయిలు 1.4 కోట్ల రూపాయలుగా తేలింది. ఎప్పటికప్పుడు చెల్లింపులను ఎగవేస్తూ వచ్చిందనేది ప్రధాన ఆరోపణ. సకాలంలో పన్నులు చెల్లించాలంటూ జీహెచ్ఎంసీ అధికారులు పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ.. వాటిని పరిగణనలోకి తీసుకోలేదని చెబుతున్నారు.ఈ రెండు సంవత్సకాల కాలంలో హెూటల్ యాజమాన్యం 1.4 కోట్ల రూపాయల మేర పన్నులు బకాయిలు పెట్టిందని తెలుస్తోంది. ఏడాదిన్నర కిందటే దీన్ని డీఫాల్టర్‌ల జాబితాలోనూ చేర్చారు. ఆ తరువాత కూడా నోటీసులు పంపించనప్పటికీ పట్టించుకోకపోవడం వల్ల తాజాగా కొరడా ఝుళిపించారు. తాళం వేశారు. దీన్ని సీజ్ చేశారు.దాదాపుగా రెండేళ్ల నుంచీ తాజ్ బంజారా హెూటల్ యాజమాన్యం పన్నులను చెల్లించాల్సి ఉందని జీహెచ్ఎంసీ అధికారులు చెబుతున్నారు. వాటిని ఎప్పటికప్పుడు క్లియర్ చేసుకోవాలంటూ పలుమార్లు నోటీసులు ఇచ్చామని, అయినప్పటికీ- వాటిని పట్టించుకోలేదని అంటున్నారు. ఫలితంగా సీజ్ చేయక తప్పలేదని తేల్చి చెప్పారు.

# సికింద్రాబాద్ నుంచి అయోధ్యకు భారత్ గౌరవ్ ఏపీలో హాల్ట్ స్టేషన్లు ఇవే

**సికింద్రాబాద్ :**ఉత్తరాదిన గల పలు ప్రఖ్యాత ఆలయాలను సందర్శించాలనుకునే భక్తుల కోసం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ సరికొత్త ప్యాకేజీని ప్రకటించింది. జ్యోతిర్లింగాలతో కూడిన అయోధ్య- కాశీ పుణ్యక్షేత్ర యాత్ర ప్యాకేజీ ఇది.భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. ఎనిమిది రాత్రులు/తొమ్మిది పగళ్లు సాగే యాత్ర ఇది. ఈ నెల 27వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52.సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్‌కు ఖాజీపేట్, వరంగల్, ఖమ్మం,



ఏపీలోని విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం, పలాస, ఒడిశాలోని బ్రహ్మపూర్, ఖుర్దారోడ్, భవనేశ్వర్, కటక్, భద్రక్, బాలేశ్వర్ స్టేషన్‌లల్లో ఈ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం ఉంది.ఈ ప్యాకేజీలో గయ- వారణాశి- అయోధ్య- ప్రయాగ్ రాజ్ ఉన్నాయి. గయలో విష్ణుపాద ఆలయం, వారణాశిలో కాశీ విశ్వనాథుడు, అక్కడి కారిడార్, కాశీ విశాలాక్షి, అన్నపూర్ణ దేవి ఆలయాలను సందర్శించవచ్చు. అయోధ్యలో శ్రీరామచంద్రులవారి ఆలయం, హనుమాన్ గర్హి, హారతి, అత్యంత ప్రాచీనమైన సరయూ నదిని దర్శించవచ్చు.ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమంలో మహా కుంభమేళా పుణ్యస్నానాలను ఆచరించడంతో ఈ ప్యాకేజీ టూర్ ముగుస్తుంది. ప్రయాగ్ రాజ్ నుంచి మళ్లీ సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్.ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 14,390 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 13,495 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. థర్డ్ ఏసీలో పెద్దలకు 23,600, పిల్లలకు 22,550 రూపాయలు, సెకెండ్ ఏసీ పెద్దలకు 31,160, పిల్లలకు 29,990 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది.

# చర్లపల్లి నుంచి వెళ్లాల్సిన ఈ రైళ్లు రద్దు

**ప్రయాగ్‌రాజ్ :**ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభ మేళా 2025 వైభవంగా కొనసాగుతోంది. దేశం నలుమూలల నుంచీ లక్షలాదిమంది తరలి వెళ్తోన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో పండగ వాతావరణం నెలకొంది. భక్తులతో కిటకిటలాడుతోంది. కోట్లాదిమంది గంగా-యమున-సరస్వతి త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలను ఆచరిస్తోన్నారు. తమ మొక్కులు చెల్లించుకుంటోన్నారు.

పుణ్యస్నానాలను ఆచరించిన వారి సంఖ్య 53 కోట్లకు చేరింది. కిందటి నెల 13వ తేదీన మహా కుంభమేళా ఆరంభమైన విషయం తెలిసిందే. 45 రోజుల పాటు అంటే ఈ నెల 26వ తేదీ వరకు కొనసాగబోతోందీ అతిపెద్ద ఆధ్యాత్మికోత్సవం. దేశ విదేశాల నుంచి కోట్లాదిమంది భక్తులు పుణ్యస్నానాలను ఆచరిస్తోన్నారు. త్రివేణి సంగమం ఘాట్లన్నీ కూడా పోటెత్తాయి.




భక్తల తాకిడిని దృష్టిలో ఉంచుకుని ప్రయాగ్‌రాజ్, త్రివేణి సంగమం ఘాట్లన్నింటినీ నో వెహికల్ జోన్‌గా ప్రకటించింది ప్రభుత్వం. ఘాట్లకు వెళ్లే మార్గాలన్నింట్లో వాహనాల రాకపోకలను నిషేధించింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే అన్ని రకాల వాహనాలు కూడా నగరం బయటే నిలిపివేయాల్సి ఉంటుంది. త్రివేణి సంగమం నోస్ పాయింట్‌తో పాటు ఇతర ఘాట్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.మహా కుంభ మేళాలో అమృత్ స్నానాన్ని ఆచరించడాన్ని అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. మకర సంక్రాంతి తొలి అమృత్ స్నాన పర్వదినం. దీని తరువాత మౌని అమావాస్య, వసంత పంచమి, మాఘి పూర్ణిమ, మహా శివరాత్రి.. ఈ నాలుగు పుణ్య ఘడియల్లో తప్పనిసరిగా త్రివేణి సంగమ స్నానం చేయాలంటూ పురాణాల్లో ఉందని సాధవులు చెబుతున్నారు.మహా కుంభమేళా కోసం దక్షిణ మధ్య రైల్వే అధికారులు పలు ప్రత్యేక రైళ్లను నడిపిస్తోన్న విషయం తెలిసిందే. హైదరాబాద్, సికింద్రాబాద్, చర్లపల్లి సహా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల నుంచి ప్రయాగ్‌రాజ్ మీదుగా దానాపూర్, అలీగఢ్.. వంటి స్టేషన్లకు ఆయా రైళ్లన్నీ రాకపోకలు సాగిస్తోన్నాయి.కాగా- చర్లపల్లి నుంచి దానాపూర్ మధ్య గతంలో ప్రకటించిన ప్రత్యేక రైళ్లు తాజాగా రద్దయ్యాయి. ఈ విషయాన్ని దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. ఆపరేషనల్ కారణాలతో వాటిని రద్దు చేసినట్లు వివరించారు. ఈ మేరకు చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఏ శ్రీధర్ ఓ ప్రకటన విడుదల చేశారు.చర్లపల్లి నుంచి దానాపూర్‌కు నేడు బయలుదేరి వెళ్లాల్సిన 07791, 07792 ప్రత్యేక రైళ్లు రద్దయ్యాయి. అలాగే ఈ నెల 28వ తేదీన ప్రతిపాదించిన ఈ రెండు సర్వీసులు అందుబాటులో ఉండవు. ఆపరేషనల్ కారణాల వల్ల వాటిని రద్దు చేసినట్లు సీపీఆర్ఓ తెలిపారు.

# అధికారం అండతో రెచ్చిపోయిన స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిఐజీ..

**గుంటూరు :**ప్రజలకు సేవ చేయాల్సిన గౌరవ ప్రదమైన పదవిలో ఉండి కూడా.. కొందరు మాత్రం అధికారం అండతో అడ్డగోలుగా రెచ్చిపోతున్నారు. ఇప్పటికే ఎందరో అధికారుల రాసలీలల బాగోతాలు బయటపడ్డాయి. ఈరోజు తెలంగాణలో జీహెచ్ఎంసీ అడ్మిన్‌లో జాయింట్ కమిషనర్ వ్యవహారం హాట్ టాపిక్ గా బయటపడిన తరుణంలో.. ఏపీలో మరో అధికారి వికృత చేష్టలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి.ఏపీలోని గుంటూరు జిల్లాలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిఐజీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు కిరణ్. అయితే ఈయన వికృత చేష్టలు మాత్రం వెంటే.. ఈ వయసులోనే ఇలా ఉంటే.. ఆ వయసులో ఇంకెలా ఉన్నారో అని అందరూ అనడం ఖాయం. అంతే కాకుండా కట్టుకున్న భార్యని సైతం ఈ రకంగా చిత్ర హింసలు పెట్టిన ఆ కిరాతకుడిని కఠినంగా శిక్షించా లని మహిళా సంఘాలు ధ్వజమెత్తు తున్నా యి.కిరణ్ భార్య ఎల్ఐసీ లో అసిస్టెంట్ మేనేజర్ గా పని చేస్తున్నారు. భార్య, పిల్లతో



హ్యాప్పీగా ఉండాల్సింది పోయి.. అధికారం అండతో పలువురు మహిళలతో అక్రమ సంబంధాలు పెట్టుకున్నాడు కిరణ్. కట్టుకున్న భార్యను మాత్రం చిత్ర హింసలు పెడుతూ.. వేరే మహిళలతో ఉన్న ఫోటోలు పంపి మానసికంగా వేధించేవాడని వాపోతుంది. ఇదేంటని ప్రశ్నిస్తే తనని, పిల్లలని చావగొట్టేవాడని కన్నేటి పర్యంతం అవుతోంది.కిరణ్ గత రాత్రి భార్యను చితకబాదడంతో.. ఆమె స్పృహ కోల్పోయింది. సమాచారం మేరకు ఆమెను ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు బంధువులు. ఈ మేరకు ఆయనపై అరండల్ పేట స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన అరండల్ పేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు. అయితే భార్యకు అండగా వచ్చిన బందువులపై సైతం అట్రాసిటి కేసు పెడతానని కిరణ్ బెదిరించినట్టు సమాచారం.స్టాంప్స్ అంటే రిజిస్ట్రేషన్ డిఐజీ కిరణ్ వికృత చేష్టలు.. పలువురు మహిళలతో అక్రమ సంభందాలు పెట్టుకున్న కిరణ్‌మరోవైపు జీహెచ్ఎంసీ అడ్మిన్‌లో జాయింట్ కమిషనర్ గా పనిచేస్తున్న జానకిరామ్‌ను వేరే మహిళతో భార్య కళ్యాణి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. జానకిరామ్ తనకంటే 20 ఏళ్ల చిన్న వయసున్న అమ్మాయితో వివాహేతర బంధం పెట్టుకున్నారు. ఆ అమ్మాయితో ఉండగా.. భార్య కళ్యాణి పట్టుకొని ఇద్దరినీ చితకబాదింది. గత కొద్దిరోజులుగా భర్తఇంటికి రాకపోవడంతో ఎక్కడికి వెళుతున్నాడని భార్య కళ్యాణి నిఘా పెట్టింది.

ఈ క్రమంలోనే సికింద్రాబాద్ వారాసిగూడలో అపార్ట్మెంట్లో ఉన్నట్లు గుర్తించింది. దాంతో ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. ఘటన స్థలానికి వారాసిగూడ పోలీసులు చేరుకొని ఇద్దరిని పోలీస్ స్టేషన్‌కి తరలిం చారు.ఈ దాడిలో గాయాలపాలైన జానకీరామ్‌ను ప్రస్తుతం చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అయితే... వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళకు ఇప్పటికే పెళ్లి అయినట్లు తెలు స్తోంది. వారిని స్టేషన్‌కి తరలించిన పోలీసులు.. కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ఏదైనా సమస్య ఉంటే కోర్టులో తేల్చుకోవాలని శాంతిభద్రతలకు భంగం కలిగించవద్దని పోలీసులు సూచించారు.

# ఏపీలో 2లక్షల పెన్షన్లు తొలగింపు ? ప్రభుత్వం క్లారిటీ ఇదే..!

**అమరావతి :**ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లను భారీ సంఖ్యలో తొలగిస్తున్నట్లు ముమ్మరంగా ప్రచారం జరుగుతోంది. ప్రతీ నెలా ఇచ్చే పెన్షన్ల సంఖ్య తగ్గిపోతుండమే ఇందుకు కారణం. దీనిపై ఇప్పటికే లబ్దిదారులతో పాటు విపక్షాలు కూడా గగ్గోలు పెడుతున్నారు. తాజాగా దివ్యాంగుల పెన్షన్ల వెరిఫికేషన్ చేపట్టిన ప్రభుత్వం.. అందులోనూ అనర్హుల్ని తొలగించేందుకు ప్రయత్నిస్తోంది. దీనిపై వ్యతిరేకత వస్తుండటంతో ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది.ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ లో పెన్షన్ల కోతలపై క్లారిటీ ఇచ్చారు. ఓ వెబ్ సైట్ లో వచ్చిన వార్తను కోట్ చేస్తూ ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇచ్చింది. పెన్షన్లు తీసేస్తు న్నారంటూ వివిధ సోషల్ మీడియా, మీడియా, వెబ్ సైట్లలో రకరకాల తప్పుడు కథ నాలు వెలువడు తున్నా యని ఆరోపి ంచి ఓంది. పెన్షన్లు ఎక్కడా తగ్గించడం లేదని తెలిపింది. పెన్షనర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెల్లడి ంచింది.పెన్షన్లు తీసేస్తున్నారంటూ వివిధ సోషల్ మీడియా, మీడియా, వెబ్ సైట్లలో రకరకాల తప్పుడు కథనాలు వెలువడుతున్నాయి. పెన్షన్లు ఎక్కడా తగ్గించడం లేదు. పెన్షనర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వాస్తవానికి విరుద్ధంగా వెలువడుతున్న వార్తలు, సోషల్ మీడియాలో వచ్చే వార్తలను ప్రజలు ఎవరూ నమ్మొద్దు.వాస్తవానికి విరుద్ధంగా వెలువడుతున్న వార్తలు, సోషల్ మీడియాలో వచ్చే వార్తలను ప్రజలు ఎవరూ నమ్మొద్దంటూ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెక్ ద్వారా స్పష్టత ఇచ్చింది. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు గమనిస్తున్న లబ్దిదారులకు ప్రభుత్వం ఇచ్చిన క్లారిటీ ఏమాత్రం ఊరటనిస్తుందో చూడాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పక్కాగా అమలు చేస్తున్న తెలుస్తోంది.



# తిరుమల చరిత్రలోనే తొలిసారి? తాడోపేడో తేల్చుకోవడమే..

**తిరుమల:**తిరుమల తిరుపతి చరిత్రలో ఎన్నడూ లేనట్లు ఉద్యోగులు నిరసనకు దిగుతున్నారు. ఉద్యోగి పట్ల అనుచితంగా ప్రవర్తించిన బోర్డు సభ్యుడిని తొలగించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు చేస్తున్న ఆందోళనలు రెండో రోజూ కొనసాగాయి. గురువారం తిరుపతి పరిపాలనా భవనం వద్ద అనూహ్యంగా బైఠాయించి ధర్నా చేసిన ఉద్యోగులు, శుక్ర, శనివారాల్లో కూడా తమ నిరసనలు కొనసాగించాలని నిర్ణయించారు. అదేసమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని తీర్మానించారు. దీంతో తిరుమల చరిత్రలో తొలసారిగా ఇలాంటి ఆందోళనలు జరుగుతున్నాయని అంటున్నారు.నిబంధనల ప్రకారం నడుచుకోవడమే తప్పా? అంటూ ప్రశ్నిస్తున్న ఉద్యోగులు పాలకమండలి నుంచి సభ్యుడు నరేశ్ కుమార్ ను తప్పించాల్సిందేనంటూ పట్టుబడుతున్నారు. ఉద్యోగులు మూకుమ్మడిగా ఒకటే నినాదం చేస్తుండటంతో ప్రభుత్వం ఇరుకున పడిందని అంటున్నారు. ఉద్యోగులకు మద్దతు పలుకుతున్న అధికారులు ప్రభుత్వంపై




ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. టీటీడీ అదనపు ఈవో వెంకయ్యచౌదరితో సహా కీలక అధికారులు ఉద్యోగులతో చర్చలు జరుపుతున్నారు.

మరోవైపు టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి సైతం ఉద్యోగులతో చర్చలు జరుపుతున్నారు. ఉద్యోగ సంఘాల డిమాండ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియజేస్తానని భానుప్రకాశ్ రెడ్డి హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుతోనూ భానుప్రకాశ్ రెడ్డి చర్చించారని అంటున్నారు. కాగా, టీటీడీ బోర్డు సభ్యుడు నరేశ్ కుమార్ అనుచితంగా ప్రవర్తించడంపై తాము బాధపడుతున్నట్లు అదనపు ఈవో వెంకయ్య చౌదరి అన్నట్లు తెలుస్తోంది. అయితే వివాదం పెద్దది చేయొద్దని, తాము చూసుకుంటామని అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, వీజీవో రాంకుమార్ చెప్పినట్లు ఉద్యోగ నేతలు చెబుతున్నారు.

అయితే అడిషనల్ ఈవో ఇతర ఉన్నతాధికారుల సూచన మేరకు తమ ఆందోళనలను గాంధేయమార్గంలో నిర్వహిస్తామని ఉద్యోగులు చెబుతున్నారు. 21, 22 తేదీల్లో శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తామని, ప్రభుత్వం స్పందించకపోతే 24న ఉద్యమ కార్యాచరణ తెలియజేస్తామని ఉద్యోగ సంఘాల నేతలు చెబుతున్నారు. ఈ రెండు రోజులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనల్లో పాల్గొనాలని ఉద్యోగ సంఘాల నేతలకు పిలుపునిచ్చారు.

# చింతమనేని.. ఏమీ దాచుకోవట్లా ..!



**గోదావరి:**టీడీపీ ఫైర్‌బ్రాండ్ నాయకుడు, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.. మాటిస్తే.. ఎలా ఉంటుందో మరోసారి నిరూపించుకుంటున్నారు. ఎక్కడా దాపరికం లేకుండా ఆయన అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో పేరాబత్తులు రాజశేఖర్ పోటీలో ఉన్న విషయం తెలిసిందే. ఈయన తరఫున ప్రచారం చేయాలని పార్టీ అధినేత చంద్రబాబు పదే పదే చెప్పారు. దీంతో కొందరు నాయకులు ప్రచారంలో పాల్గొంటున్నారు.మరికొందరు మాత్రం దూరంగానే ఉన్నారు. కారణాలు ఏవైనా.. పార్టీ చెప్పినా.. వినని నాయకులు కనిపిస్తున్నారు. వీరి సంగతి ఎలా ఉన్నా.. చింతమనేని మాత్రం మనసు పెట్టారు. పార్టీ అధినేత ఆదేశాలతో ఆయన రంగంలోకి దిగారు. తన వెంట ఎవరు వస్తున్నారు? ఎవరు రావడం లేదు? అనే విషయాలను పక్కన పెట్టి.. నియోజకవర్గంలో ప్రతి గ్రాడ్యుయేట్ ఇంటికి వెళ్తున్నారు. వారిని ఒప్పించి.. మెప్పించి.. కూటమికి అనుకూలంగా ఓటు వేసేలా మానసికంగా సిద్ధం చేస్తున్నారు."ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ తో కూటమి అభ్యర్థిని గెలిపించండి. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వానికి గ్రాడ్యుయేట్లు అంతా కలిసి మీ మద్దతు తెలపండి. వైసిపి పాలనలో గాడి తప్పిన, తిరోగమనం పాలయిన రాష్ట్ర అభివృద్ధికి పునర్వైభం తీసుకురావటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది. విజ్ఞత కలిగిన పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు లి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి" అని చింతమనేని ప్రభాకర్ ప్రతి ఒక్కరికీ చెబుతున్నారు.అంతేకాదు.. దెందులూరు నియోజకవరంలోని ప్రతి మండలంలోనూ ఉదయాన్నే ఆయన కాన్వాయ్ పరుగులు పెడుతోంది. దెందులూరు మండలంలోని పోలీస్ స్టేషన్, మండల అభివృద్ధి కార్యాలయం సహా పలు ప్రభుత్వ కార్యాలయాలలోని పట్టభద్రులకు పలు గ్రామాల్లోని పట్టభద్రులకు కర పత్రాలు అందించి స్వయంగా ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. తనకు అందుబాటులో ఉన్న నాయకులతో కలిసి విస్తృత స్థాయిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వ హిస్తు న్నారు. ఈ విషయంలో ఆయన గమనార్హం.

# నాయకుల్లో ఆయన 'గుమ్మడి'.. రేవంత్ కలవరేం రోజుల తరబడి?

**ఖమ్మం జిల్లా :**ఈ రోజుల్లో కనీసం ఎంపీటీసీ సభ్యుడైనా కోటీశ్వరుడు అయి ఉంటున్నారు.. ఖరీదైన కారులో తిరుగు తున్నారు.. లావాదేవీలు చేస్తూ రూ.కోట్లల్లో సంపాదిస్తున్నారు.. ఆయన మాత్రం ఐదు సార్లు ఎమ్మెల్యే.. తిరుగులేని ప్రజాదరణ.. అవినీతి మచ్చలేని నాయకుడు.. రాజకీయాల్లో భూతద్దం పెట్టి వెదికినా దొరక నంతటి అరుదైన వ్యక్తిత్వం. అలాంటి నాయకుడు ముఖ్య మంత్రిని కలవడానికి రోజుల తరబడి నిరీక్షించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా అంటే అనేక పార్టీలకు పుట్టినిల్లు. వామపక్షాలు, కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్.. ఇలా అన్ని పార్టీలు బలంగా ఉన్న జిల్లా. పునర్విభజనలో నాలుగు ముక్కలైనా ఉమ్మడి ఖమ్మంలో ఉన్న రాజకీయ వైవిధ్యం ఏ జిల్లాలోనూ ఉండదనేది నిజం. ఇలా ంటి ఒక నియోజకవర్గమే ఇల్లందు. ఇక్కడినుంచి ఐదుసార్లు నెగ్గారు గుమ్మడి నర్సయ్య.70 ఏళ్ల గుమ్మడి నర్సయ్య.. 1983 నుంచి ఐదుసార్లు ఇల్లందులో



గెలిచారు. తాజాగా ప్రజా సమ స్యలను విన్నవించేందుకు సీఎం రేవంత్ ను కలిసేందుకు నాలుగుసార్లు ప్రయత్నించి విఫలమ్యారు. ఈ మేరకు ఆయన మాట్లాడిన వీడియో సామాజిక మాధ్యమాల్లో గురువారం వైరల్ గా మారింది.సీఎంను కలిసేందుకు తెలిసిన నాయకులు, అధికారులకు ఫోన్ చేస్తే రమ్మంటున్నారని.. అసలు పని మాత్రం కావడగం లేదని వాపోయారు. సీతారామ ప్రాజెక్టు, పోడు భూ ములు, చెక్ డ్యాంలు, ఎత్తిపోతల పథకాల సమస్యలను సీఎంకు విన్నవించాలని ప్రయత్నిస్తున్నా. ఇంటి గేటు వద్దనే నిలువ రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ అందరినీ కలుస్తారుగా?బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఎమ్మెల్యేలే కాదు మంత్రులకు సైతం ఆయన టైం ఇవ్వడం మహా అరుదుగా చెప్పుకొనేవారు. ప్రజా గాయకుడు గద్దర్ సైతం ప్రజా భవన్ ఎదుట పడిగాపులు కాసిన వైనం అందరూ చూశారు. అయితే, రేవంత్ సీఎం అయ్యాక అలాంటి పరిస్థితి లేదు. తాను అందరికీ సమయం ఇస్తున్నట్లు రేవంత్ స్వయంగా చెప్పారు. అలాంటిది ఇప్పుడు గుమ్మడి నర్స య్య విషయంలో ఎక్కడ పొరపాటు అవసరం ఉంది.

# వెంటాడిన మృత్యువు : తుంగభద్ర నదిలో కొట్టుకుపోయిన హైదరాబాద్ డాక్టర్

**హైదరాబాద్:**భూమి మీద నూకలు రాసిపెట్టి ఉంటే ఎక్కడున్న బతుకుతారు అంటారు. అయితే నూకలు తీరిపోతే ఎక్కడికెళ్లినా మరణం తప్పదు. విధి ఆడే వింత నాటకంలో సమిధులుగా మారాల్సిందే. హైదరాబాద్ కు చెందిన లేడీ డాక్టర్ ట్రాజిక్ యాక్సిడెంట్ లో మృత్యువా తపడ్డారు. ఇది విషాదం నింపింది.హృదయ విదారక ఈ ఘటనలో హైదరాబాదుకు చెందిన ఓ యువ డాక్టర్ తన స్నేహితులతో కలిసి హంపి, కర్ణాటకలో విహారయాత్రకు వెళ్లినప్పుడు ప్రాణాలు కోల్పోయారు. డాక్టర్ అనన్యరావు తన స్నేహితులతో కలిసి తుంగభద్ర నదిలో ఈతకు వెళ్లారు. ఈ క్రమంలోనే ఈ లేడీ డాక్టర్ 25 అడుగుల ఎత్తున్న ఒక రాయి నుంచి నదిలోకి దూకగా బలమైన ప్రవాహం ధాటికి ఆమెను కొట్టుకుపోయింది.కర్ణాటక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డాక్టర్ అనన్యరావు , ఆమె స్నేహితులు మంగళవారం హంపికి చేరుకుని, సనాపూర్ గ్రామంలోని ఒక అతిథిగృహంలో బస చేశారు.



బుధవారం మధ్యాహ్నం వారు తుంగభద్ర నదిలో ఈతకు వెళ్లారు. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం.. ఆమె పెద్ద రాయి నుంచి నదిలోకి దూకగానే ప్రవాహం ఆమెను లోపలికి లాక్కెళ్లింది. ఆమెను రక్షించేందుకు స్నేహితులు, స్థానికులు ప్రయత్నించినా ఆమెను కాపాడలేకపోయారు.స్థానిక పోలీసులు, నిపుణులైన గజఈతగాళ్లతో కూడిన రక్షణ బృందం వెంటనే గాలింపు చేపట్టింది. తుంగభద్ర నది ఆ ప్రాంతంలో రాతి గుహల మధ్యగా ప్రవహించడం వల్ల రక్షణ చర్యలు క్లిష్టంగా మారాయి. గంటల తరబడి శోధించిన తర్వాత గురువారం ఉదయం డాక్టర్ అనన్యరావు మృతదేహాన్ని గుర్తించారు. ఈ ఘటన ఆమె కుటుంబ సభ్యులు , స్నేహితులను తీవ్ర విషాదంలో ముంచేసింది.డాక్టర్ అనన్యరావు నదిలోకి దూకుతున్న వీడియో ఆమె స్నేహితులలో ఒకరు చిత్రీకరించగా, అది సోషల్ మీడియాలో వైరల్ అయింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**పూడూరు మండల ఫిబ్రవరి 21:**పూడూరు మండల్ పరిధిలో చింతలపల్లి గ్రామం లో సిసి రోడ్డు వెయ్యడం జరుగుతుంది. వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే పరిగి టి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలలో ఆడవారికి ఫ్రీ బస్సు 500 కు గ్యాస్ సిలిండర్ రైతులకు రుణమాఫీ రైతు భరోసా చాలా స్కీములు సంవత్సరం లోపల అమలు చేయడం జరిగింది. ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అదేవిధంగా ప్రతి గ్రామంలో డెవలప్మెంట్ కార్యక్రమంలో సిసి రోడ్లు చాలా వరకు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గంలో పూర్తి చేయడం జరిగింది. ఇంతే కాకుండా రాష్ట్రంలో ఎక్కడ నిరుపేదలున్న వాళ్లను ఆదుకోవడానికి గవర్నమెంట్ ముందంజలో ఉన్నట్టు చెప్తున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు గ్రామ యువజన నాయకులు పాల్గొనడం జరిగింది

# నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు చేడ్వాయి విద్యార్థుల ఎంపిక

**చేడ్వాయి :**జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, చేడ్వాయికి చెందిన 8వ తరగతి విద్యార్థులు పొట్టె అను మరియు పొట్టె శ్రీకర్‌లు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి రమేష్‌బాబు మరియు సీనియర్ ఉపాధ్యాయులు టి రాకేష్ గార్లు తెలిపారు. గత సంవత్సరం నవంబర్ 24 వ తేదిన నిర్వహించి న పోటీ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ మెరిట్ స్కాలర్‌షిప్‌కు వీరు ఎంపికయ్యారని తెలిపారు. వీరికి నాలుగు సంవత్సారాల పాటు సంవత్సరానికి ప్రతి ఒక్కరికి 12000 రూపాయ ల చొప్పున స్కాలర్‌షిప్ వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థు లను ప్రధానోపాధ్యా యులు టి రమేష్‌బాబు, ఉపాధ్యాయులు టి రాకేష్, ఐ. సంతోష్ కుమార్, యండితాజ్‌పాషా, యం రాజకమలాకర్‌రెడ్డి,డి శిల్ప,సిహెచ్ సుమిత,స్వప్నలు అభినందించారు.

# శ్రీశైలం క్షేత్రానికి బయలుదేరిన మాటుగూడెం శివ స్వాములు



**పూడూరు మండల్ ఫిబ్రవరి 21 :**వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం మాటుగూడెం గ్రామానికి చెందిన శివ స్వాములు శ్రీశైలం బయలుదేరడం జరిగింది. ప్రతి ఒక్కరూ దైవసింతన కలిగి ఉండాలని గురుస్వామి శ్రీ భూపాల్ చారి స్వామి అన్నారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో శివస్వాములు 41 రోజుల పాటు దీక్ష చేశారు. శుక్రవారం ప్రత్యేక పూజలు ఉదయం నుంచి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇరుముడి కట్టుకుని గ్రామంలో ఊరేగింపు నిర్వహించి, శ్రీశైలానికి బయలు దేరారు. ఇరుముడి కట్టిన తరువాత దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు, కృష్ణ గురుస్వామి, రమేష్ గురుస్వామి, నవీన్ గురుస్వామి, నితిన్ స్వామి, ప్రణీత్ స్వామి, నవీన్ స్వామి, ప్రవీణ్ స్వామి నరేందర్ స్వామి, మరియు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న పూడూరు మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**పూడూరు మండల ఫిబ్రవరి 21 :**పూడూరు మండల పరిధిలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు ఈ రోజు నంద్యాలో జరిగిన మన చనుగోముల్"" ఎస్పై మధుసూదన్ రెడ్డి బావ మరిది పెళ్లి వేడుకలో పాల్గొన్న పూడూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం రఘునాథ్ రెడ్డి వికారాబాద్ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పూడూరు మండల్ సొసైటీ చైర్మన్ పి సతీష్ రెడ్డి పూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేంద్ర ముదిరాజ్ పూడూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ పూ దూరు మండల్ యువజన నాయకులు యాదగిరి నవీన్ కుమార్ ఆనంద్ పలువురు పాల్గొనడం జరిగింది.

# ఉచిత హెల్త్ కార్డుల పంపిణీ



**శంకరపట్నం/ ఫిబ్రవరి 21:** శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం కార్మికులకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో లేబర్ కార్డు ఉన్న కూలీలకు భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి డిజిటల్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు.

# LRS పేరిట రూ.20వేల కోట్ల రూపాయల దోపిడీకి సిద్ధమైన కాంగ్రెస్ ప్రభుత్వం - సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**హైదరాబాద్ :** పట్టణంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొని, ప్రసంగించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ LRS (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ) నిబంధనలు మార్చి కొత్త జీవోను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిందని, తద్వారా పేద, మధ్యతరగతి ప్రజలు నుండి రూ.20 వేలకోట్ల దోపిడీకి సిద్ధమైందని ఆరోపించారు.LRS ద్వారా ఖాళీ అయిన ఖజానాను ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేలోపు నింపుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం దురాలోచన చేస్తుందని దుయ్యబట్టారు. గతంలో ప్రతిపక్ష నాయకులుగా ఉన్న రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచితంగా LRS చేస్తామని హామీ ఇచ్చారని, అనధికార మరియు అక్రమ లేఅవుట్లను కూడా ఉచితంగా క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చాంన్నారు. నేడు ఆ హామీలకు తూట్లు పొడుస్తూ LRS పథకాన్ని మార్చి 31 లోపు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించడం అన్యాయమన్నారు.న్యాయ సమీక్షకు కూడా ఈ జీవో నిలబడదని, కాబట్టి ప్రజల ఎవరు ఈ LRS ప్రక్రియను నమ్మవద్దని తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విడిచి రూ. 20వేల కోట్ల దోపిడీని మానుకొని ప్లాట్ల క్రమబద్ధీకరణ ఉచితంగా చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేంద్ర గారు పాల్గొన్నారు.

# పట్టభద్రుల గళం, సేవాదృకపతం కలిగిన మంచి వ్యక్తి ప్రసన్న హరికృష్ణ

**ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మాజీ సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**



**సిర్పూర్ :**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రచారం రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంనగర్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గారు పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున ప్రచారంలో భాగంగా పెంచికలపేట్ మండలంలో యువకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోనేరు కోనప్ప గారు మాట్లాడుతూ పట్టభద్రుల తరపున మండలిలో ప్రశ్నించే గొంతుక ప్రసన్న హరికృష్ణ అని, మంచి చదువుకున్న విద్యావేత్త ఎంతో మంది యువకులకు విద్యాబుద్దులు నేర్పిన విద్యావేత్త హరికృష్ణ అని విద్యార్థులకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించిన గొప్ప వ్యక్తి హరికృష్ణ అని కోనప్ప గారు తెలిపారు.పార్టీలు కతీతంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రసన్న హరికృష్ణ గారికి మద్దతు తెలిపి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టబధ్రులైన యువతీ యువకులకు కోనేరు కోనప్ప గారు పిలుపునిచ్చారు..

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించే వ్యక్తిని ఎమ్మెల్సీగా ఎన్నుకోండి

**ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు పర్వత రెడ్డి**



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 21:** ఉపాధ్యాయ అధ్యాపకుల సమస్యల పై అవగాహన ఉన్న కూరఘేతం రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు పర్వత్ రెడ్డి అన్నారు శుక్రవారం పెద్ద శంకరంపేట మండలంలో కూర రగోతం రెడ్డికి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు అనంతరం ఎస్టియు భవనంలో విలేకరులతో మాట్లాడారు కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజాంబాద్ ఎమ్మెల్సీ నియోజకవర్గం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గత ఆరు సంవత్సరాల ఎమ్మెల్సీగా ఉండి ఉపాధ్యాయుల సమస్యలపై నిరం తరం పోరాడిన వ్యక్తి రగోతం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు అధ్యాపకుల ఉపాధ్యాయుల సమస్య లు ఎన్నో పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా ఎస్టీయూ పనిచేస్తుందని సమస్యలపై అవగాహన ఉన్న కూర రగో త్తమ్ రెడ్డికి ఎస్ టి యు మద్దతిస్తుందని అన్నారు 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూర రఘో త్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా మాజీ అధ్యక్షులు బోండ్ల శ్రీనివాస్ విశ్రాంత ఉపాధ్యాయులు పి ఆర్ టి యు జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి ఎస్ టూయూ మండల అధ్యక్షులు శ్రీనివాస్ ఆర్థిక కార్యదర్శి వెంకటేష్ తదితరులు ఉన్నారు

# బిజెపి తోనే సుస్థిర పాలన అభివృద్ధి

**బిజెపి ఎమ్మెల్సీలు గెలుపుతో సమస్యల పరిష్కారం.**
**సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ..**



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 21:** భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర పాలన అభివృద్ధి సాధ్యమవుతుందని సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ. పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు.శుక్రవారం పెద్ద శంకరంపేటలో పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమం య్యలను గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వ హించారు.అనంతరం వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారం కోసం బిజెపి ఎమ్మెల్సీల అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయ తరఫున పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకలైన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకు లు రాజా గౌడ్ జ్ఞానేశ్వర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్ బీజేవైఎం అధ్యక్షుడు బొగుడాల కృష్ణ పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా ఖేలో భారత్ క్రీడల బహుమతుల ప్రదానోత్సవం



**నల్గొండ :**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నల్లగొండ శాఖ ఆధ్వర్యంలో ఖేలో భారత్ క్రీడల బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సహ సంఘటన కార్యదర్శి శ్రీ రూపురెడ్డి విష్ణు వర్ధన్ గారు పాల్గొని మాట్లాడుతూ.దేశంలోని యువత డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ప్రపంచంలో వస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని అని అన్నారు. నల్లగొండ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో భారత్ క్రీడలు విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని నింపాయన్నారు. దేశాభివృద్ధిలో యువతదే కీలక పాత్ర అని యువత ఎలాంటి చెడు అలవాట్లకు గురి కాకుండా చదువుపై శ్రద్ధ చూపి మీ జీవితాలలో వెలుగులు నింపుకోవాలని కాంక్షించారు.దేశంలోని యువత మానవ వనరులుగా ఎదిగి దేశాభివృద్ధిలో భాగం కావాలని పిలుపునిచ్చారు.దేశం కోసం ధర్మం కోసం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి జాతీయ భావజాలాన్ని పెంపొందించడానికి ఏర్పడిన ఏబీవీపీ నేడు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా వెలుగొందుతున్నదని తెలియజేశారు. అనంతరం క్రీడల పోటీలో విజయం సాధించిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ. తెలంగాణ రాష్ట్ర కార్యా సమితి సభ్యులు సామల అఖిల్ రెడ్డి,జిల్లా కన్వీనర్ జయెందర్,రాష్ట్ర కార్యావర్గ సభ్యులు శివ, విభాగ్ మహిళా కన్వీనర్ హరిత, విభాగ్ కో కన్వీనర్ శంకర్,ఉదయ్, వరుణ్,ఉదయ్, ఆకాశ్, శ్రీదేవ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# పోటీతత్వం అలవర్చుకుంటే ఆశించిన ఫలితాలు



**నారాయణఖేడ్ డివిజన్: పిబ్రవరి21:** విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకుంటే ఆశించిన ఫలితాలు సాధించవచ్చని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తును తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. క్రమశిక్షణతో చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులకు ఇంటర్మీడియట్ దశ ఎంతో కీలకమని పర్యావసనాలకు దూరంగా ఉంటే భవిష్యత్తులో ఉన్నతశిఖరాలు అదిరోహించవచ్చన్నారు. తల్లి దండ్రులు ఎంతో కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకొని కళాశాలకు పంపిస్తున్నారని క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, బృంద నృత్యాలు,పాటలు పలు ప్రదర్శనలు పలువురిని అలరించి విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు హరిత, అనంత్జ,ప్రభాకర్,రమేష్,రాజు, శ్రీశైలం, మల్లేశం, జహీరాబేగం, కిష్టారెడ్డి, విజయభాస్కర్, శ్రీలత, అశ్విని, తదితరలున్నారు. సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శోభారాణి.



# బిఆర్ఎస్ కు బిగ్ షాక్

**కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ మాజీ ఉప సర్పంచ్**



**చేర్యాల:**మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచి శెట్టే ఓజయ్య తో పాటు బండారి సిద్దయ్య, బండారి మల్లయ్య లు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి,చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య ఆధ్వర్యంలో జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తక్షణమే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ తో సాధ్యమని, కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని ఓజయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య మాట్లాడుతూ అర్హులందరికీ 6 గ్యారంటీలు అమలుపరచేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. విపక్షాలు దిక్కుతోచని స్థితిలో ఉండి విమర్శలకు పాల్పడు తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ మాజీ సర్పంచి రంగు శంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రంగు తిరుపతి గౌడ్‌తో పాటు తదితరులుఉన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన యాదవ సంఘం సభ్యులు



**/రాజన్నసిరిసిల్ల తేదీ, 21,ఫిబ్రవరి:** కేంద్ర మంత్రివర్యులు , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ని రాజన్నసిరిసిల్లజిల్లా విలీన గ్రామమైన చంద్రంపేట గ్రామానికి చెందిన యాదవ సంఘం అభివృద్ధి పనులకు సంబంధించిన పలు సమస్యలపై బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు చింతల్ తాన నరేష్ మరియు యాదవ సంఘం సభ్యుల సమక్షంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మంత్రి వర్యులు తక్షణమే నిధులు మంజూరు చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు కుల సంఘ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# బేంద్రం అనసూయ పార్థివ దేహాన్నికి సంతాపం

**సంతాపం ప్రకటించిన రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



**మిరుదొడ్డి:** ప్రమాదవశాత్తుకు గురై మరణించిన బేంద్రం కేశవరెడ్డి భార్య అనసూయ పార్థివ దేహాన్ని సందర్శించి సంతాపం ప్రకటించి,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో వెంకటయ్య తో పాటు కంది బాబు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్ష..



**జహీరాబాద్:**తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న గురుకులాలలో 5,6,7, 8,9 తరగతులలో ప్రవేశం కొరకు ఇది వరకే అప్లికేషన్ చేసుకున్నవారికి ఈ నెల 23వ తేదీ ఆదివారంనాడు ఉదయం 11:00 గంటల నుండి 1 :00 గంటల వరకు పరీక్ష ఉంటుంది. గురుకుల పాఠశాల కళాశాల న్యాల్కల్ సెంటర్ పడినటువంటి విద్యార్థులు కోహీర్ మండలం, గ్రామం దిగ్వాల్‌లో నిర్వహిస్తున్న పాఠశాలకు ఉదయం 9:30లకు సెంటర్ దగ్గరకు రావాల్సిందిగా ప్రిన్సిపాల్ రాములు తెలియజేయడమైనది.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన ప్రసన్న హరికృష్ణ



**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 21:**మెదక్ జిల్లా చేగుంట మండలంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సర్వ శిక్ష ఉద్యోగులు జైత్రంతాండకు చెందిన మాలోత్ రమేష్ , చందాయిపేట్ గ్రామానికి ఎర్ర శ్రీనివాస్ కుటుంబా లను పర్మాశించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, అనంతరం వారి కుటుంబాలకు 10 వెల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించారు, ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ మరణించిన సమగ్ర శిక్షణ ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం పది లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం లో ఎస్ ఎస్ ఎ జిల్లా అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీల అభివృద్ధి నా ధ్యేయం

**వాల ముని**
**ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ రివ్యూ మీటింగ్**
**ఎస్సీ,ఎస్ టి లకు రుణాలు మంజూరు చేయాలి**
**పూచి కత్తులేని రుణాలు మంజూరు చేయాలి**




**తిరుపతి జిల్లా:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్గా బాధ్యతలు స్వీకరించిన పునబాకం వాల ముని. 21వ తారీఖున తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్గి కమిటీ రివ్యూ మీటింగ్(డి.వి.ఎం.సి)లో భాగంగా,మొదటి సమావేశంలో వాల ముని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలుపుతూ, తనకిచ్చిన ఈ బాధ్యతను కార్యనిర్వణ శుద్ధితో ఎస్సీ ఎస్టి కు నా వంతుగా వాళ్ల అభివృద్ధికివ కృషి చేస్తానని భావోద్వేగంతో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా వాల ముని మాట్లాడుతూ ఎస్.సి. కార్పొరేషన్ రుణాలు గ్యారంటీ ,భద్రత లేకుండా, బ్యాంకర్ ,లబ్ధిదారుడు మధ్య ఎటువంటి మధ్యవర్తులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని,ఎస్.సి. కార్పొరేషన్ నుండి రుణాలు తీసుకునే బాధ్యత వహించే లబ్ధిదారులకు ఎటువంటి భద్రత (కోలెటరల్) గ్యారంటీ లేకుండా రుణాలు మంజూరు చేయడానికి సంబంధించి సక్రమమైన చర్యలు తీసుకోవాలని, సులభంతర వాయిదాలు ఉండేలా చూడాలని, అంతేకాకుండా హైదరాబాద్, బెంగళూరు లాంటి మహానగరంలో మాదిగ కులస్తులకు ప్రధాన రహదారుల పక్కన చిన్నపాటి బొంకు సౌకర్యాలు కల్పించారని అదేవిధంగా తిరుపతి జిల్లాల్లో అనేకమంది మాదిగలు రోడ్ల పైన చెప్పులు కుట్టుకునే వారిని వెంటనే గుర్తించి వారికి బంకుల సదుపాయం ఏర్పాటు చేయాలని, సమాజంలో వారికి తగిన గౌరవం ఉండేలా చూద్దాం మన బాధ్యత అని, వారికి ఎటువంటి పూచి కత్తు లేకుండా రుణాలు మంజూరు చేయాలని,ఈ సభ సమావేశంలో అధికారులకు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఐఏఎస్, పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు,డిపార్మెంట్ల అధికారులు పాల్గొన్నారు.

# జనక్ ప్రసాద్ పై బి.ఎం.ఎస్ నాయకుల ఆరోపణలను ఖండించిన ఐ.ఎన్.టి.యు.సి

**కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్...**



**సత్తుపల్లి ఫిబ్రవరి 21:** కార్మికపక్షపాతి ఐ.ఎన్.టి.యు.సి నాయకులు జనక్ ప్రసాద్ పై బి ఎం ఎస్ నాయకులు విమర్శించడం సరికాదని దాన్ని మానుకోవాలని ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు సంజీవరెడ్డి , జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ సూచనల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ శుక్రవారం సత్తుపల్లిలో నిర్వహించిన పత్రిక సమావేశంలో మాట్లాడినారు. ఫిబ్రవరి 12 న జరిగిన ఎం.బి.కె.ఎం.ఎస్ సమావేశంలో చివరి రోజున , కేంద్ర బొగ్గు శాఖ మంత్రి వర్యులు జి.కిషన్ రెడ్డి సమక్షంలో సి.ఎం.పి.ఎఫ్ నిధులలో రూ. 1390.25 కోట్లు డి.హెచ్.ఎఫ్.ఎల్ (దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) పెట్టుబడి పెట్టగా 663.58 కోట్లు తిరిగి రాగా రూ . 727.27 నష్టాల పేరుతో తిరిగి చెల్లించకపోవడం దానిలో జరిగిన అవకతవకల గురించి ప్రస్తావిస్తూ బీ.ఎం.ఎస్ లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ మరియు సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రా పై చేసిన అసత్య ఆరోపణలను చేసిన విషయం అన్ని ప్రతికలలో ప్రచురించబడిందని ఆ విషయం తెలుసుకొని మాట్లాడాలని మాధవ నాయక్ కి సూచించారు. 2019 నుండి ఈ రోజు వరకూ కేంద్రం లో అధికారంలో బీజేపీ ప్రభుత్వమే అని ఇన్ని రోజులు ఎందుకు సీబీఐ దర్యాప్తు చేయలేదో కార్మిక లోకానికి తెలియ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థకి రాష్ట్ర ప్రభుత్వం 35 వెల కోట్లు బకాయిలు ఉందని అన్నారని అది పోయిన కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదని తెలుసుకొని మాట్లాడాలి.సింగరేణి సంస్థ లో కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాల గురించి మాట్లాడిన మాధవ నాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనక్ ప్రసాద్ ని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ గా నియమించిన వెంటనే రాష్ట్రం లో ఉన్న 1.25 ( ఒక కోటి 25 లక్షల ) లక్షల మంది కి సంబందించిన 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ వేతనాల పెంపు కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారని రాబోయే అతికొద్ది కాలంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకే కాకుండా రాష్ట్రంలో ఉన్న ఒక కోటి 25 లక్షల మంది వేతనాలు ఆశాజనకంగా పెరుగనున్నట్టు తెలిపారు . దేశంలోనే ఎక్కడా లేని విధంగా సింగరేణిలో లాభాల వాటా నుంచి 5000 రూపాయలు కాంట్రాక్ట్ కార్మికులకు ఇప్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ఐ.ఎన్ .టి.యు.సి జనక్ ప్రసాద్ అని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక సింగరేణి కార్మికుల కోసం అనేక హామీలు నెరవేర్చామని ముఖ్యంగా కోటి రూపాయల ప్రమాద బీమా ,నూతన బొగ్గు గనుల ప్రారంభం,స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు , నూతన నియామకాలు , పెండింగ్ లో ఉన్న వయో పరిమితి పెంపు , నూతన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ , బీసీ లైసెనింగ్ ఆఫీసర్ నియామకం , కాంట్రాక్ట్ కార్మికుల నలభై లక్షల ప్రమాద బీమా ఇతర అనేక హామీలు నెరవేర్చమని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి మరియు సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో కార్మికుల సొంత ఇంటి కల , పెరిక్స్ పై ఆదాయ పన్ను మాఫీ హామీలు నెరవేరుస్తామని ఐఎన్టియుసి యూనియన్ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టీయూసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు .సినాయకులు గౌస్, చెన్నకేశవరావు,తీగల క్రాంతికుమార్, సీతారామరాజు,రామారావు,బాలాజీ, నాగేశ్వంరావు, కోటి, సురేష్,ఐ వి రెడ్డి,చాంద్ , రఫీ , రామచందర్ , యాకూబ్, మోహన్ , మురళి , నాగేందర్ , శ్రీధర్ , బాలకృష్ణ, రాము , ఉపేందర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి కాదనేది గుర్తుకు చేసుకో ..



**నేరేడుచర్ల :**హుజూర్ నగర్ నియోజకవర్గంలో నీవు పోటీ చేసినపుడు నీ మెడకు తెలుగుదేశం కండువాతో ఓట్లడిగిన విషయం గుర్తుంచుకోవాలని నల్గొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఇంజమూరి వెంకటయ్య అన్నారు చంద్రబాబు నాయుడు పట్ల తెలుగుదేశం పార్టీ పట్ల మాట్లాడే తర్వాత జగదీశ్వర్ రెడ్డి కి లేదని బహిరంగ క్షమాపణ చెప్పాలని సంక్షేమానికి మారు పేరు తెలుగుదేశం పార్టీ అని సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ వర్గాల పుణ్యాన గెలిచి నీవేదో ప్రజలకు వరగబెట్టి నట్లు అహం చూపించే ముందు నీ గెలుపు లో రెండు సార్లు వచ్చిన మెజారిటీ ఎంతో ఆత్మపరిశీలన చేసుకో అని, తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సెంటిమెంట్ తో అమాయక ప్రజల బలిదానాలతో అధికారం లోకి వచ్చింది టీఆర్ఎస్ పార్టీ అనీ మానవ జన్మ నవ మాసాలకు ఎట్లనో పార్టీ పెట్టిన నవ మాసాలకే ప్రజా హృదయాల నండి అధికారంలోకి వచ్చింది తెలుగు దేశం పార్టీ అని నేడు దేశంలోనే కీలక పాత్ర పోషించేదే తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు గారని మరొక్క సారి టీడీపీ పట్ల గానీ , చంద్రబాబు నాయుడు పట్ల గానీ వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని పత్రికా ముఖంగా కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పచ్చిపాల వెంకన్న యాదవ్ చందమళ్ళ వెంకన్న గలరు.

# సరిగా లేని చేతి రాత మంచి చదువునివ్వలేదు

**సత్తుపల్లి ఎమ్ వి ఐ శ్రీనివాసరావు**
**కాలిగ్రాఫర్ రమేష్ కు అభినందనలు-**



**సత్తుపల్లి ఫిబ్రవరి 21:**అందమైన చేతిరాతతో అందరి మన్ననలు లభిస్తాయి. మంచిగా లేని చేతిరాత మంచి చదువును ఇవ్వలేదని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో చేతిరాత మెరుగుదలకు శిక్షణ ఇస్తున్న విస్సంపల్లి రమేష్ ఆధ్వర్యంలో స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో గత 12 రోజులుగా చేతిరాత మెరుగుదలకు మెలుకువలునేర్పుతున్నారు. శుక్రవారం విశ్వశాంతి లో జరిగిన ముగింపు కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు ముఖ్యఅతిథిగా రమేష్ ను జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతిరాతను మెరుగుపరుచుకోవడం ద్వారా పరీక్షల్లో మార్కులు పెరగడంతో పాటు జ్ఞాపక శక్తి, ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెరుగుతుందని పేర్కొన్నారు. ఒత్తిడి నుంచి విముక్తి కలుగుతుందన్నారు. చేతిరాత నిపుణులు రమేష్ మాట్లాడుతూ అక్షరాలు అందంగా రాయగలిగితే అందరి మన్ననలు పొందవచ్చని సూచించారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు అధిక మార్కులు పొందవచ్చు అని తెలిపారు. చేతిరాత మెరుగుదలకు మెలకువలు వివరించారు. కొన్ని ముఖ్యమైన అక్షరాలు ప్రాక్టీస్ చేస్తే మిగిలినవి సులభతరం అవుతాయని సూచించారు. కార్యక్రమంలో విశ్వశాంతి యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన

# అన్ని హామీలను అమలు చేయాలి

**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి...**



**హుజూర్నగర్ :**గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో జరిగిన బహిరంగ సభలో ఇచ్చిన డిక్లరేషన్ మేరకు అన్ని హామీలను అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. హుజూర్ నగర్ లో ఆయన బీసీ ముఖ్య నాయకులతో కలిసి పాత్రికే యులతో మాట్లాడుతూ మూడు లక్షల రూపాయల వార్షిక ఆదా యం లోపు ఉన్న బీసీలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామన్నారని, నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఉచిత రుణాలు ఇస్తామన్నారని, బీసీల సంక్షేమం కోసం రానున్న ఐదేళ్లలో లక్ష కోట్లు చేస్తామని చెప్పడం జరిగింది. కానీ ఈ సంవత్సరం బడ్జెట్లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖకు కేవలం 9 వేల కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందని ఎంబీసీ సంక్షేమ శాఖ ఏర్పాటు చేయడమే కాకుండా వాటికి చట్టబద్ధమైన హోదాతో కూడిన జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ కు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అలాగే ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్ మరియు మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ లలో కూడా బీసీల కు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రధానంగా హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు 50 కోట్ల రూపాయలతో అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బీసీ ఐక్య భవనాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు అని, బీసీ యువతకు చిన్న వ్యాపారాలు స్థాపించడానికి మరియు ఉన్నత విద్యను పొందేందుకు పది లక్షల రూపాయల వరకు వడ్డీ లేని మరియు తాకట్టు లేని రుణాలు ఇస్తామన్నారని,నవోదయ విద్యాలయాలతో సమానంగా బీసీలకు ప్రతి మండలంలో ఒక కొత్త గురుకుల పాఠశాల ప్రతి జిల్లాలో ఒక కొత్త డిగ్రీ కళాశాల ప్రారంభిస్తాం అన్నారని, బార్బర్లు, వడ్రంగులు, చాకలి వారు, కుమ్మరులు మరియు స్వర్ణకారులు వంటి చేతివృత్తుల వారికి ఉచితం గా షాపులు నడుపుకోవటానికి స్థలాలను అందిం చడానికి ప్రతి మండలంలో 50 దుకాణాలతో కూడిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ఇస్తామని వాటి వృత్తి బజార్లులుగా ఏర్పాటు చేయడంలో నూతనంగా ఏర్పడబోయే మా ప్రభుత్వ కృషి చేస్తుందని వారు హామీ ఇచ్చి ఉన్నారని కానీ ఇంతవరకు అమలుకు నోచు కోలేదని,పై డిమాం డ్ల సాధనకై బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతా మని, కలసి వచ్చే బీసీ సంఘాల నాయకులతో ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని ఆయన తెలిపారు ఆయన వెంట బీసీ నాయకులు ధూళిపాళ శ్రీనివాస్, చిలకొ రాజు శ్రీను,కొమ్రరాజు వెంకట్,ఇనుగుర్తి వెంకటరమణా చారి,నిగిడాల వీరయ్య,పరికేభరత్,జడొంకన్న, పిల్లుట్ల కనకయ్య, ఉప్పతల శ్రీనివాస్ ఇంకా పలువురు పాల్గొన్నారు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన సోనియా గాంధీ ఫేస్ 3 నూతన కార్యవర్గం





**మేడ్చల్ :** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని డిఆర్ ఎస్ రావు నగర్ డివిజన్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మర్యాద పూర్వకంగా కలిసిన సోనియా గాంధీ ఫేస్ 3 నూతన కార్యవర్గం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాతో సత్కరించారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాలనీల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, నూతన అధ్యక్షులు నల్లోల కనకయ్య మరియు కార్యదర్శి మాదాసు చంద్రం కోశాధికారి చరక వెంక టేష్ ఉపాధ్యక్షులు ఆకుల సంతోష్ సంయుక్త కార్యదర్శి వి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక దిబ్బలో మహిళ మృతి దేహం కలకలం



**శ్రీకాళహస్తి మండలం:** శ్రీకాళహస్తి తిరుపతి జిల్లా. ఇసుకలో మృతదేహం కలకలం శ్రీకాళహస్తి లోని రాజీవ్ నగర్ కాలనీలో ఘటన. బహిర్భూమికి వెళ్లిన మహిళలకు శాలువా కంట పడగా ఇసుక తీయగా మనిషి కాలు గుర్తించి పోలీసులకు సమాచారం. శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి ఆధ్వర్యంలో సిఐ తిమ్మయ్య ఎస్సై ఈశ్వరయ్య మృత దేహాన్ని వెలికితీతపోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.ఎవరు, ఎందుకు మృతదేహాన్ని పూడ్చిపెట్టారు .అన్న కోణంలో పోలీసులు విచారణ.

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ



**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 21:** మెదక్ జిల్లా చేగుంట మండలం అనంతసాగర్ ప్రాథమికొన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఫర్జానా మేడం ఆధ్వర్యంలోఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఉదయం తరగతులు బోధిస్తూ పాఠశాల నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని,డి ఈ ఓ గా మహేందర్,ఎం ఈ ఓ గా శివప్రసాద్, హెచ్ ఎం గా విష్ణు వర్ధన్, ఉపాధ్యాయులుగా వైష్ణవి, భవాని, మేనక,నందిని, శ్రావ్య,శృతి, ప్రవీణ్ , అఖిల్,వంశి,మధు, అవినాష్ ,లు బాధ్యతలు నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ , బాల పోచయ్య ,జ్యోతి, రాఘవేంద్ర ప్రసాద్ ,రంజిత్ పాల్గొన్నారు.

## మిత్రమా నువ్వు ఈలోకం లో లేవు అనే బాధను మరువలేకపోతున్నాం

### మిత్రుని కుటుంబనికి ఆర్థిక సహాయం అందించిన చిన్న నాటి మిత్రులు



**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 21:** మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని చందాయి పేట్ గ్రామానికి చెందిన ఎర్ర శ్రీనివాస్ మక్కారాజు పేట్ ప్రభుత్వ పాఠశాల లో (సి అర్ పి ) గా పని చేసే వాడు, గత కొన్ని రోజుల క్రితం బైక్ డికొని ఇద్దరు మృతి చెందిన సంఘటన లో తమ మిత్రుడు ఎర్ర శ్రీనివాస్ చనిపోయారు అనే విషయం తెలుసుకొని, 1999-2000 ఎస్ ఎస్ సి మిత్ర బృందం వారి సగృహం లోవారి కుటుంబన్ని పరమాశించి , ఫోటో కి దండ వెసి నివాళు లు అర్పించారు, అనంతరం వారి తోచిన సాయం 20 వెల రూపాయలు నగదు ను వారి కుటుంబానికి ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమం లో శిలా బాలేష్, కుమార స్వామి గౌడ్, రమేష్, తుమ్మ మధు , తాలూకా ఎల్లయ్య,దుబాశి భాస్కర్,సూర్య ప్రకాష్ అచంపేట్ స్వామి,బాలమళ్ళ తదితరులు పాల్గొన్నారు.

# కీసర గుట్ట బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ





**మేడ్చల్ కీసర :** మేడ్చల్ జిల్లా కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ దేవాలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని శుక్రవారం నాడు ఆయన నివా సంలో కలిసి ఆహ్వానించారు. ముఖ్యమంత్రిని కలిసిన కీసర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందాడి అంజి రెడ్డి పౌండర్ ట్రస్ట్ సభ్యులు తటాకం రమేష్ శర్మ మరియు తటాకం ఉమాపతిశర్మ. మరియు తటాకం వెంకటేష్ శర్మ. అందజేయడం జరిగినది ఇందులో పాల్గొన్న దేవాలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు జూ పల్లి సాయిలు.మొరుగు ముత్యాలు మరియు నల్ల మధు సూదన్ రెడ్డి. రెడ్డబోయిన ప్రవీణ్ ముదిరాజ్. మరియు కందాడి రాజిరెడ్డి.శ్యామల అమరేందర్.దుండిగళ్ళ దుర్గా ప్రసాద్ గౌడ్ నల్లోల కుమార్.సగ్గు అనిత.రాపోలు శంకరయ్య. పాముకుంట ప్రభాకర్ గౌడ్. కృష్ణా రెడ్డి మరియు కీసర మాజీ ఉప సర్పంచ్ తటాకం లక్ష్మణ్శర్మ. మరియు యువ నాయకులు భానుశర్మ పాల్గొన్నారు.

# మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా శ్రీకాళహస్తి డిగ్రీ కాలేజ్ లో





**శ్రీకాళహస్తి మండలం:** ఈరోజు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ను ఎస్వీ ఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల శ్రీ కాళహస్తి నందు ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్య క్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా కళాశాల ప్రిన్సిపల్ గారైన డాక్టర్ ఎం నాగరాజు నాయుడు గారు విచ్చేసి అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం గురించి మాట్లాడుతూ అది ఎలా ప్రసిద్ధి చెందినది జరుపుకోవడానికి గల కారణాలు మరియు తెలుగు భాష గొప్పదనాన్ని గూర్చి వివరించి కొంతమంది కవులు కళాకారులు సాహితీవేత్తలను పరిచయం చేస్తూ ఉదాహరణలతో సహా వివరించడం జరిగింది. అదేవిధంగా తెలుగు శాఖ అధ్యక్షు లు అయిన సంక్రాంతి రాజేంద్రుడు మాట్లాడుతూ భాష అమ్మ నోటి నుండి వెలువడే పదాలతో సుసంపన్నం అవుతుందని, అమ్మ మాటను శిశువు అనుకరిస్తాడని, అనుభవిస్తాడని, ఆనంది స్తాడని మరియు జత కలిపి కొనసాగిస్తాడని అమ్మని ప్రేమించి రక్షించినట్లే తెలుగు భాషను కూడా ఈ తరం రక్షించుకోవాలని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ నరసింహ సార్ గారు మాట్లాడు తూ భాషలో సత్తువ ,శక్తి ఉండాలని మాతృభాషకి ఆ శక్తి సామర్థ్యాలు ఉంటాయని తెలియజేశారు. ఆంగ్ల అధ్యాపకురాలు సుభాషిని మేడం పరభాషలకు స్వీయ భాషలకు ఉన్న తేడాలను ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పరంధామయ్య బాపనయ్య మునయ్య గంగారాం సార్ రుద్రమ దేవి సునీత మేడం వెంకటేశ్వర్లు వెంకటనారాయణ సురేష్ సుధీర్ కిరణ్ కుమార్ రమేష్ సాయి వెంకటేష రఘు సారు మొదలైన అధ్యాపకులందరూ ఉత్సాహంగా పాల్గొని, ప్రసంగించారు విద్యార్థులు చాలా శ్రద్ధగా విని నోట్స్ రాసు కోవడం అలాగే వ్యాసరచన పోటీలలో వకృత్వపోటీలలో బహుమతులు గెలుచు కొని సంతోషంగా కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు...

### ఏర్పేడు మండలంలో ప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ర్యాలీ......





**ఏర్పేడు మండలం:** బాల్య వివాహాలను నిరోధిం చేందుకు ఏర్పేడులో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించింది.బాల్య వివాహాలు చట్టరీత్యా నేరంకో-ఆర్డినేటర్ శిరీష.ఏర్పేడు ఫిబ్రవరి 21 .బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పేడు మండల కో-ఆర్డినేటర్ శిరీష తెలిపారు. శుక్రవారం మండలంలోని బండారుపల్లి నందు బాల్య వివాహాల నిర్మూలనకై ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.యస్.ఐ హబీబ్ ఉల్లా గారు పాల్గొని బాల్య వివాహాల దుష్పరిణామాలు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.బాల్య వివాహాల ప్రభావాలు, మానసిక మరియు శారీరక ఆరోగ్యంపై వాటి ప్రభావం, విద్యాభ్యాసానికి కలిగే ఆటంకాలు మొదలైన విషయాల గురించి వివరించారు. అలాగే, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం మరియు పిల్లలు ఎదుర్కొనే ప్రమాదాలపై విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తాయని, ఆర్థిక, మానసిక ఒత్తిడిని కలిగిస్తాయని చెప్పారు. సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు ఓపెన్ చేయకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని సూచించారు.ఏర్పేడు మండల కో-ఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తిలో శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం రోజున జరిగే వివాహాలలో బాల్యవివాహాలు జరగకుండా నియంత్రించాలన్నారు.బందరు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాలపై ర్యాలీ, సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ర్యాలీలో బాల్యవివాహాలకు సంబంధించిన నినాదాలు చేస్తూ పురవీధులలో తిరిగి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అవగాహన కల్పించామన్నారు. పిల్లలందరూ బాగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుంది అని తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, 100, 112 కి గాని టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. హెచ్ యమ్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ ప్రగతి సంస్థ గత 25 సంవత్సరాలుగా బాల్య వివాహాల నిర్మూలనకై ప్రతి సంవత్సరం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ ఎప్పటికప్పుడు బాల్య వివాహాల నిర్మూలనకై పనిచేస్తుందన్నారు.పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల ఎవరు కూడా బాల్యవాహాలకు గురి కాకూడదు అని, అందరూ బడిలో ఉండి చదువుకొని అభివృద్ధి లోకి రావాలని ఈ బాల్య వివాహ భూతాన్ని తరిమికొట్టాలన్నారు. యం.యస్.కే నిహారిక మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాలలో బాల్యవివాహాలు జరగకుండా కృషి చేస్తున్నామని బడికి రాని పిల్లలను బడిలో ఉంచి బాల్యవివాహాలు జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. టీచర్స్ మాట్లాడుతూ మా పాఠశాల పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉంటే వెంటనే స్పందించి నిలుపుదలకు కృషి చేస్తామని తెలిపారు. ప్రగతి సంస్థ ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ మంజుష పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏర్పుడు సి ఓ మురగయ్య , సిఓ వెంకటేష్, పాఠశాల అధ్యాపక బృందం, అంగన్వాడీ టీచర్ బత్తెమ్మ పాల్గొన్నారు.

# మార్చి 23 న సత్తుపల్లి ఎమ్మెల్యే చేత భగత్ సింగ్ విగ్రహం ప్రారంభోత్సవం



**సత్తుపల్లి ఫిబ్రవరి 21:** భారతమాత ముద్దు బిడ్డ యువకిశోరం విప్లవయోధుడు స్వతంత్ర సమరయోధుడు దేశం కోసం దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణాలను తృణపాయంగా అర్పించి ఉరితాడును ముద్దాడిన మహోన్నత యోధుడు తన ప్రాణం కంటే దేశమే ముఖ్యమని బ్రిటీష్ పాలకులు క్షమాభిక్ష అడిగితే ఉరి తీయకుండా ఆపుతా మని రాయబారం పంపినా బ్రిటిష్ వాడు పెట్టే ప్రాణం భిక్ష తనకు అవసరం లేదని తను మరణిస్తే నాలాంటి భగత్ సింగ్ లు వేలాదిమంది ఈ భారతదేశంలో జన్మించి దేశ స్వాతంత్రం కోసం పోరాడుతారని తన మరణంతో ఈ దేశానికి స్వాతంత్రం సిద్ధిస్తుందని తన ప్రాణం పోయినా పర్వాలేదని ప్రాణాలను లెక్క చేయకుండా దేశం కోసం ప్రాణాలర్పించిన మహోన్నత విరోచి త విప్లవ యోధుడు భగత్ సింగ్ విగ్రహాన్ని సత్తుపల్లిలో మున్సి పాలిటీ ఆఫీసు ఎదురుగా ఏర్పాటు చేయటానికి స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద మరియు ఇతర పెద్దలు భూమి పూజ కార్యక్రమం చేసియున్నారు ఆ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ది 23. 03. 2025 వ తేదీన ఆ మహనీయుడు విగ్రహాన్ని స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు ఇతర యోధాను యోధులతో ప్రారంభించబడుతుంది అని చెప్పటానికి సంతోషిస్తున్నాం అని అన్నారు.కావున ఇట్టి కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తమవంతుగా సహకరించి జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని దండు ఆదినారాయణ ,భగత్ సింగ్ విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సత్తుపల్లి తెలిపారు..

# మోడల్ స్కూల్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు






**తిరుమలగిరి:** తేదీ 21 2 2025 శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రం అనంతారంలోని మోడల్ స్కూల్ లో శుక్రవారం ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ మరియు వీడ్కోలు సమావేశపు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఇట్టమల్ల శాంతయ్య హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకుని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని, అలాగే పోటీ ప్రపంచంలో విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే చదివిన చదువుకు సార్ధకత ఉంటుందన్నారు.అదేవిధంగా సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్‌గా బాధ్యత తీసుకున్న ఐదు నెలల్లోనే పాఠశాలను ఎంతో అభివృద్ధి చేశారని, గతంలో ఎప్పుడూ ఇలా లేదని, వారి సాధ్యంలో విద్యా ర్థులు బాగా చదివి వారికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ప్రిన్సిపాల్ పెద్దకోలా సంజీవ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో మంచి హోదా గుర్తింపు రావాలంటే చదువే శరణ్యమని చదువే జీవితానికి మంచి విలువ అని అన్నారు. తిరుమలగిరి మండలం లో కళాశాల 2013 లో స్థాపించిన నాటి నుండి నేటి వరకు అత్యుత్తమ ఫలితాలతో ఒక తిరుగులేని శక్తిగా పేరొందుతున్నారు. అదేవిధంగా విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలను జిల్లా స్థాయిలో నిలబెట్టాలని కోరారు. అనంతరం ఇంటర్ మొదటి మరియు ద్వితీయ సంవత్సర మరియు తొమ్మిది, పదవ తరగతుల విద్యార్థిని విద్యార్థులు కళాశాలలో తమ అను భవాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకు న్నాయి.

ఈ కార్య క్రమంలో అధ్యాపకులు వైస్ ప్రిన్సిపల్ క్రాంతి కిరణ్,జమీల బేగం, వనిత రెడ్డి,మోహన్, సంగీత,స్వాతి, ఇందిర, ఎస్ కే. చాంద్‌పాషా, సురేష్ కుమార్,భరతా చారి,జగన్‌నాయక్, నర్సయ్య,మధుకర్,ప్రభాకర్,రాజు,చాంద్‌పాషా, లక్ష్మయ్య, నస్రత

# శుభ్ మన్ గిల్, సారా తెండూల్కర్ లో ఎవరు పెద్ద..? ఈ షాకింగ్ నిజాలు తెలుసా..?

టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్ శుభ్ మన్ గిల్, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కూతురు సారాల ప్రేమాయణంపై ఎప్పట్నించో వార్తలు వస్తున్నాయి. గత నాలుగేళ్లుగా వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని సోషల్ మీడియా కోడై కూస్తోంది. అయితే ఆ ప్రేమ వార్తల గురించి అటు గిల్ గాని, ఇటు సారా గాని ఇప్పటివరకు స్పందించలేదు. వీరిద్దరూ సోషల్ మీడియాలో ఒకరినొకరు ఫాలో కావటం, ఒకరి పోస్టులకు మరొకరు కామెంట్స్ పెడుతుండడంతో ఎప్పటికప్పుడు వీరి రిలేషన్ షిప్‌పై వార్తలు వస్తూనే ఉన్నాయి. అయితే వీరిద్దరి గురించి అనేక విషయాలు ఇక్కడ తెలుసుకుందాం..శుభ్ మన్ గిల్ టీమ్ ఇండియాలో కీలక ఆటగాడు. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో సెంచరీ బాది ఒంటి చేత్తో మ్యాచ్ గెలిపించాడు. ప్రస్తుతం వన్డే టీమ్ కు వైస్ కెప్టెన్



గా ఉన్నాడు గిల్. గుజరాత్ టైటాన్స్ టీమ్ కు కెప్టెన్ గానూ ఉన్నాడు. పంజాబ్ కు చెందిన గిల్.. పంజాబ్ డొమెస్టిక్ టీమ్ లో సభ్యుడిగా ఉన్నాడు. ఇక సారా టెండూల్కర్ మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కూతురు. ఎప్పుడూ సామాజిక మాధ్యమాల్లో యాక్టివ్ గా ఉంటుంది సారా.

శుభ్ మన్ గిల్ సెప్టెంబర్ 18, 1999లో జన్మించాడు. ప్రస్తుతం అతనికి 25ఏళ్లు ఉన్నాయి. ఇక సారా టెండూల్కర్ అక్టోబర్ 12, 1997లో జన్మించింది. ఈమె ప్రస్తుత వయసు 27 ఏళ్లు. అంటే గిల్ కంటే సారా దాదాపు సంవత్సరం పెద్ద అన్నమాట. ఇక చదువు విషయానికొస్తే.. పంజాబ్ మోహాలీలోని మానవ్ మంగల్ స్మార్ట్ స్కూల్ లో గిల్ టెన్త్ పూర్తి చేశాడు. ఆ తర్వాత అండర్-19 జట్టులో చోటు సంపాదించాక స్టడీస్ పక్కన పెట్టాడు. ఇక సారా తన స్కూల్ లైఫ్ మొత్తం ధీరుభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్, ముంబయిలో పూర్తయింది. పై చదువులకోసం ఆమె లండన్ వెళ్లింది. క్లినికల్ అండ్ పబ్లిక్ హెల్త్ న్యూట్రిషన్ లో మాస్టర్స్ చేసింది.

# బంగ్లాపై బంపర్ విక్టరీ.. కేఎల్ రాహుల్‌కు అరుదైన అవార్డు

ఛాంపియన్స్ ట్రోఫీ-2025 జర్నీని గ్రాండ్‌గా స్టార్ట్ చేసింది టీమిండియా. తొలి పోరులో బంగ్లాదేశ్‌ను 6 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది. పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు ముందు ఈ విజయం టీమ్‌కు చాలా బూస్ట్ ఇస్తుందనే చెప్పాలి. బంగ్లాతో పోరులో భారత్ అన్ని విభాగాల్లోనూ అదరగొట్టడం శుభపరిణామమనే చెప్పాలి. అన్నింటికంటే కేఎల్ రాహుల్ టచ్‌లోకి రావడం మిడిలార్డర్‌కు గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. అటు కీపింగ్‌లో క్యాచులతో మెరవడమే గాక బ్యాటింగ్‌లోనూ విలువైన రన్స్ జోడించి సత్తా చాటాడు రాహుల్. అందుకే అతడికి అరుదైన గౌరవం దక్కింది.పాత సంప్రదాయాన్ని మళ్లీ మొదలుపెట్టింది టీమిండియా. వన్డే ప్రపంచ కప్-2023, టీ20 వరల్డ్ కప్-2024 టైమ్‌లో బెస్ట్ ఫీల్డర్ మెడల్స్ అందజేస్తూ ఆటగాళ్లలో జోష్ నింపింది బీసీసీఐ. ఇప్పుడే ఇదే ఆనవాయితీని తాజా ఛాంపియన్స్ ట్రోఫీ-2025లోనూ



కొనసాగిస్తోంది. ఈ టోర్నీలో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో క్వాలిటీ ఫీల్డింగ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చిన ప్లేయర్‌కు కోచ్ టి దిలీప్ మెడల్ అందించారు. విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్‌తో పాటు శుబ్‌మన్ గిల్ రేసులో నిలిచారు. అందులో రాహుల్ ఈ అవార్డును గెలుచుకున్నాడు.బిగ్ స్క్రీన్‌పై రాహుల్!ఎప్పటిలాగే బెస్ట్ ఫీల్డర్ ఎవరనే విషయాన్ని కాస్త వినూత్నంగా ప్రకటించింది బీసీసీఐ. దుబాయ్ స్టేడియంలోని బిగ్ స్క్రీన్ మీద కేఎల్ రాహుల్ ఫొటోను ప్రదర్శించి ఆశ్చర్యపరిచింది. దీంతో అతడికి ఇతర ఆటగాళ్లు అభినందనలు తెలియజేశారు. రాహుల్‌కు మెడల్ అందించాడు రవీంద్ర జడేజా. ఈ సమయంలో ఫీల్డింగ్ కోచ్ దిలీప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అద్భుతంగా ఫీల్డింగ్ చేశారు.. డోమ్ లైట్ల వెలుతురులో క్యాచులు అందుకోవడం చాలా కష్టమని అన్నాడు. వికెట్ల వెనుక కీపింగ్ చేయడం ఎప్పుడూ చాలెంజింగ్ విషయమని.. రాహుల్ లెగ్‌సైడ్ డైవింగ్ చేస్తూ చాలా బాగా మెచ్చుకున్నాడు దిలీప్.

# రాహుల్ వల్ల తిట్లు తింటున్న హార్దిక్.. అసలు తప్పు అతడిదే

ఛాంపియన్స్ ట్రోఫీ ప్రయాణాన్ని ఘనంగా ఆరంభించింది టీమిండియా. బంగ్లాదేశ్‌తో దుబాయ్ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది రోహిత్ సేన. బ్యాటింగ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ దగ్గర నుంచి వైస్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్, స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్ వరకు రాణించడం.. బౌలింగ్‌లో వెటరన్ పేసర్ మహ్మద్ షమి, స్పిన్నర్ అక్షర్ పటేల్ అదరగొట్టడంతో వార్‌ను వన్ సైడ్ చేసేసింది మెన్ ఇన్ బ్లూ. అయితే రాహుల్ చేసిన ఒక పని వల్ల ఇప్పుడంతా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను విమర్శిస్తున్నారు. బుద్ధి తెచ్చుకో అంటూ చేయని తప్పుకు అతడ్ని ట్రోల్ చేస్తున్నారు. అసలేం జరిగిందో ఇప్పుడు చూద్దాం..రాహుల్ త్యాగం!బంగ్లాతో మ్యాచ్‌లో గిల్ (101 నాటౌట్) సెంచరీతో చెలరేగాడు. అయితే ఒక దశలో అతడు శతకం మార్క్‌ను అందుకుంటాడా? లేదా? అనేది అనుమానంగా మారింది. భారత్ విజయానికి చేరువవడం, చేయాల్సిన పరుగులు తక్కువే ఉండటం, అవతల



ఎండ్‌లో క్రీజులో ఉన్న కేఎల్ రాహుల్ (41 నాటౌట్) మంచి ఊపులో ఉండటంతో మూడంకెల మార్క్ చేరుకోవడం కష్టమే అనిపించింది. కానీ రాహుల్ హాఫ్ సెంచరీని త్యాగం చేసి గిల్ కోసం నెమ్మదిగా ఆడాడు. అతడికి ఎక్కువగా స్ట్రైకింగ్ ఇచ్చాడు. ఇప్పుడు ఇదే విషయం హార్దిక్‌ను చిక్కుల్లో పడేసింది. అప్పట్లో తిలక్ వర్మ హాఫ్ సెంచరీని చేరుకోకుండా పాండ్యా అడ్డుకున్న తీరును ఇప్పుడు నెటిజన్స్ గుర్తుచేస్తున్నారు.అస్సలు పట్టించుకోడు!వెస్టిండీస్‌తో 2023లో జరిగిన టీ20 సిరీస్‌లో భారత్ గెలిచింది. ఆ సిరీస్‌లోని ఓ మ్యాచ్‌లో తిలక్ వర్మ (49 నాటౌట్) హాఫ్ సెంచరీకి ఒక్క పరుగు దూరంలో ఆగిపోయాడు. పాండ్యా (20 నాటౌట్) ఆఖర్లో సిక్స్ కొట్టి ఇన్నింగ్స్‌ను ముగించాడు. ఇంకా రెండు ఓవర్లు మిగిలి ఉన్నా తిలక్‌కు స్ట్రైక్ ఇవ్వకుండా పాండ్యా సిక్స్ కొట్టడంతో అంతా షాక్ అయ్యారు. అందుకే ఇప్పుడు అతడి తప్పిదాన్ని నెటిజన్స్ మళ్లీ గుర్తుచేస్తున్నారు. నిన్నటి మ్యాచ్‌లో రాహుల్ ప్లేస్‌లో పాండ్యా ఉండి ఉంటే పరిస్థితి విభిన్నంగా ఉండేదని కామెంట్స్ చేస్తున్నారు. అతడు అవతలి బ్యాటర్ గురించి పట్టించుకోడని దుయ్యబడుతున్నారు.

# ఆ నరకం నుంచి బయటపడ్డా.. చాహల్ భార్య సంచలన పోస్ట్

టీమిండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ దంపతులు విడిపోతున్నారంటూ గత కొన్నాళ్లుగా జోరుగా పుకార్లు వస్తున్నాయి. ఇద్దరూ సోషల్ మీడియాలో ఒకర్నొకరు అన్‌ఫాలో చేయడం, ఫొటోలు డిలీట్ చేయడం, బయట పార్టీల్లోనూ కలసి కనిపించకపోవడంతో డివోర్స్ తీసుకుంటున్నారనే రూమర్స్‌కు మరింత బలం చేకూరింది. తాజాగా వీరికి విడాకులు మంజూరైనట్లు సమాచారం. ఈ మేరకు ముంబైలోని ఫ్యామిలీ కోర్టు తీర్పు వెలువరించిందని నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ తరుణంలో తాజాగా ధనశ్రీ పెట్టి ఓ పోస్ట్ డివోర్స్ వార్తలను బలపర్చేలా ఉంది. ఆ నరకం నుంచి విముక్తి లభించిందంటూ ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో రాసుకొచ్చింది.

దేవుడు మార్చేస్తాడు!'మనం పడే బాధలు, ఎదుర్కొనే సవాళ్లు, పరీక్షలను కొంతకాలం అనంతరం ఆ దేవుడు ఆశీర్వాదాలుగా మార్చేస్తాడు. ఏదైనా విషయంలో ఒత్తిడి, ఆందోళన చెందితే.. తప్పకుండా మరో చాన్స్ ఉందన్న విషయాన్ని గుర్తుంచుకోండి. బాధలను మర్చిపోండి. దేవుడ్ని ప్రార్థిస్తూ ఉండండి. భగవంతుడి మీద మీకున్న నమ్మకమే మీకంతా శుభం జరిగేలా చేస్తుంది' అని ధనశ్రీ ఇన్‌స్టా పోస్ట్‌లో రాసుకొచ్చింది. ఒత్తిడి అనుభవించడం దగ్గర నుంచి దాన్ని దేవుడు ఆశీర్వాదంగా మలచడం వరకు అనే అర్థం వచ్చేలా ఆమె క్యాప్షన్ కూడా



రాసుకొచ్చింది.45 నిమిషాల పాటు కౌన్సెలింగ్!విడాకుల వార్తల నేపథ్యంలో చాహల్ కూడా సోషల్ మీడియాలో ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టాడు. 'ఆ భగవంతుడు నన్ను లెక్కలేనన్ని సార్లు కాపాడాడు. సంక్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు నేను గుర్తించేలోపే అందులో నుంచి నన్ను బయటపడేశాడు. ఎప్పుడూ నాకు రక్షణగా ఉన్న దేవుడుకి కృతజ్ఞతలు' అని చాహల్ రాసుకొచ్చాడు. దీంతో డివోర్స్ మంజూరైనట్లు వస్తున్న న్యూస్ నిజమేనని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు. కాగా, విడాకుల కేసుపై ముంబై కోర్టులో గురువారం తుది విచారణ జరిగిందని తెలుస్తోంది. దీనికి చాహల్-ధనశ్రీ హాజరయ్యారని సమాచారం. 45 నిమిషాల పాటు కౌన్సెలింగ్ సెషన్ జరిగిందని, అయినా విడిపోవడానికి డిసైడ్ అవడంతో కోర్టు విడాకులు మంజూరు చేసిందని వినిపిస్తోంది.

# రంజీ ట్రోఫీలో కేరళ సంచలనం.. 68 ఏళ్లలో ఇదే తొలిసారి




రంజీ ట్రోఫీ 2024-25లో కేరళ సంచలనం సృష్టించింది. 68 ఏళ్లలో తొలిసారి రంజీ ట్రోఫీ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది కేరళ. ఫేవరెట్లలో ఒకటైన గుజరాత్ టీమ్‌తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో కేరళ 2 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని సాధించి ఫైనల్స్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన కేరళ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 457 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 455 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన కేరళ 4 వికెట్లకు 114 పరుగులు చేసింది.కేరళ-గుజరాత్ మ్యాచ్‌లో రిజల్ట్ రావడం అసాధ్యంగా మారడంతో రూల్స్ కీలకంగా మారాయి. రంజీల్లో మ్యాచ్ డ్రాగా ముగిసిన పక్షంలో మొదటి ఇన్నింగ్స్‌లో లీడ్ సాధించిన టీమ్‌ను విన్నర్‌గా అనౌన్స్ చేస్తారు. తాజా మ్యాచ్‌లో ఫలితం కష్టమవడంతో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 2 పరుగులతో ఆధిక్యంలో ఉన్న కేరళను విజేతగా ప్రకటించారు. 68 ఏళ్ల కింద రంజీల్లో ఎంట్రీ ఇచ్చిన కేరళ జట్టు.. టోర్నీ తుదిపోరుకు అర్హత సాధించడం ఇదే ఫస్ట్ టైమ్ అని చెప్పాలి. రంజీ ట్రోఫీ హిస్టరీలో ఒక జట్టు 2 పరుగుల స్వల్ప తేడాతో ఫైనల్‌కు చేరుకోవడం కూడా ఇదే మొదటిసారి. అలా ఎన్నో ఊహకందని ఫీట్లకు ఈ మ్యాచ్ వేదికగా నిలిచింది. మరోవైపు రెండో సెమీస్‌లో ముంబైకి షాకిచ్చిన విదర్భ.. ఫైనల్స్‌లో కేరళతో అమీతుమీ తేల్చుకోనుంది. మరి.. ఈ రెండు జట్లలో ఎవరు చాంపియన్‌గా చూడాలి.

# అక్షర్‌కు రోహిత్ బంపరాఫర్.. మొత్తానికి తప్పు సరిదిద్దుకున్నాడు

ఛాంపియన్స్ ట్రోఫీని టీమిండియా గ్రాండ్‌గా స్టార్ట్ చేసింది. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. 228 పరుగుల టార్గెట్‌ను మరో 21 బంతులు ఉండగానే ఛేజ్ చేసేసింది. అటు బౌలర్లు, ఇటు బ్యాటర్లు కలసికట్టుగా రాణించడం, ఆరంభ మ్యాచ్‌లో గెలుపుతో అంతా సంబురాలు చేసుకుం టున్నారు. ఇదే జోరులో ఇతర మ్యాచుల్లోనూ నెగ్గి సెమీస్‌కు దూసుకెళ్లాలని కోరుకుంటున్నారు. ఈ తరుణంలో స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు బంపరాఫర్ ఇచ్చాడు సారథి రోహిత్. దాని



గురించి ఇప్పుడు తెలుసుకుందాం..డిన్నర్‌కు రెడీ!బంగ్లాతో మ్యాచ్‌లో రోహిత్ ఓ గోల్డెన్ చాన్స్ మిస్ చేశాడు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో సులువైన క్యాచ్‌ను అతడు జారవిడిచాడు. అప్పటికే వరుసగా రెండు బంతుల్లో రెండు వికెట్లు పడగొట్టిన అక్షర్.. హిట్‌మ్యాన్ వల్ల తృటిలో హ్యాట్రిక్ అవకాశం కోల్పోయాడు. దీంతో మ్యాచ్ తర్వాత అతడికి సారీ చెప్పాడు. అంతేకాదు.. అక్షర్‌కు డిన్నర్ ఆఫర్ చేశాడు రోహిత్. 'అది ఈజీ క్యాచ్. దాన్ని పట్టుకోవాల్సింది. స్లిప్స్‌లో రెడీగా ఉన్నా. కానీ చాన్స్ మిస్ అయింది. హ్యాట్రిక్ దూరం చేసినందుకు అక్షర్‌కు క్షమాపణలు చెబుతున్నా. అతడ్ని డిన్నర్‌కు తీసుకెళ్తా' అని రోహిత్ చెప్పుకొచ్చాడు. కాగా, బంగ్లాతో మ్యాచ్‌లో 9 ఓవర్లు వేసిన అక్షర్ పటేల్ 2 వికెట్లు తీశాడు. బంతితో ఆకట్టుకున్నా బ్యాట్‌తో మాత్రం ఫెయిల్ అయ్యాడు. 12 బంతుల్లో 8 పరుగులు చేసి ఔట్ అయ్యాడు.

# స్టాక్ మార్కెట్లకు మళ్లీ నష్టాలే.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..

గురువారం అమెరికా మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. ఆ ప్రభావం దేశీయ సూచీలపై పడింది. ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సూచీలు ఆద్యంతం నష్టాల్లోనే కదలాడాయి. ముఖ్యంగా ఆటోమొబైల్ రంగం సూచీల పతనానికి కారణమైంది. ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సూచీలు క్రమంగా నష్టాల్లోకి జారుకుని ఏ దశలోనూ కోలుకోలేదు.గురువారం అమెరికా మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. ఆ ప్రభావం దేశీయ సూచీలపై పడింది. ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సూచీలు ఆద్యంతం నష్టాల్లోనే కదలాడాయి. ముఖ్యంగా ఆటోమొబైల్ రంగం సూచీల పతనానికి కారణమైంది. ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సూచీలు క్రమంగా నష్టాల్లోకి జారుకుని ఏ దశలోనూ కోలుకోలేదు. చివరకు నష్టాలతోనే రోజును ముగించాయి. సెన్సెక్స్ 400 పాయింట్లకు పైగా




కోల్పోయింది. నిఫ్టీ మళ్లీ 22, 800 దిగువకు పడిపోయింది. గురువారం ముగింపు (75, 735)తో పోల్చుకుంటే శుక్రవారం ఉదయం 100 పాయింట్లకు పైగా నష్టంతో రోజును ప్రారంభించిన సెన్సెక్స్ ఆ తర్వాత మరింతగా నష్టాల్లోకి జారుకుంది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. ఒకదశలో సెన్సెక్స్ 600 పాయింట్లకు పైగా కోల్పోయి 75, 112 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. చివరకు 424 పాయింట్ల నష్టంతో 75, 311 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 117 పాయింట్ల నష్టంతో 22, 795 వద్ద స్థిరపడింది.సెన్సెక్స్‌లో జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, ఎల్ అండ్ టీ టెక్నాలజీస్, నాల్కో, పీబీ ఫిన్‌టెక్ షేర్లు లాభాలను ఆర్జించాయి. సయంట్, ఎమ్ అండ్ ఎమ్, గోద్రేజ్ ప్రాపర్టీస్, బయోకాన్ షేర్లు నష్టాలను చవిచూశాయి. కాగా, భారీ నష్టాలను చవిచూస్తున్న స్మాల్, మిడ్ క్యాప్ ఇండెక్స్‌లు గురువారం కూడా నష్టపోయింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ ఏకంగా 677 పాయింట్లు కోల్పోయింది. బ్యాంక్ నిఫ్టీ 353 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.71గా ఉంది.

# భారత్‌లో గూగుల్ విక్రయ కేంద్రాలు

**న్యూఢిల్లీ:** అమెరికన్ టెక్నాలజీ దిగ్గజం గూగుల్ సైతం యాపిల్ బాటను అనుసరిస్తోంది. భారత్‌లో గూగుల్ తన రిటైల్ విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో ఉంది. తొలుత ఢిల్లీ, ముంబై, బెంగళూరు నగరాలను ఎంచుకునే అవకాశాలున్నాయని తెలిసింది. తొలి స్టోర్




కనీసం 15,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనుందని, మరో ఆరు నెలల్లో ఇది ప్రారంభం కావచ్చని సమాచారం. రిటైల్ స్టోర్ల ద్వారా కంపెనీ పిక్సెల్ ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, ఇయర్‌బడ్స్‌తో పాటు పలు టెక్ ఉత్పత్తులను విక్రయించనుంది. ప్రస్తుతం గూగుల్ కేవలం 5 స్టోర్లను నిర్వహిస్తోంది. అవన్నీ అమెరికాలోనే ఉన్నాయి. యూఎస్ తర్వాత స్టోర్ల ఏర్పాటుకు గూగుల్ భారత్‌నే ఎంచుకోవడం విశేషం. గూగుల్‌కు అతిపెద్ద, కీలక మార్కెట్లలో భారత్ ఒకటి. మన దేశంలో సాంకేతిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, నైపుణ్య శిక్షణ తదితర కార్యక్రమాల కంపెనీల ఇప్పటికే 1,000 కోట్ల ప్రకటించింది.

# ఎమర్జెన్సీ ఓటీటీలో ఎప్పుడంటే..

కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ‘ఎమర్జెన్సీ’ పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రం ఎట్టకేలకు జనవరి 17న ప్రేక్షకుల ముందుకొచ్చింది. త్వరలో ఈ సినిమా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుందని కంగనా ప్రకటించారు.

కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ‘ఎమర్జెన్సీ’ పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రం ఎట్టకేలకు జనవరి 17న ప్రేక్షకుల ముందుకొచ్చింది. అయితే ఈ చిత్రం మిశ్రమ స్పందనతో సరిపెట్టుకుంది. త్వరలో ఈ సినిమా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుందని కంగనా తాజాగా ప్రకటించారు. ఇన్‌స్టా




వేదికగా ‘ఎమర్జెన్సీ’ ఓటీటీ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా మార్చి 17 నుంచి ఈ చిత్రం స్ట్రీమింగ్ కానుందని వెల్లడించారు.దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితాన్ని ఆధారంగా చేసుకుని ఎమర్జెన్సీ చిత్రాన్ని రూపొందించారు. దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించిన సందర్భాన్ని ఇతివృత్తంగా చేసుకొని ఈ కథ సిద్ధం చేశారు. ఇందిరాగాంధీ కంగనా నటించగా.. జయప్రకాశ్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, అటల్ బిహారీ వాజ్‌పేయిగా శ్రేయాస్ తల్పడే నటించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన అందుకోలేకపోయింది.

## తెలుగు సినీ ఇండస్ట్రీలో అత్యంత ఘోరమైన డిజాస్టర్ మూవీ

తెలుగు సినీ పరిశ్రమలో ప్రస్తుతం భారీ బడ్జెట్ తో సినిమాలు తీయడం అనే సాంప్రదాయం కొనసాగుతోంది. పాన్ ఇండియా మార్కెట్ ను దృష్టిలో పెట్టుకొని, హీరోలు అడిగిందే తడవుగా విచ్చలవిడిగా డబ్బులు ఖర్చుపెడుతూ, హీరోలకు వందలకోట్ల రూపాయల పారితోషికం ఇస్తూ ఇష్టారాజ్యంగా సినిమాలను నిర్మిస్తున్నారు. వాస్తవానికి ఈ బడ్జెట్ సినిమాలను చూస్తుంటే డబ్బులా? లేదంటే చిల్లపెంకులా? అనే అనుమానం అందరికీ కలుగుతోంది. ఎందుకంటే మన నిర్మాతలు అలా ఖర్చుపెడుతున్నారు.

ఒక్క పాట కోసం రూ.75 కోట్లు తగలేయించాడుదర్శకుడు శంకర్ గురించి తెలిసిందే. నిర్మాతలతో విపరీతంగా ఖర్చుపెట్టిస్తాడు. డబ్బులు మనవి కావంటే ఎలాగైనా ఖర్చు చేయొచ్చు.. ఖర్చు పెట్టించొచ్చు. సగటు మనిషి ఆలోచన ఇలాగే ఉంటుంది. కానీ అందరూ ఇలా ఉండరు. శంకర్ మాత్రం అలాగే ఉంటారు. ఒకప్పుడు శంకర్ సినిమాలు ఆడేవి. పెట్టిన డబ్బు తిరిగొచ్చేది. ఇప్పుడు పరిస్థితి మారింది. మారుతున్న ప్రేక్షకుల ఆలోచనా తీరును అర్థం చేసుకోకుండా తాను అనుకున్న ధోరణిలోనే




సినిమాలు తీస్తూ నిర్మాతలను నిండా ముంచేస్తున్నాడు. తాజాగా అతను తీసిని గేమ్ ఛేంజర్ సినిమా తెలుగు సినీ పరిశ్రమలోనే అత్యంత దారుణమైన డిజాస్టర్ సినిమాగా నిలిచింది.

దిల్ రాజుకు పీడకలఈ సినిమాకు శంకర్ రూ.450 కోట్లు ఖర్చుపెట్టించాడు. ఒక్క పాట కోసం రూ.75 కోట్లు తగలేయించాడు. చివరకు సినిమా విడుదలైతే అందులో ఈ పాట లేదు. అదీ శంకర్ సినిమా పరిస్థితి. మొదటిరోజు రూ.51 కోట్లు రాగా, రెండోరోజు రూ.21 కోట్లు, మూడోరోజు రూ.16 కోట్లు వచ్చాయి. మొత్తంమీద అన్ని భాషల్లో కలుపుకొని కేవలం రూ.131 కోట్లు రాబట్టగలిగింది.

# పవన్ కళ్యాణ్‌తో అనసూయ అదిరిపోయే స్టెప్పులు.. సాంగ్ ప్రోమో రిలీజ్

ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓ వైపు రాజకీయాలు, మరోవైపు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న సినిమా హరిహర వీరమల్లు. భారీ బడ్జెట్ తో పీరియాడిక్ డ్రామాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇప్పటికే ఈ సినిమా రిలీజ్ కావాల్సి ఉండగా.. పాలిటిక్స్ కారణంగా పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. మొదట్లో ఈ సినిమాకు క్రిష్ దర్శకత్వం వహించగా పలు కారణాలతో ఆయన చిత్రం నుంచి వైదొలిగారు. ప్రస్తుతం ఈ మూవీకి జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తుండగా.. షూటింగ్ చివరి దశకు చేరుకుంది.మార్చి 28న ఈ సినిమా పార్ట్ 1 ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఇప్పటికే రిలీజ్ అయిన ఈ సినిమా ట్రైలర్, పోస్టర్స్ సినిమాపై బజ్ ను పెంచాయి. దీంతో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచింది మూవీ యూనిట్. ఇటీవలే పవన్ కళ్యాణ్ పాడిన ‘మాట వినాలి’ అనే ఫస్ట్ లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. ఇప్పుడు తాజాగా



ఈ సినిమాలోని సెకండ్ సాంగ్ ‘కొల్లగొట్టిందిరో’ అని సాగే లిరికల్ సాంగ్ ను ఈ నెల 24న మూడు గంటలకు విడుదల చేయనున్నట్టు సోషల్ మీడియా వేదికగా అనౌన్స్ చేశారు.

ఈ క్రమంలోనే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ తో ఉన్న స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అంతే కాకుండా సాంగ్ ప్రోమోని సైతం రిలీజ్ చేసి డబుల్ బొనాంజా ఇచ్చారు. ‘కొరకొర మీసాలతో కొదమ కొదమ అడుగులతో’ అంటూ హీరోయిజాన్ని ఎలివేట్ చేస్తూ సాగే ఈ గీతం అందరినీ అలరించేలా ఉంది. ఇక ఈ పాటలో స్పెషల్ అట్రాక్షన్ గా అనసూయ, పూజిత పొన్నాడ మారారు. ఈ బ్యూటీలు ఇద్దరు పవన్ తో కలిసి స్టెప్పులు వేస్తే థియేటర్లు దద్దరిల్లడం ఖాయం అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

మరోవైపు మంగ్లీ, రమ్య బెహర, యామిని ఘంటసాల, రాహుల్ సిప్లిగంజ్ పాడిన ఈ పాటకు.. ఆస్కార్ విజేత చంద్రబోస్ లిరిక్స్ అందించారు. ఈ సినిమాకు ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే. సూర్య మూవీస్ బ్యానర్ పై ఏఎం రత్నం నిర్మిస్తున్నారు.

# ప్రభాస్ - త్రివిక్రమ్ కాంబోలో మిస్ అయిన బ్లాక్‌బస్టర్

పాన్‌ఇండియా రెబల్ స్టార్, డార్లింగ్ ప్రభాస్ వరుసగా సినిమాలు చేస్తూ చాలా బిజీగా ఉన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి తన సినిమా విడుదలయ్యేలా ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. దీనివల్ల దేశవ్యాప్తంగా ఉన్న మల్టీప్లెక్స్ లన్నీ బతుకుతున్నాయంటూ ఆయా మల్టీప్లెక్స్ ల యాజమాన్యమే స్వయంగా సమావేశం ఏర్పాటుచేసి వెల్లడించింది. ప్రస్తుతం రాజాసాబ్, ఫౌజీ చేస్తున్నారు. దీనితర్వాత సందీప్ దర్శకత్వంలో స్పిరిట్ చేయాల్సి ఉంది. ఇవి కాకుండా కల్కి2, సలార్2 ఉన్నాయి. అలాగే హొంబలే ఫిలింస్ కు మూడు సినిమాలపై ఒప్పందం కుదిరింది.అభిమానులు ఎంతోకాలం నుంచి ఎదురు చూశారుమాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ అల్లు అర్జున్ తో సినిమా చేసేందుకు స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారు. ఇప్పటివరకు తాను చేయని కొత్త జోనర్ లో సినిమా చేయబోతున్నాడు. చారిత్రక నేపథ్యం ఉన్న కథను ఇందుకు ఎంచుకున్నారు. పూర్తి



బౌండెడ్ స్క్రిప్ట్ తయారుచేసేందుకు ఎక్కువ సమయాన్ని తీసుకుంటున్నారు. దాదాపు రూ.500 కోట్ల భారీ బడ్జెట్ అవుతుందనే అంచనాలున్నాయి. త్రివిక్రమ్ దర్శకత్వంలో డార్లింగ్ ప్రభాస్ ఇంతవరకు నటించలేదు. వీరిద్దరి

కాంబినేషన్ లో సినిమా వస్తుందని అభిమానులు ఎదురుచూశారుకానీ వీలవలేదు.బాహుబలికి ఒప్పందం కుదిరిపోవడంతో..

బాహుబలికి ముందు ప్రభాస్ మిర్చి సినిమా చేశారు. ఆ తర్వాత ఐదు సంవత్సరాలు బాహుబలికే కేటాయించారు. ఆ సమయంలోనే త్రివిక్రమ్ శ్రీనివాస్ ఓ కథను సిద్ధం చేసి ప్రభాస్ కు వినిపించారు. అయితే బాహుబలికి ఐదు సంవత్సరాల ఒప్పందం కుదిరిపోవడంతో ఈ సినిమా తెరకెక్కలేదు. ఆ కథను అలాగే ఉంచారా? లేదంటే వేరే హీరోతో ఏమైనా తెరకెక్కించారా? అనే విషయంలో త్రివిక్రమ్ స్పష్టత ఇవ్వలేదు. కానీ వీరిద్దరి కాంబోలో సినిమా వచ్చివుంటే మాత్రం పరిశ్రమలో రికార్డులన్నింటినీ బద్ధలు కొట్టివుండేదని సినీ విశ్లేషకులు కూడా అభిప్రాయపడుతున్నారు.

# చిరంజీవి తల్లికి అస్వస్థత.. టీమ్ స్పందన ఇదే!



మెగాస్టార్ చిరంజీవి మాతృమూర్తి అంజనమ్మ అస్వస్థతకు గురయ్యారంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని ఆయన టీమ్ తెలిపింది. మెగాస్టార్ చిరంజీవి మాతృమూర్తి అంజనమ్మ అస్వస్థతకు గురయ్యారంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని ఆయన టీమ్ తెలిపింది. సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా మాత్రమే ఆమెను గత వారం ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉందని వివరించారు.ఉదయం అంజనాదేవికి అస్వస్థత అనే వార్తలు ఒక్కసారిగా రావడంతో అభిమానులు ఉలిక్కిపడ్డారు. కేవలం రెగ్యులర్ చెకప్ కోసమే హాస్పిటల్ కు వెళ్లారు అని తెలిసి అభిమానులు ఊపిరిపీల్చుకున్నారు

# ధనుష్ దర్శకుడు.. మేనల్లుడు హీరో సినిమా ఎలా ఉందంటే




తమిళ నటుడు ధనుష్ మల్టీ టాలెంటెడ్ పర్సన్. నటుడిగానే కాకుండా, గాయకుడిగా, దర్శకుడిగా నిరూపించుకున్నారు. గత ఏడాది రాయన్ చిత్రానికి దర్శకత్వం వహించి సూపర్‌హిట్ అందుకున్నారు. తాజాగా ఆయన దర్శకత్వం వహించిన చిత్రం ‘జాబిలమ్మ నీకు అంత కోపమా’. ఆయన మేనల్లుడు పవిష్ నారాయణ్‌ను హీరోగా పరిచయం చేస్తూ ఆయన చేసిన ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.నటీనటులు: పవీష్ నారాయణ్, అనికా సురేంద్రన్, ప్రియా ప్రకాశ్ వారియర్, మాథ్యూ థోమస్, వెంకటేశ్ మీనన్, రబియా ఖాటూన్, రమ్యా రంగనాథన్, ఆడుకాలమ్ నరేన్, శరణ్య, ఆర్ శరత్‌కుమార్, ప్రియాంక మోహన్ తదితరులు.

సాంకేతిక నిపుణులుతమిళ నటుడు ధనుష్ మల్టీ టాలెంటెడ్ పర్సన్. నటుడిగానే కాకుండా, గాయకుడిగా, దర్శకుడిగా నిరూపించుకున్నారు. గత ఏడాది రాయన్ చిత్రానికి దర్శకత్వం వహించి సూపర్‌హిట్ అందుకున్నారు. తాజాగా ఆయన దర్శకత్వం వహించిన చిత్రం ‘జాబిలమ్మ నీకు అంత కోపమా’. ఆయన మేనల్లుడు పవిష్ నారాయణ్‌ను హీరోగా పరిచయం చేస్తూ ఆయన చేసిన ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు నెట్టింట హల్‌చల్ చేశాయి. ట్రైలర్‌లో ‎జాలీగా రండి.. జాలీగా వెళ్లండి’ అని ధనుష్ చెప్పిన డైలాగ్ సినిమాపై మరింత ఆసక్తి పెంచింది. మరీ చిత్రం ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంది అన్నది చూద్దాం.ప్రభు (పవిష్) ఒక చెఫ్. ఇంట్లో అతనికి పెళ్లి సంబంధాలు చూస్తారు. అప్పటికే నీలా (అనికా సురేంద్రన్)తో అతనికి బ్రేకప్ అవుతుంది. తదుపరి పెళ్లి చూపుల్లో అమ్మాయి (ప్రియా ప్రకాష్ వారియర్)ని చూసి ప్రభు షాక్ అవుతాడు. ఇద్దరూ చిన్నప్పుడు క్లాస్‌మేట్స్. వారం రోజులు జర్నీ చేశాక పెళ్లి మీద నిర్ణయం తీసుకోవాలనుకుంటారు. అయితే నీలా పెళ్లి పత్రిక చూసి ప్రభు డీలా పడతాడు.

# పవీష్.. ప్రతి విషయంలో ధనుష్‌ని గుర్తుచేశాడు

హీరో ధనుష్ మేనల్లుడు పవిష్ నారాయణ్‌హీరోగా పరిచయం చేస్తూ తెరకెక్కించిన చిత్రం ‘నిలవుకు ఎన్‌మేల్ ఎన్నడి కోబమ్’ధనుష్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. అనిఖ సురేంద్రన్, ప్రియాప్రకాశ్ వారియర్ మాథ్యూ థామస్, రమ్య రంగనాథన్ కీలక పాత్రధారులు. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా ఈ సినిమాను కీర్తిసురేశ్ వీక్షించారు. ఈ సినిమా తనకెంతో నచ్చిందని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. “ఇప్పుడే ఈ సినిమా చూశాను. చాలా కొత్తగా, చూడచక్కగా ఉంది. ధనుష్.. మీ డైరెక్షన్‌లో మరో విభిన్నమైన కథను సృష్టించారు. ఇంతమంది నటీనటులను స్క్రీన్‌పై చూడటం ఎంతో సంతోషంగా ఉంది. పవిష్.. హావభావాలు. వాయిస్, యాక్షన్ ఇలా ప్రతి విషయంలో నువ్వు ధనుష్‌ని గుర్తుచేశావు. అద్భుతమైన చిత్రంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టావు.



Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861